సాక్షి
బుధవారం 3-1-2018
24|7 హైదరాబాద్

ఈసీబీసీ ఉంటేనే..!

వాణిజ్య భవన నిర్మాణాలకు తప్పనిసరి నిబంధన

దేశంలోనే తొలిసారి జీహెచ్ఎంసీలో అమలు

నగరంలో వెయ్యి చదరపు మీటర్లు మించిన వాణిజ్య భవనాలు నిర్మించాలంటే ఇక విధిగా ఎనర్జీ కన్జర్వేషన్ బిల్డింగ్ కోడ్ (ఈసీబీసీ)పాటించాల్సిందే. దీన్ని మంగళవారం నుంచి జీహెచ్ఎంసీ అమల్లోకి తెచ్చింది. వెయ్యి చదరపు మీటర్ల ప్లాట్ లేదా రెండు వేల చ.మీ. బిల్టప్ ఏరియా, ఆపై స్థలంలో భవనాలు నిర్మించాలంటే ఈసీబీసీ కోడ్‌కు అనుగుణంగానే డిజైన్, మెటీరియల్ ఉండాలి. లేకుంటే అనుమతులివ్వరు.



- వివరాలు 13లో▸



డేంజర్ స్క్రీన్

డిజిటల్ డివైజ్‌ల అతి వినియోగంతో కంటి సమస్యలు

- నగరంలో పెరుగుతున్న కంప్యూటర్ విజన్ సిండ్రోమ్ బాధితులు
- ముఖ్యంగా చిన్నారులపై తీవ్ర ప్రభావం
- టీసీఎస్ సర్వేలో వెల్లడి
- జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్యులు

డిజిటల్ విప్లవం మనుషులపై విపరీత ప్రభావం చూపుతోంది. అనేక అనారోగ్య సమస్యలు తెచ్చిపెడుతోంది. కంప్యూటర్లు, స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌ట్యాప్స్, ఇ–రీడర్లు వంటి డివైజ్‌ల వీక్షణం అందరి 'దృష్టి'ని హరిస్తోంది. 'కంప్యూటర్ విజన్ సిండ్రోమ్'గా వ్యవహరిస్తున్న ఈ వ్యాధి.. నగరంలోనూ విపరీతంగా పెరిగిపోయింది. ముఖ్యంగా డిజిటల్ డివైజ్‌ల ప్రభావం పిల్లలపై ఎక్కువగా ఉన్నట్లు ఇటీవల టీసీఎస్ సిటీలో నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. 78 శాతం మంది పిల్లలు స్కూల్ హోమ్‌వర్క్ పూర్తి చేయడానికి సైతం ఇంటర్‌నెట్‌నే ఆశ్రయిస్తున్నట్టు తేలింది. కార్పొరేట్, బీపీఓ ఉద్యోగుల్లో ఎక్కువ మంది కంటి సమస్యలతో బాధపడుతున్నట్లు మరో సర్వేలో గుర్తించారు. డిజిటల్ స్క్రీన్.. డేంజర్ సీన్‌గా మారిన నేపథ్యంలో నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై 'సాక్షి' ప్రత్యేక కథనం.

- సెంటర్‌స్ప్రెడ్‌లో▸

మొక్కలేడ?

సాక్షి, సిటీబ్యూరో: గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్ సమ్మిట్ (జీఈఎస్) నేపథ్యంలో సిటీలో ఏర్పాటు చేసిన అందమైన పూలకుండీలు, విదేశీ పూల మొక్కల మాయం ఇంకా మిస్టరీగానే ఉంది. మొక్కలు చోరీకి గురయ్యాయని నెల రోజుల క్రితం గ్రేటర్ అధికారులు సైబరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై దర్యాప్తు చేయగా.. గ్రేటర్ సిబ్బందే తీసుకెళ్లినట్టు తేలింది. ఈ విషయం తెలిసి జీహెచ్ఎంసీ అధికారులు నాలుక్కరుచుకున్నారు. లెక్కలు తీసి చెబుతామని తప్పించుకున్నారు. ఇన్ని రోజులైనా సదరు దొంగలెవరో తేలలేదు.



- వివరాలు 20లో▸

గ్రేటర్‌కు మరో ముగ్గురు ఐఏఎస్‌లు

- వివరాలు 20లో▸

ఓడీఎఫ్.. సిటీ టాప్!

బహిరంగ మల విసర్జన రహిత నగరం మనది

- సిటీకి ఓడీఎఫ్ నగరంగా గుర్తింపు
- ప్రకటించిన స్వచ్ఛ భారత్ మిషన్
- ముంబై, హైదరాబాద్‌కే ఈ గౌరవం..
- ఇక ర్యాంకింగ్ కోసం జీహెచ్ఎంసీ యత్నం
- హోటళ్లు, బంకుల్లోని టాయ్‌లెట్లు అందరికీ..
- ప్రతి కిలోమీటర్‌కు ఓ మూత్రశాల ఏర్పాటు
- సత్ఫలితాలిస్తున్న గ్రేటర్ అధికారుల కృషి

- వివరాలు 13లో▸

అంతర్జాతీయ ప్రమాణాలను అందుకోవడంలో గ్రేటర్ హైదరాబాద్ మరో ముందడుగు వేసింది. సిటీని బహిరంగ మల విసర్జన రహిత (ఓడీఎఫ్) నగరంగా స్వచ్ఛ భారత్ మిషన్ ప్రకటించింది. జీహెచ్ఎంసీ పరిధిలోని 1066 నివాస ప్రాంతాలు, 155 రద్దీ ప్రాంతాలతో సహా నగరం ఓడీఎఫ్‌గా ఉందని జీహెచ్ఎంసీ సర్వసభ్య సమావేశం తీర్మానం చేసింది. ఈ అంశాలను స్వచ్ఛ భారత్ మిషన్ డైరెక్టరేట్‌కు పంపించారు. ఈ మేరకు నగరంలో తనిఖీలు చేసిన కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (క్యూసీఐ) ఇచ్చిన నివేదిక ఆధారంగా సిటీకి ఈ గుర్తింపు దక్కింది. మెట్రో నగరాల్లో ముంబై, హైదరాబాద్‌లకే ఈ గౌరవం లభించింది. - సాక్షి, సిటీబ్యూరో

అనురాగబంధం



చిత్తూరు జిల్లా వాల్మీకిపురంలో వైఎస్.జగన్‌తో కలిసి చెక్కభజనలు చేస్తున్న కళాకారులు



చిత్తూరు జిల్లా వాల్మీకిపురం సమీపంలో వైఎస్. జగన్‌తో సెల్ఫీ దిగుతున్న ముస్లిం మహిళలు

సినీనటులు డాక్టర్ అక్కినేని, అంజలీదేవికి నివాళులు



డా. అక్కినేని నాగేశ్వరరావు, నటి అంజలీదేవి వర్ధంతి సందర్భంగా త్యాగరాయ గానసభ ఆధ్వర్యంలో మంగళవార కళా వేదికలో అక్కినేని, అంజలి కలసి నటించిన సువర్ణ సుందరి చిత్రాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రముఖ హాస్య నటుడు రేలంగి మనుమడు రేలంగి హేమంత్ గౌడ్‌ను సత్కరించారు. చిత్రంలో ప్రముఖ రచయిత్రి డా. కేవీ కృష్ణకుమారి, కళా జనార్దనమూర్తి తదితరులు చిత్రంలో ఉన్నారు. - వివేక్‌నగర్

జానపదులకు ఉపాధి చూపాలి

- శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్
- 5500 మంది కళాకారులకు ఇన్సూరెన్స్ కార్డుల పంపిణీ

సాక్షి,సిటీబ్యూరో: జానపద కళాకారులకు ప్రభు త్వం ఉపాధి చూపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని శాసనమండలి చైర్మన్ కె. స్వామిగౌడ్ అన్నారు. మంగళవారం రవీంద్రభారతిలో రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర స్థాయి ప్రతినిధుల సదస్సు రవీంద్రభారతిలో ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కేవీ రమణాచారి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా స్వామిగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పాటదే అగ్రస్థానమన్నారు. ప్రభుత్వాన్ని తెచ్చిందే పాటే.. అసలు తెలంగాణ రాష్ట్రం అంటేనే పాట అని అన్నారు. అటువంటి చోట 550 మంది కళా కారులకు ఉద్యోగాలు ఇస్తే సరిపోదని, అందరికి ఉపాధి చూపించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కేవీ రమణాచారి, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ మాట్లాడారు. రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంగ శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ కళాకారులకు ఇస్తు న్న గుర్తింపు కార్డుల్లో తీవ్ర జాప్యం జరుగుతోందన్నారు. 55 ఏళ్ల నిండిన ప్రతి కళాకారునికి కోటాతో నిమిత్తం లేకుండా రూ. 3 వేలు పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. స్వామిగౌడ్ చేతుల మీదుగా నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ వారి ఇన్సూరెన్స్ కార్డులను కళాకారులకు పంపిణీ చేశారు. ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ముఖ్య ప్రాంతీయ అధికారి ఎన్‌ఎల్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న స్వామిగౌడ్

రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యం



డైరీని ఆవిష్కరిస్తున్న మంత్రి తుమ్మల

పంజగుట్ట: రాష్ట్ర ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యం ఇస్తోందని, ఈ విషయంలో ఆర్‌అండ్‌బీ ఇంజనీర్లు కీలకపాత్ర పోషించాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం ఎర్రమంజిల్‌లోని ఆర్‌అండ్‌బీ కార్యాలయంలో తెలంగాణ రోడ్స్ అండ్ బిల్డింగ్స్ ఇంజినీర్స్ అసోసియేషన్ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ, టేబుల్ క్యాలెండర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ఆర్‌అండ్‌బీ ఇంజనీర్లు మరింత కీలకంగా వ్యవహరించి రోడ్ల అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. అనంతరం ఇంజనీర్ ఇన్ చీఫ్‌లు లింగయ్య, రవీందర్ రావు, గణపతితో కలిసి కేక్ కట్‌చేసి కొత్త సంవత్సర వేడుకలు నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్ రావు, ప్రధానకార్యదర్శి రవికుమార్ పాల్గొన్నారు.

పదపుష్పాల వాటిక ‘సగం తెగిన చంద్రుడు’

- పుస్తకావిష్కరణలో ఆచార్య డాక్టర్ ఎన్ గోపి

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: ప్రముఖ రచయిత్రి డాక్టర్ యశోద పెనుబాల రచించిన ‘సగం తెగిన చంద్రుడు’ పుస్తకాన్ని మంగళవారం రాత్రి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అమృతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. తెలుగు విశ్వవిద్యాలయం మాజీ వీసీ డాక్టర్ ఎన్. గోపి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం గోపి మాట్లాడుతూ అందమైన పదపుష్పాల వాటికగా తాజా కవితా సంపుటిని జన్మదినం నాడు మనముందుకు తీసుకురావడం అభినందనీయమన్నారు. తనదైన కవిత్వ పరిభాష డాక్టర్ యశోద సొత్తు అన్నారు. కవిత్వానికి తీరిక అక్కర్లేదని, భాష, కవితా హృదయం ఉంటే సరిపోతుందన్నారు. చాలా పరిపక్వతతో కూడిన సాహిత్యాన్ని పాఠకులకు అర్థమయ్యే రీతిలో అందించారన్నారు. కవిత్వం రావాలంటే ప్రతి మనిషికి సంవేదన రావాలన్నారు. ఈ పుస్తకం చదవదగిన, చదివించగలిగిన పుస్తకమని, ఇలాంటి పుస్తకాలు మరెన్నో రావాలని అభిలాషించారు. ప్రముఖ కవి, సాహితీ విమర్శకులు బిక్కి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నవల రచయిత, సినీ దర్శకుడు ప్రభాకర్ జైనీ, నేటినిజం ఎడిటర్ బైస దేవదాస్, కవయిత్రి రాజా వాసిరెడ్డి మల్లేశ్వరి, కవయిత్రి సీహెచ్ ఉషారాణి, వెలమ కంటి రమణ తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ ఎన్. గోపి

డైరీ ఆవిష్కరణ



డైరీని ఆవిష్కరిస్తున్న మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

యాకుత్‌పురా: అడ్వొకేట్స్ హౌసింగ్ సొసైటీ సిటీ సివిల్ కోర్టు నూతన సంవత్సర డైరీని రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తెలంగాణ న్యాయవాదుల జేఏసీ చైర్మన్ ఎం.రాజేందర్‌రెడ్డితో సోమవారం రాత్రి కలిసి ఆవిష్కరించారు.జేఏసీ కో–కన్వీనర్లు మాణిక్ ప్రభు గౌడ్, ఎంఎస్ తిరుమల్ రావు, న్యాయవాదులు శివ కుమార్ దాస్, శ్రీహరి ఉన్నారు.

రైల్వే వంతెనల నత్తనడక..

- దశాబ్దాలు గడిచినా పూర్తికాని ప్రాజెక్టులు
- ఏళ్లకు ఏళ్లుగా సాగుతున్న రైల్ అండర్ బ్రిడ్జీల నిర్మాణం
- దక్షిణ మధ్య రైల్వే, జీహెచ్ఎంసీ మధ్య సమన్వయలేమి
- సఫిల్‌గూడ, మౌలాలి, చర్లపల్లి, లాలాగూడలో పూర్తికాని పనులు
- విస్తరణకు నోచుకోని అనుబంధ రహదారులు





సాక్షి,సిటీబ్యూరో: దశాబ్దాలు గడిచినా నగరంలో రైల్వే అండర్ బ్రిడ్జీల నిర్మాణం పూర్తికాకపోవడంతో పనులు ఏళ్లకు ఏళ్లుగా సాగుతూనే ఉన్నాయి. దక్షిణమధ్య రైల్వేకు, జీహెచ్ఎంసీ, ఇతర సంస్థలకు మధ్య సమన్వయ లోపం నగరవాసుల పాలిట శాపంగా మారింది. ప్రతి రోజు లక్షలాది వాహనాలు రాకపోకలు సాగించే మార్గాల్లో రైల్ అండర్ బ్రిడ్జీలు, రైల్ ఓవర్ బ్రిడ్జీలు బ్రేకులు వేస్తున్నాయి. దీంతో గంటలతరబడి ట్రాఫిక్ స్తంభించిపోతోంది. నగరంలోని చర్లపల్లి, సఫిల్‌గూడ, లాలాగూడ, ఈస్ట్ ఆనంద్‌బాగ్,ఉత్తమ్‌నగర్, తదితర ప్రాంతాల్లో రైల్వే ప్రాజెక్టులు నత్తనడక నడుస్తున్నాయి. కొన్ని చోట్ల అనుబంధ రహదారుల విస్తరణ పూర్తి కాలేదు. మరి కొన్ని చోట్ల ఇంకా పనులు ప్రాథమిక దశలోనే ఉన్నాయి. ఏటేటా బడ్జెట్‌లు వస్తూనే ఉన్నాయి. ప్రతి బడ్జెట్‌లో రైల్ అండర్ బ్రిడ్జీలు, రైల్ ఓవర్ బ్రిడ్జీల గురించి ప్రతిపాదనలు రూపొందిస్తూనే ఉన్నారు. కానీ అమల్లో మాత్రం ఒక అడుగు ముందుకు పడితే నాలగడుగులు వెనక్కి పడుతున్నాయి. నగరంలో కోట్లాది రూపాయల అంచనాలతో రూపొందించిన రైల్వే ప్రాజెక్టుల దుస్థితి ఇది.

అడుగులు ఇలా....

హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాల నుంచి ప్రతి రోజు వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగించే వందలాది దూరప్రాంత రైళ్లతో పాటు, నగరంలో 121 ఎంఎంటీఎస్ సర్వీసులు పలు మార్గాల్లో రాకపోకలు సాగిస్తాయి. మల్కాజిగిరి వైపు ప్రతి రోజు భారీ సంఖ్యలో రైళ్ల రద్దీ ఉంటుంది. పలు చోట్ల రైల్వే లైన్లకు అడ్డంగా రోడ్డు మార్గాలు ఉండడం వల్ల గంటలకొద్దీ ట్రాఫిక్ స్తంభించిపోతోంది. ఈ మార్గాల్లో అవసరమైన చోట వంతెనలు నిర్మించేందుకు 2002 లోనే దక్షిణమధ్య రైల్వే ప్రణాళికలను రూపొందించింది. నగరంలో మొత్తం 10 చోట్ల ఈ తరహా బ్రిడ్జీల నిర్మాణానికి దశల వారీగా సర్వేలు, ప్రణాళికలు, ప్రతిపాదనలు, అంచనాలు సిద్ధం చేశారు. అయితే లక్డీకాపూల్ వంటి ఒకటి, రెండు బ్రిడ్జీలు మాత్రమే పూర్తయ్యాయి. చాలా ప్రాంతాల్లో నిర్మాణాలు పూర్తయినప్పటికీ అనుబంధ రోడ్లు, ఇతర పనులను పూర్తి చేయాల్సిన జీహెచ్ఎంసీ ఎలాంటి చర్యలు చేపట్టపోవడం వల్ల అక్కరకు రాని పరిస్థితి నెలకొంది.వాహనదారులకు నిత్యం నరకం చూపే సఫిల్‌గూడ రైలు మార్గంలో రోడ్ అండర్ బ్రిడ్జి నిర్మాణానికి 2001–02 బడ్జెట్‌లోనే రైల్వేబోర్డు అనుమతిని చ్చింది.11 మీటర్ల పొడవు, 5 మీటర్ల వెడల్పున కట్టించవలసిన ఈ బ్రిడ్జి నిర్మాణానికి అప్పట్లో రూ. 31 కోట్లతో అంచనాలు రూపొందించారు. నిధుల విడుదలలో జాప్యం, కంటోన్మెంట్ అనుమతులు వంటి కారణాల వల్ల ఇది చాలా రోజుల పాటు వాయిదాపడింది. చివరకు పనులు ప్రారంభమైనప్పటికీ నత్తనడకనే సాగుతున్నాయి. ఈ బ్రిడ్జి వినియోగంలోకి వస్తే సఫిల్‌గూడ చుట్టుపక్కల ప్రజలు నేరుగా సికింద్రాబాద్, బేగంపేట్ వైపు రాకపోకలు సాగించేందుకు అవకాశం లభిస్తుంది.

ఆచరణకు నోచుకోని అనుబంధ రోడ్లు..

బొల్లారం–సికింద్రాబాద్ రైల్వేమార్గంలో ఉత్తమ్‌నగర్ వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తయినప్పటికీ అనుబంధ రోడ్లు వేయకపోవడం వల్ల ఈ బ్రిడ్జి వినియోగంలోకి రాకుండా పోయింది. గత సంవత్సరం జనవరి నెలలో బ్రిడ్జి నిర్మాణ పనులను చేపట్టి దశలవారీగా పూర్తి చేశారు. అలాగే ఈస్ట్ ఆనంద్ బాగ్ బ్రిడ్జి నిర్మాణ పనులు సైతం అసంపూర్తిగానే ఉన్నాయి.

ఉప్పుగూడలో ఆర్‌యూబీ..

ఉప్పుగూడ రైల్వేక్రాసింగ్ వద్ద వాహనదారుల పాట్లు వర్ణనాతీతం. ఇక్కడ ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఆర్‌వోబీ నిర్మించాలని మొదట ప్రతిపాదించారు. అప్రోచ్ రోడ్లతో సహా మొత్తం నిర్మాణం వ్యయం రూ. 19.58 కోట్లుగా అంచనా వేశారు. దీనిని జీహెచ్ఎంసీ, రైల్వేశాఖ సంయుక్తంగా భరించేందుకు ఒప్పందం కుదిరింది. పనులు ప్రారంభం కావాల్సి ఉండగా, ఆర్‌వోబీకి స్థానికుల నుంచి వ్యతిరేకత వ్యక్తమైంది. స్థానికులతోపాటు నియోజకవర్గ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ చేసిన విజ్ఞప్తి మేరకు పథకంలో మార్పు చేశారు. ఆర్‌వోబీ స్థానే ఆర్‌యూబీ నిర్మించేందుకు సిద్ధమయ్యారు. దీంతో ఆర్‌యూబీ పనులు ఇంకా కొనసాగుతున్నాయి.

తుకారాంగేట్..

తుకారాం గేట్ వద్ద రూ. 10 కోట్ల అంచనా వ్యయంతో ఆర్‌యూబీ నిర్మాణం చేపట్టాలని ప్రతిపాదనలు రూపొందించారు. అయితే ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలు మారడంతో.. అందుకనుగుణంగా సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్‌ను) రూపొందించేందుకు కన్సల్టెంట్లను ఆహ్వానిస్తూ టెండర్లు పిలవాల్సి ఉంది. ఈ నేపథ్యంలో, డీపీఆర్ పూర్తయి, పనులు ప్రారంభించేందుకు ఎంత సమయం పడుతుందో చెప్పలేని పరిస్థితి. ఇంకా అనేక చోట్ల పనులు అసంపూర్తిగానే మిగిలిపోయాయి. దక్షిణమధ్య రైల్వేకు, జీహెచ్ఎంసీకి మధ్య అవగాహన లేకపోవడం వల్ల అనేక పనుల్లో జాప్యం చోటుచేసుకొంటోంది.

25 నుంచి తెలంగాణ ప్రీమియర్ లీగ్



సాక్షి,సిటీబ్యూరో: తెలంగాణ ప్రీమియర్ లీగ్ (టీపీఎల్) 20–20 రెండవ సీజన్ వచ్చేసింది. ఈ నెల 25 నుంచి ఫిబ్రవరి 4వ తేదీ వరకు నగరంలోని ఎల్‌బీ స్టేడియంలో డే అండ్ నైట్ మ్యాచ్‌లు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు టీపీఎల్ సీఎండీ మన్నె గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. గత ఏడాది టీపీఎల్ తొలి సీజన్ మొదలైందని, ఈసారి రెండవ సీజన్‌కు విశేష స్పందన కనిపిస్తోందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. మంగళవారం బంజారాహిల్స్‌లోని టీపీఎల్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ...రెండవ సీజన్ టీపీఎల్‌లో మొత్తం 12 టీములు బరిలో ఉన్నాయన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న యువ క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో టీపీఎల్‌ను ప్రారంభించినట్లు వివరించారు. రాణించే సత్తా ఉన్నా చాలా మంది ప్రతిభగల క్రీడాకారులకు సరైన ప్రోత్సాహం లేదన్నారు. తెలంగాణ నుంచి జాతీయ క్రికెట్ టీమ్‌లో పలువురికి చోటు లభించాలనే ఉద్దేశంతో టీపీఎల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హైదరాబాద్‌ను నాలుగు టీములుగా విభజించారు. అందులో సైబరాబాద్ చాంపియన్ టీమ్ నుంచి టీవీ, సినిమా సెలబ్రిటీలు ఆడతారన్నారు. టీపీల్ 2వ సీజన్‌లో సైబారాబాద్ ఛాంపియన్స్‌తో పాటు సికింద్రాబాద్ వీనస్ లెవెన్, రంగారెడ్డి రాయల్స్, హైదరాబాద్ కింగ్స్, వరంగల్ రైడర్స్, కరీంనగర్ లెజెండ్స్, ఆదిలాబాద్ టైగర్స్, నిజామాబాద్ నిజామ్స్, పాలమూరు పాంథర్స్, నల్గొండ నవాబ్స్, ఖమ్మం కమాండర్స్, మెదక్ లయన్స్ జట్లు పోటీపడుతున్నాయన్నారు. సమావేశంలో ఆర్ఎస్ఆర్ ఇన్ఫో టెక్ ఛైర్మన్ రాజశేఖర్ రెడ్డి, మంజీరా గ్రూప్ డైరెక్టర్ వివేకానంద, సమీర్, టీపీఎల్ సీఈవో కుమార్ రాజా , మెదక్ లాయన్స్ టీమ్ ఓనర్లు సంగం దేవేందర్, వై. సుమంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

గంగిరెద్దులను ఆడిస్తే జైలుకే..

- డూడూ బసవన్నలపై పోలీసుల ఆంక్షలు
- మాది భిక్షాటన కాదు..కులవృత్తి
- గొల్కొండ చౌరస్తాలో గంగిరెద్దులు ఆడిస్తూ నిరసన..



గంగిరెద్దులను ఆడిస్తూ నిరసన తెలుపుతున్న దృశ్యం

ముషీరాబాద్: కులవృత్తిని నమ్ముకుని తరతరాలుగా బిక్షాటన చేస్తూ జీవిస్తున్న గంగిరెద్దుల కులస్తులను బిక్షగాళ్లుగా పరిగణిస్తూ పోలీసులు అరెస్టు చేయడం దారుణమని పలువురు గంగిరెద్దుల వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత 20సంవత్సరాలుగా కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్, చిగురు మామిడి తదితర మండలాల నుంచి 100 నుంచి 150కుటుంబాలు డిసెంబర్ మాసంలో నగరానికి చేరుకుంటారన్నారు. సంక్రాంతి వరకు నగరంలో గంగిరెద్దులను ఆడించి జీవనోపాధి పొందిన తర్వాత మళ్లీ తిరిగివెళ్తారని తెలిపారు. ఇటీవల ఇవాంకా ట్రంప్ రాక సందర్భంగా బిచ్చగాళ్లను నగరం నుంచి తరలించేందుకు 77సి కొత్తగా చట్టాన్ని తీసుకువచ్చారని, ఆ చట్టం కింద తమను కూడా చేరుస్తూ అరెస్ట్ చేసి జైలుకు పంపిస్తున్నారని అలా దిల్‌షుక్‌నగర్‌లో సోమవారం బత్తుల రాకేష్, గంట అశోక్‌ను జైలుకు పంపించారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి మద్దతుగా టీమాస్ జిల్లా నాయకులు ఎం. శ్రీనివాస్, ఎంబీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడిరాజు నరేష్ నిలిచి విడిపించారని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఒకపక్క తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తుంటే పోలీసులు మాత్రం అనాదిగా సంక్రాంతినాడు గంగిరెద్దులను ఆడించే తమను బిక్షగాళ్లుగా చూస్తూ అరెస్టు చేయడం తగదన్నారు. ఇందుకు నిరసనగా మంగళవారం గొల్కొండ చౌరస్తాలో సుమారు 100కి మందికి పైగా గంగిరెద్దుల కులస్తులు ఎద్దులతో కలిసి నిరసన తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పనిచేసిన గంగిరెద్దుల కులస్తులకు డబుల్ బెడ్రూం ఇండ్లు, 3ఎకరాల భూమి, ఉద్యోగాలలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా పోలీసులు వేధింపుపులు, దాడులు మానుకొని సహకరించాలని కోరారు. కార్యక్రమంలో గంగిరెద్దుల సంఘం నాయకులు కోటయ్య, అశోక్, సమ్మయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

స్వీట్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించాలి

- టూరిజం కార్యదర్శి బుర్రా వెంకటేశం

సాక్షి,సిటీబ్యూరో: నగరంలో నిర్వహించే స్వీట్ ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించాలని టూరిజం కార్యదర్శి బుర్రా వెంకటేశం పేర్కొన్నారు. మంగళవారం టూరిజం ప్లాజా హోటల్‌లో జనవరి13 నుంచి 15 వరకు తెలంగాణ టూరిజం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న ఇంటర్నేషనల్ స్వీట్స్ ఫెస్టివల్ నిర్వహణపై టూరిజం ప్లాజా హోటల్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వీట్ ఫెస్టివల్‌లో 25 రాష్ట్రాలు, 20 దేశాల ప్రతినిధులు పాల్గొనేలా చర్యలు తీసుకొంటున్నామన్నారు. దేశ, విదేశాలకు చెందిన వెయ్యి రకాల ప్రత్యేకమైన సంప్రదాయ స్వీట్స్ ప్రదర్శిస్తారన్నారు. సమావేశంలో సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, కేరళకు చెందిన బెంజిమన్, వివిధ రాష్ట్రాల నుంచివచ్చిన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు బకాయిలను వెంటనే చెల్లించాలి

సాక్షి,సిటీబ్యూరో: వక్ఫ్‌బోర్డు బకాయిలను వెంటనే చెల్లించాలని జీహెచ్ఎంసీకి వక్ఫ్‌బోర్డు పాలకమండలి కమిటీ విజ్ఞప్తి చేసింది. మంగళవారం వక్ఫ్‌బోర్డు కార్యాలయంలో చైర్మన్ సలీం అధ్యక్షతన జరిగిన పాలక మండలి సమావేశంలో ఈ మేరకు డిమాండ్ చేశారు. జీహెచ్ఎంసీ వక్ఫ్‌బోర్డుకు మొత్తం రూ.350 కోట్ల బాకాయి ఉందని కమిటీ పేర్కొంది. వక్ఫ్‌బోర్డుకు సుమారు 50 మంది ఉద్యోగులను భర్తీ చేయాలని సమావేశం తీర్మానించింది. పాల్గొన్న జీహెచ్ఎంసీ కమిషనర్ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో బకాయి నిధులను చెల్లిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సుమారు 84 అంశాలను చర్చించారు.

మరింత మెరుగైన సేవలు అందించాలి

- హెచ్ఎండీఏ కమిషనర్ చిరంజీవులు

సాక్షి.సిటీబ్యూరో: నూతన సంవత్సరంలో ఉద్యోగులందరూ ఉత్సాహంతో పనిచేయాలని హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ కమిషనర్ చిరంజీవులు పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం మొదటి పనిదినమైన మంగళవారం ఉదయం హెచ్ఎండీఏ ఉద్యోగులంతా కమిషనర్ చిరంజీవులుకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... 2017 సంవత్సరంలో హెచ్ఎండీఏ సాధించిన విజయాలు మరింత బాధ్యతను పెంచాయన్నారు. నూతన సంవత్సరం2018 లోప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో ప్లానింగ్ విభాగం డైరెక్టర్ పురుషోత్తం రెడ్డి, విజిలెన్స్ విభాగం డీఎస్పీ రెహమాన్, సీఏవో శరత్ చంద్ర, హెచ్ఎండీఏ తెలంగాణ ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు కృష్ణమూర్తి, కుమార స్వామి తదితరులు ఉన్నారు.

Education

SPOKEN ENGLISH

■ ఎన్నో ఇనిస్టిట్యూట్‌లలో నేర్చుకున్నప్పటికి ఇంగ్లీషులో మాట్లాడలేకపోతున్నారా? ఎవ్వరికైనా (0-9) ఫార్ములా ద్వారా మీ ఇంటి వద్దనే నేర్పించి ధారళంగా మాట్లాడించగలము ఫోన్: 8341863221 [H-694895]

Real Estate

■ ఉచితంగా టూ వీలర్. రూ.999/- ఫీజుతో పరిశ్రమలు, ఇల్లు, పొలాలు, తోటలు కొన దలచిన, అమ్మదలచిన & లీజుకు సంప్ర: వాస్తు ప్రకారం ఇల్లు కట్టించబడును. 9502274363. [H-684407]

ARCHITECTS & ENGINEERS

■ **HMDA/ GHMC/ DTCP... Building** Plans & Designs, Layout Permis sions, online Submissions/ Appro vals, LRS/ BRS, TS-IPASS. 90307 45554. [H-695914]

FLAT FOR SALE

■ **విజయవాడ, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ.** దూరంలో 2 B/R ఫ్లాట్స్ అతి తక్కువ ధర లో లిఫ్ట్, కారు పార్కింగ్, అన్ని సౌకర్యాల తో అమ్మకం. సంప్ర ✆ 95051 83218 [B-750]

HOUSE FOR SALE

■ **INDP. 30 L & Duplex హౌస్** HMDA హయత్‌నగర్ హైవే గేటెడ్ కమ్యూనిటీ అన్ని వసతులు లోన్స్ భీమ్ రెడ్డి. 8885060741, 8885060742. [HA-17067]

■ **కొత్తపేట డాక్టర్స్ కాలనీలో సౌత్‌ఫేస్ 153** గ॥ స్టిల్ట్ + 2 ఫ్లోర్స్, కొత్త ఇల్లు మార్బుల్ ఫ్లోరింగ్, షాల్ సీలింగ్, 95 లక్షల మాత్రమే. సంప్ర॥ బిల్డర్ హరి - 9849688626 [HA-16800]

PLOT FOR SALE

■ **వరంగల్ హైవే ఫేసింగ్ L.P.No.** 96/2016 గేటెడ్ లే-అవుట్‌లో బ్యాంక్‌లోన్ సదుపాయంతో ఇండ్ల స్థలాలు. సంప్ర: 7702113618 [HA-749]

■ **శంషాబాద్ దగ్గరలో 100 చ॥గ॥** 1,25,000/- మాత్రమే గేటెడ్ కమ్యూనిటీ క్లియర్ టైటిల్ స్పాట్ రిజిస్ట్రేషన్ సెక్యూరిటీ EMI కలదు. ఫోన్: 8340900084. [HA-10506]

■ **షాద్‌నగర్ టౌన్‌లో 100 గజాలు** 1,50,000/- మాత్రమే, (నెలకు 5 వేలు EMI) ఫ్రీ రిజి॥ & సైట్ విజిట్ ఫ్రీ. Maathrubhoomi Housing Pvt. Ltd. ఫోన్: 8185936389. [H-684301]

■ **ఆంధ్ర రాజధానికి వెళ్లే రోడ్డులో ప్రముఖ ప్రాజెక్టు** ప్రక్కన అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో తక్కువ ధరలో ప్లాట్స్ చ॥గ॥ 3900/-, 2,900/- Hyd నుండి కారు సైట్ ట్రిప్ కలదు. ఫోన్: 8465024607 [HA-15069]

■ **యాదాద్రి, సురేంద్రపురి వెనుక 1 KM,** యాదాద్రి టెంపుల్‌కి 2KM, యాదాద్రి MMTS కి 1KM & WGL హైవేకి 0.5 KM గే॥ కమ్యూ॥ ప్లాట్స్ గ॥ రూ. 3999/- పిక్స్. 9949973873. [H-695200]

■ **గృహ నిర్మాణానికి అనుకూలం 100 గ॥** 99 వేలకే Nr. ఎయిర్‌పోర్ట్ @ షాద్‌నగర్ 50% కే. రిజి॥ & 50% వాయిదాలు, ఆఫర్ 10 కస్టమర్లకు. ఫోన్: 9542967615. [HA-730]

■ **Adibatla HMDA అప్రూవ్డ్ All** డెవలప్‌డ్ ప్లాట్లు Near TCS, CTS, TATA ఏరోస్పేస్, BDL, Exit no-12, వండర్‌లా. 9618882020. [HA-921]

■ **ఇల్లు కట్టుకోవడానికి 60గ॥. 69 వేలకే** Nr. ఎయిర్‌పోర్ట్ @ షాద్‌నగర్, Nr. సువర్ణభూమి 70% కే. రిజి॥ & మిగతా లోన్. ఫోన్: 9542877779. [HA-729]

■ **రాజేంద్రనగర్ రింగ్‌రోడ్ (హిమయత్ సాగర్)కు** 24 మినిట్స్ డ్రైవ్‌లో మరియు శంషాబాద్ టౌన్ (బస్ స్టాండ్‌కు) 20 మినిట్స్ డ్రైవ్‌లో లోకల్ బస్సుల సౌకర్యంతో ఇండ్లకు దగ్గరలో రెసిడెన్షియల్ ప్లాట్స్ కలవు. 100 గజాలు-1,50,000+EMI) స్పాట్ రిజి॥ సైట్ విజిట్ ఫ్రీ. డైరెక్ట్ కంపెనీ ఆఫర్. Maathru bhoomi Housing Pvt. Ltd. ఫోన్: 8374445619. [HA-0085]

■ **భువనగిరి బైపాస్‌కి 1/2 KM చేరువలో** నీలగిరి థియేటర్ ప్రక్కన Prime లోకేషన్ లో HMDA అప్రూవ్డ్ లే-అవుట్ నందు బ్యాంక్ లోన్ సదుపాయంతో ప్లాట్లు. ఫోన్: 9396882299, 9177151699. [HA-728]

■ **HMDA లేఅవుట్‌లో ప్లాట్స్ కోసం** చూస్తున్నారా? అయితే HMDA గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో 200 ఇండ్ల మధ్యలో ఓపెన్ ప్లాట్స్ భానూర్ @ కొల్లూర్. ఫోన్: 9963100200. [HA-2099]

■ **శంషాబాద్‌కు దగ్గర 200 చ॥గ॥ ప్లాటు** 3,00,000/- మాత్రమే. EMI 30X7000 RTC Bus రోడ్ ఫేసింగ్ డైరెక్ట్ కంపెనీ ఆఫర్ M.S.ఎస్టేట్. ఫోన్: 9949190981. [HA-5447]

■ **నూతన రాజధాని, కంచికచర్ల దగ్గరలో** NH-9, బి.టి. రోడ్ ప్రక్కన, AP CRDA No. 74/2016 అప్రూవల్ ప్లాట్స్, చ॥గ॥ రూ. 1900/-, 2900/-,4500/-,6500. ✆ 98486 43388 [B-747]

■ **విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ.** దూరంలో అవనిగడ్డ బైపాస్ రోడ్, ఇన్నర్ రింగ్ రోడ్ దగ్గర ప్లాట్లు, చ॥గ॥ రూ. 4900/-, 7900/- మీ సొంతం. ✆ 96403 08635 [B-749]

■ **100 Acres Mega Project Prelaunching** Festi vel Offer:Per S.Yd.2699/- Only. Loan Avail. Near Shankerpally All Eminities+Club House Life Time Membership Free. 9989366123, 9959440503. [H-684177]

■ **Development / DFBOT/ BOT 1500** Sq.Yds. Nr. Tarnaka, Mettuguda Residential Area, 2 Side Road N/E Facing for Financially Sound Developers 2 Cr R/Adv. Brokers Excuse. Ph: 9885721035. [HA-51387]

WANTED

■ స్థలములు కావలెను. **Wanted Lands** సంప్ర॥ 7060155247, 8449459755 [G-607]

Services

FOR SALE

■ రుద్ర ఎలక్ట్రానిక్స్. **LED, LCD,** TV'S, Smart Phones, Laptops, AC, Fridge Brand New అమ్మబడును, కొనబడు ను. Ph:9642592872, 8008833050 [H-695923]

ASTROLOGY

■ **శ్రీ హనుమాన్ జ్యోతిష్యాలయం శ్రీ పండిత్ T.R. శాస్త్రి గారు** ప్రఖ్యాత జోతిష్యులు శ్రీహనుమాన్ ఉపాసకులు గత 30సం॥లుగా హైదరాబాద్‌లో నివసిస్తున్నా రు. జన్మ పత్రిక, మీ రెండు హస్తరేఖలు, ఫోటో చూసి మీ జీవిత సంపూర్ణ భవిష్యత్తును శాస్త్రోక్తముగా తెలుపగలరు, విద్య, పరీక్ష, ఉద్యోగం, వ్యాపారంలో లాభనష్టాలు, వైవాహిక సమస్యలు, సంతానం,వాస్తుదోషం, ఆరోగ్యం, ప్రేమ వివాహం మొ॥ స్త్రీ పురుషుల ఏ సమస్యలకైనా పరిష్కారం. ఫ్లాట్ నెం.203,కింగ్స్‌రెసిడెన్సీ Opp:శ్రీ వెంకటేశ్వర స్వామిగుడి,శ్రీనగర్‌కాలనీ.040-48541004, 8296664051. [HA-178]

■ **BABA JALAL SHAH** వ్యాపార నష్టం, ఉద్యోగం, సంతానం, విద్య, విదేశీయానం, స్త్రీ/పురుషుల ఏ విధమైన సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కారం. ఫోన్: 8968738377. [H-694938]

BUSINESS SERVICE



BUSINESS OFFER

■ **నిరుద్యోగులకు శుభవార్త! మీ సామర్థ్యం మీద** మీకు నమ్మకం ఉందా Eazyspot. Com app listings ద్వారా డబ్బు సంపాదించుకునే అవకాశం కొరకు సంప్ర: 9100889946, 9100889947. [H-694894]

■ **సువర్ణావకాశం: తాకట్టులో ఉన్న మీ** పాత బంగారు నగలు మా డబ్బుతో విడిపించి అధిక ధర చెల్లించబడును. DSNR. ఫోన్: 9550075465. [H-695322]

■ **మీ బంగారం బ్యాంకుల్లో గాని, ఏ ఇతర** షాప్స్ ఏ ఇతర ఫైనాన్స్‌లలో తాకట్టులో ఉన్నా మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. ఫోన్: 8008244760. [HA-51445]

■ **మీ బంగారం బ్యాంకుల్లో గాని** ఏ ఇతర సంస్థల్లో ఉన్నా మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. ఫోన్: 9550961658. [H-695768]

■ **బ్యాంకులు/ సంస్థల నుండి తాకట్టు** పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ఫోన్: 9885888335. [H-695765]

■ **మీ బంగారం తాకట్టు ఉన్నచో మా** డబ్బుతో విడిపించి తిరిగి డబ్బు సదుపాయం కలదు & ఈ రోజు ఉన్న ఆన్‌లైన్ ధరకు కొనబడును. వెంటనే డబ్బు చెల్లించబడును. ఫోన్: 9133914499, 9133914455. [H-684216]

■ **Aqua Brand** వాటర్ ప్యూరిఫైడ్ కంపెనీలో 25 వేల పైన సంపాదించే సొంత వ్యాపార అవకాశం. ఏరియాలవారిగా డీలర్స్/టెక్నీషియన్స్ కావలెను. కొత్తవారికి శిక్షణ ఇవ్వబడును. 8367739716. [H-679698]

■ **అగర్‌బత్తి/ ఫ్లోరిడా/ టికిలీ ప్యాకింగ్** చేస్తూ రోజూ అధిక ఆదాయం స్త్రీ/పు॥ సంపాదించుకోవచ్చు. (హోం డెలివరి), ధనశ్రీ నాంపల్లి. 9030444383, 9704086431. [H-695517]

■ **బ్యాంకుల్లో / సంస్థల నుండి** తాకట్టులో ఉన్నా మీ బంగారాన్ని విడిపించి మార్కెట్ ధరకు కొనబడును సంప్రదించండి. ఫోన్:8501962695 [H-695927]

■ **పెట్టుబడి, డిగ్రీలు, వయసుతో పని లేదు.** తక్కువ టైంలో ఎక్కువ సంపాదనకై ప్రభుత్వ అనుమతి గల వెంచర్లలో 'ప్లాట్లు' ప్రమోట్ చేయుటకు పార్ట్/ఫుల్ టైం అడ్వయిజర్స్ (స్త్రీ/పు) కావలెను. Ph: 9989747897. [HA-1099]

■ **శ్రీ సాయిరామ్ పేపర్‌ప్లేట్ మిషన్స్ః** తక్కువ పెట్టుబడి నుండి పేపర్ ప్లేట్ మిషన్స్ అమ్మబడును.రామెటీరియల్&ట్రాన్స్‌పోర్ట్‌చార్జెస్‌ఫ్రీ.5సం॥ల బైబ్యాక్ అగ్రిమెంట్ కలదు. 8142865059 [G-676386]

■ **ధనుష్ ఎంటర్‌ప్రైజెస్ ప్లాస్టిక్ వస్తువులు తయారు** చేయు మిషన్లు అమ్మబడును. ముడి సరుకులు ఇస్తాం. తయారైనవి మేమే కొంటాం. 5సం॥ల బైబ్యాక్ అగ్రిమెంట్ కలదు. Hyd.9052536119 [G-676374]

■ **EARN Good Income / Month &** get a FREE* Biz visit to USA starting the Biz with Rs.3 Lakh once now. WhatsAPP Name to 9008026867. [H-695955]

CHITS & DEPOSITS

■ **మీరు చిట్స్ వేయాలనుకుంటున్నారా?** గవర్నమెంట్ షురిటీ లేకుండా చీటి ఇవ్వబడును. ఓపెన్ యాక్షన్ మా వద్ద 1 లక్ష నుండి 5 లక్షల చీట్స్ కలవు. ఫోన్: 8121109109, 9848323439. [H-684452]

■ **కపిల్ & శ్రీరామ చిట్స్ 1L-50L వరకు చిట్స్.** న్యూ & వేకెంట్ చిట్స్. 5L-50L వరకు వేసిన వారికి 2,000/- వర్త్ గిఫ్ట్ కలదు. బిజినెస్ & మార్ట్‌గేజ్ లోన్స్. 9948208005/8523823075 [H-695245]

■ **కపిల్ చిట్స్‌లో 1 నుండి 25 లక్షల వరకు** న్యూ చిట్స్ కలవు మరియు పెండింగ్ చిట్స్ ఇప్పించబడును & Open Plots కలవు. సంప్ర: ఉపేందర్‌రెడ్డి-9705713305 [H-684402]

HEALTH CARE



AYURVEDIC

■ **ఆదివాసి ఆయుర్వేద వనమూలికల** నవయవ్వన అద్భుత దివ్య ఔషధం. దాంపత్య సమస్యలకు శక్తి కలిగించును. పురుషుల శరీరము నందు నరాలలో అతి శక్తి పెంచును వయస్సు పైబడిన వారు సైతం వాడ వచ్చును. 9030102200, 9989274075. [HA-750]

YOGA

■ **వ్యాస బెంగళూరు అనుబంధంతో** యోగా ఇన్‌స్ట్రక్టర్స్ కోర్సు (YIC) జనవరి 7న, 6వ జట్టు ప్రారంభమవుతుంది. సంప్ర: 9394460982, 9440220644. [H-695291]

HOME NEEDS



PEST CONTROL

■ **హిందుస్థాన్ పెస్ట్ కంట్రోల్** వారి వాసన లేని మరకలు పడని ISI కెమికల్స్‌లతో చెదలు, బొద్దింకలను నివారించి 5 సం॥ గ్యారెంటరి ఇచ్చే సంస్థ. 9059989604, 7981533849. [HA-1457]

PERSONAL CARE



CHANGE OF NAME

■ **I, PARAS KUMAR JAIN R/o. 16-2-705/1/12/C** Professor Colony, New Malakpet, Hyd-36, T.S. Changed my name as PARAS DOSHI S/o. BHANWARLAL DOSHI. [H-695956]

■ **I,Mummaneni Ramalakshmi** R/o: bandamkommu vill; my husband old name in passport is parachuru ramana rao & Correct Name is Paruchuru Venkata Ramana Rao. [H-691289]

LOST

■ **నేను G.B. సరోజిని ఇంటి నెం. 8-3-230/** A/69/2, నా ఇంటి లింక్ డాక్యుమెంట్ నెం. 923/ 84, తేది: 29/12/2017న పోయినవి దొరికినవారు సంప్ర: 9603827696. [H-695715]

■ **I, Divya Teja Gade S/o. Late:** Rama Koteswara Rao, R/o. Flat No: 202, Tulip, Residency, Road No: 8, Deepthi Srinagar Colony, Madinaguda, Miyapur, Hyd-500049, Lost my Passport No: Z2310918, if any body found, Please. Ph: 9177861313. [HA-2205]

TOURS & TRAVELS



■ **మార్చి 8 కర్ణాటక యాత్ర- 7500/-, ఏప్రిల్ 6** నేపాల్ టూర్ -12,500/-, మే 24 కేరళ యాత్ర - 7,900/-, జూన్ 11-రామేశ్వరం యాత్ర - 6,800. వసతి+ భోజనం. 7702108471, 9440734701. [HA-6638]

Wanted

■ **DCM, Bolero** వెహికల్స్ నడుపుటకు బ్యాడ్జి నం. హెవీ లైసెన్స్ గల డ్రైవర్స్ కావలెను. SSB గ్యాన్వలైజింగ్, రోడ్ నం.5, నాచారం. ఫోన్: 7032999117. [HA-15202]

■ **సికింద్రాబాద్ కాల్‌సెంటర్. వెంటనే కా॥. P/F** టైం, N/D షిఫ్ట్స్, M/F కస్టమర్‌కేర్, టెలీకాలర్స్. వ:18-30, మంచి జీతం: #335, 3rd ఫ్లోర్, C- బ్లాక్, చంద్రలోక్ కాంప్లెక్స్, ప్యారడైస్. 9573767818, 8374203199. [HA-17090]

■ **LB Nagar లో గల Mantrini Fashion నందు** సేల్స్ గాల్స్‌గా పనిచేయుటకు inter-Degree చదివిన అభ్యర్థులు కావలెను. టైం:11am-9pm జీతంః 7000-10000/- వరకు. 95810 54054 [G-676334]

■ **5 & 3 స్టార్ హోటల్స్‌లో క్యాటరింగ్ బాయ్స్/** గర్ల్స్ కావలెను. గర్ల్స్ 600-1200/- బాయ్స్ 400-800/- P/F టైం, రూం+ మీల్స్ స్పాట్ పేమెంట్స్. ఫోన్: 9642729342, 9676283047. [H-684118]

■ **సెక్యూరిటీ, సూపర్‌వైజర్స్, గార్డ్స్ కావలెను.** పనిచేయు స్థలము, సికింద్రాబాద్, హైటెక్ సిటీ, సాఫ్ట్‌వేర్ కంపెనీలో 8 Hrs. Duty, 26 Days. 9701900766, 7799709746. [HA-4651]

■ **ప్రముఖ Broad Brand కం॥లో టెలీకాలర్స్‌గా** పని చేయుటకు 1 సం॥ అనుభవం కలవారు కా॥ జీతం: 8000- 15000 Qly: 10th- డ్రిగీ, SR నగర్, సంప్ర॥ 7893505609, 9502581543 [H-695429]

■ **హోటల్‌లో పనిచేయుటకు సౌత్** ఇండియన్ టిఫిన్స్ మరియు చైనీస్, టీ, బిర్యానీ, షోర్మా మాస్టర్స్ కావలెను. మంచి జీతం+ PF +ESI. Ph: 9704731479. [H-684016]

■ **"CMK కరాటె యునిఫామ్స్ ఆఫీస్" నందు పని** చేయుటకు అర్జెంటుగా "లేడీ హెల్పర్లు" కావలెను. Qly: 7th Pass/Fail. ఆఫీస్:- న్యూ మారుతినగర్, కొత్తపేట్. 9346127174/ 9908011895 [H-684173]

■ **అర్జెంటుగా ప్రముఖ డెలివరీ కం॥లకు (300) మంది** టె॥ కాలర్స్, డె॥ఎంట్రీ, ప్యాకింగ్, కలెక్షన్ (డె॥- Bike must) M/F స్టాఫ్ Q: 10- డిగ్రీ, జీ॥ 10K- 15K+ పెట్రోల్ Twin City అన్ని ఏరియాలకు. ఫోన్: 9989423723 [H-695198]

WANTED

■ ప్రముఖ కం.లో సెక్యూరిటీ గార్డ్స్ (M/F) లేడీ గార్డ్స్, ASO ఫీల్డ్ ఆఫీసర్స్, హౌస్ కీపింగ్, (M/F) టెలీకాలర్స్, రిసెప్షనిస్ట్ కావలెను. 7660097618, 7660081954. [HA-51386]

■ MNC బ్యాంక్స్ DSA & BPO లలో M/F స్టాఫ్ కావలెను. Q:10th to PG, జీ॥16K to 20K+ Inc. అన్ని ఏరియాలకు కావలెను. 9000734626, 9951312464. [H-695764]

■ స్పాట్ జాయినింగ్ Sal: 12,000 to 20,000/- ప్రైవేట్ బ్యాంక్ ఏజెన్సీలలో 300 ఖాళీ పోస్టులకై తెలుగు మాట్లాడే M/F స్టాఫ్ కావలెను. ఆల్ ఏరియాస్ P/F టైం. Q: 10 to P.G., Age: 18 to 35. ఫోన్: 9515313987. [H-684454]

■ క్యాటరింగ్ బాయ్స్ అర్జెంటుగా కావలెను. ఫంక్షన్ హాల్స్ & స్టార్ హోటల్స్‌లో పనిచేయుటకు పార్ట్ టైం 270/-, ఫుల్ టైం: 550/- డైలీ స్పాట్ పేమెంట్స్ రూం+ ఫుడ్ ఫ్రీ. (కన్సల్టెన్సీ కాదు) 9154097615 [H-695634]

■ మార్కెటింగ్ రంగంలో అనుభవం కల్గినవారు (Male) కావలెను. ఫిక్స్‌డ్ సాలరీ 15,000/- + కమీషన్ (నో టార్గెట్) Q: 10th/ ఇంటర్/ డిగ్రీ/ MBA పాస్/ఫెయిల్, A:20-30Yrs. సంప్ర: 7993757846. [HA-0086]

■ UBER Bike Taxi : మీ 2 వీలర్‌ని ట్యాక్సీగా నడుపుతూ గంటకి రూ. 100/- సంపాదించండి. వెంటనే 040-39594004 పై కాల్ చేయండి. [H-679934]

■ ఉద్యోగ అవకాశం. ప్ర॥కం॥లో Jobs. యువకులు కా॥. Sal:12,000+ ఇన్సెంటివ్స్ (నోటార్గెట్) Q: 10th/ ఇంటర్ / డిగ్రీ. కన్సల్టెన్సీ కాదు. A: 18-30, ఫ్రెషర్స్‌కు 2 నెలలు ట్రైనింగ్ ఇచ్చి ఫిక్స్‌డ్ సాలరీ. 7893393129. [H-695096]

■ ఇంట్లోవుండి ఇంటిపని వంటపని చేయుటకు & చిన్న పిల్లలను చూసుకొనుటకు ఆడపనిమనిషి కావలెను. జీతం: 7వే-8వేలు ఇంట్రెస్ట్ ఉన్న రామాంతపూర్‌కు వచ్చి కాల్ చెయ్యండి. Ph: 9010000536, 9700833449. [H-695099]

■ ఇంట్లో ఉంటూ వృద్ధుల, రోగుల సేవ చేయుటకు మరియు పిల్లల పోషణకు స్త్రీ/ పురుషులు కావలెను. మంచి జీతం+ భోజనం + వసతి ఉచితం. సంప్ర: 8367662301. [H-695432]

■ ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయుటకు కావలెను. నెలకు అధిక సంపాదన. 5 సం॥ అగ్రిమెంటు. R.J. ఎంటర్ ప్రైజస్ -82978 57211 [R-1300]

■ ప్రముఖ స్టార్ హోటల్స్‌కై హౌస్ కీపింగ్ బాయ్స్ & కిచెన్‌క్లీనింగ్ బాయ్స్ వెంటనే కా॥ జీ॥ 9500/- 8 గం॥ 26 రో॥ రూం+భో॥ కల్పించబడును. ఫోన్: 7093153181, 9573531688 [HA-8771]

■ ఎలక్ట్రీషియన్లు (ITI), ప్లంబర్లు, ఎలక్ట్రికల్ సూపర్ వైజర్స్ మరియు హౌస్ కీపింగ్, సూపర్ వైజర్స్ వెంటనే కావలెను. ఫోన్: 9885656245, 8886001793, 42206245 [H-695819]

■ జీ: 18,000/- స్పాట్ జాయినింగ్ ప్రముఖ MNC కంపెనీలకై 400 ఖాళీ పోస్టులకై M/F స్టాఫ్ కావలెను. P/F టైం. Age: 18-35, Q: 10th - P.G. ఫోన్: 8897511523. [H-695482]

■ జీ॥ 12000 to 20,000/- (Fixed) స్పాట్ జాయినింగ్ ప్రైవేట్ బ్యాంక్‌లలో 400 ఖాళీ పోస్టులకై M/F స్టాఫ్ కా॥ ఆల్ ఏరియాస్ P/F టైం Q: 10th - PG, Age: 18- 35. Ph: 9177282460, 9010129425 [HA-7145]

■ ప్రైవేట్ బ్యాంకు & Govt. Register Company లలో ఖాళీ పోస్టుల కొరకు అభ్యర్థులు కావలెను. M/F జీతం: 12000/- to 20,000/-. Q: 10th to P.G. F/P, ఆల్ ఏరియాస్. 9866515853 [H-695480]

■ ఇంటిపని, వంటపని, పిల్లలను చూసుకొనుటకు కుక్స్, పేషెంట్ కేర్‌కు భార్యాభర్తలు & ఆడవాళ్ళు కావలెను. వసతి+ భోజనం ఫ్రీ. జీ: 10,000-18,000/-. ఫోన్: 9030517771, 8185890206. [H-695288]

■ తార్నాక వాటర్ ప్లాంట్‌లో పనిచేయుటకు ఆటో డ్రైవర్లు, హెల్పర్లు కావలెను. జీతం+ రూం సౌకర్యం కలదు. Cont: 9246346688. [H-684180]

■ స్టార్ హోటల్స్‌కై బాయ్స్/గర్ల్స్ డైలీ పేమెంట్. పార్ట్‌టైం: 300, ఫుల్ టైం: 600, కం॥ల్లో హెల్పర్స్, సె॥గార్డ్స్, టెలికాలర్స్, హౌస్ కీపింగ్. జీ॥ 8000-18000/- రూం+మీల్స్ ఫ్రీ. Ph: 9603149512. [H-694408]

■ అర్జెంటుగా (తెలుగు) మాట్లాడే కాల్ సెంటర్లకు M/F స్టాఫ్ LB నగర్, DSNR, ఉప్పల్, ECIL, సి॥బాద్, అ॥పేట్, KPHB, మె॥పట్నం, బ॥హిల్స్, హై॥సిటీ. Q: 10th-PG జీ॥ 8-18K P/F డే/నైట్. ఫోన్:8801237500 [H-684119]

■ 100% కన్సల్టెన్సీకాదు! స్పాట్ జాయినింగ్. MNC కంపెనీ రిక్రూట్‌మెంట్ ఆఫీస్ మేనేజ్‌మెంట్ కై M/F, D/N, P/F, స్టాఫ్ కావలెను. Q:10th-PG,. Sal: 10K-20K. ఫోన్: 9704060937, 9704060867. [H-695490]

■ మల్టీప్లెక్స్, షాపింగ్ మాల్స్‌లో సేల్స్ బాయ్స్ & Ltd. కంపెనీలో పనిచేయుటకు హెల్పర్స్, సూపర్ వైజర్స్, ప్యాకింగ్ బాయ్స్ కా॥. జీ: 9-16వేలు, ఫ్రీ రూం, మీల్స్, ESI, PF. ఫోన్:7993971744. [HA-16064]

■ జీతం: 16,500/-, స్పాట్ జాయినింగ్: తెలుగు కాల్‌సెంటర్‌కై టెలీకాలర్స్, సెక్యూరిటీ గార్డ్స్ అర్జెంట్‌గా కావలెను. Qly: 10th-P.G. All Areas. 7097889505, 9030627094 [H-695326]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు యువతి/ యువకులు కావలెను. Good Salary+ కమీషన్. రిటైర్డ్, గృహిణులు, VRS & స్టూడెంట్స్. సంప్ర: 8121231101. [H-684120]

■ స్ఫూర్తి ఇంజనీరింగ్ కాలేజి, నాదర్‌గుల్ ఆశోకలే ల్యాండ్, స్వరాజ్ మజ్దా బస్సులు నడుపుటకు హెవీ లైసెన్సు, బ్యాడ్జి నంబర్ గల డ్రైవర్లు కావలయును. IDPL, మెహిదీపట్నం, ECIL, రామంతాపూర్ JBS ప్రాంతముల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. భోజనం, PF, ESI, సదుపాయములు కలవు. ఫోన్: 9392119522, 9966631090. [HA-1594]

■ స్పాట్ జాయినింగ్ టెలీకాలర్స్ M/F LBNR, DSNR, Sec-bad. అంబర్‌పేట్, Exp./Fresh, జీ:10- 15వేలు. సంప్ర: 9100349964, 9100369963. [H-695327]

■ MNC, Bank లలో డైరెక్ట్ రిక్రూట్. S/W కా॥సె॥ & 10th-P.G, M/F, తెలుగు, టె॥కా॥, రి॥నిస్ట్, అకౌంట్స్, కౌన్సిలర్స్, డే॥ఎంట్రీ, కలెక్షన్ వెరిఫి॥, పికప్స్, టీమ్ లీడర్స్, సూ॥వైజర్స్ (అన్ని ఏరియాలకు) Fresh/ Exp. Diploma/ EEE/ ECE/ ITI. ఫోన్: 7032397963, 9866687141. [HA-746]

■ ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేయుటకు వేబ్ ఆఫ్‌సెట్, డి.టి.పి ఆపరేటర్స్, బైయిండర్స్ వెంటనే కావలెను. మంచి జీతము+ రూం. సంప్ర:9000080273. [HA-4778]

■ అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12 Hrs. డ్యూటి, నాచారం, ఉప్పల్, ఎల్.బి.నగర్, ఘట్‌కేసర్, సికింద్రాబాద్. ఫోన్: 040-65606868, 9063101217. [HA-51481]

■ కొంపల్లి/ కాలేజీ క్యాంటీన్‌లో పని చేయుటకు హెల్పర్స్ (M/F) కావలెను. ఉచిత భోజనం+ నివాస వసతితో ఆకర్షణీయమైన జీతం కలదు. సంప్ర: 9848051423. [H-695296]

■ Hyderabadలో Master Minds విద్యాసంస్థ నందు పనిచేయుటకు Male Marketing Executives కావలెను. Working Period Jan-18 to June 2018. Qualification: Inter/ Degree. Two Wheelar Must. Salary: 10000/- to 12000/-+ Petrol Allowance ఇవ్వబడును. Cell: 9248733323, 9248733362 [G-1012]

■ Wanted Female Hostel Incharge Qualification: Inter/ Degree. Age 28 Plus Salary will be Good Shall Stay Residential only Cell: 92487 33357 [G-1011]

■ MNC Jobs & Any Degree Salary 10K to 25K Above Telecallers 10th to P.G., Salary: 8K to 16K & Supervisors Sal: 10K to 20K. Ph: 8142888988, 7799601792. [H-695373]

■ Req. Heavy Driving Licence Person at SLV Serveses, Sal: 10K to 15K. Contact: 7207166880, 9603303000. [HA-10534]

■ Wanted Sales Executives for Nirma Distribution work @ Kukatpally Near Metro Sal: 10,000/-+ Incentives 2 Wheeler Bike Must. Ph: 9704057575. [HA-3818]

■ Earn Extra income Part/ Full Time Opportunity work 2-3 hours a day with MNC for Housewives, graduates, Students, Employees for more information. Ph: 9154478903. [HA-169]

■ Wanted 1 Yr, Experienced "SEO" Executive "Unisun Marketing" Walk-in Indian overseas Bank Bldg, KPHB, Nr.Temple Bus Stop, Kukatpally, Con: 9000300752 [H-684351]

■ Wanted Marketing Executives, Sal: 10,000+Fres/Exp. Contact: 12PM-6PM, Metro Oil Company, 1st Floor, R.K.Towers, Bahadurpura X-Road, Hyd. [HA-51440]

TEACHERS / FACULTY

■ Wanted Maths, Phy-Science, Social, English, Hindi from V to X Class and Hindi, Eng, Dance from Nursery to IV Class, Nadergul, Kongara. 8790190846, 8099093579. [H-684178]

నేడు అయ్యప్ప సొసైటీ అండర్ పాస్ ప్రారంభం

- ఎస్సార్‌డీపీలో పూర్తయిన తొలి ప్రాజెక్ట్
- ప్రారంభించనున్న మంత్రి కేటీఆర్



ప్రారంభానికి సిద్ధంగా ఉన్న అయ్యప్పసొసైటీ అండర్ పాస్

గచ్చిబౌలి: అయ్యప్ప సొసైటీ అండర్ పాస్ బుధవారం ప్రారంభం కానుంది. ఐటీ, మున్సిపల్‌శాఖ మంత్రి కేటీఆర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించనున్నారు. దీంతో జీహెచ్‌ఎంసీ అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. అండర్ పాస్ వెలుపల పూల మొక్కలు, గోడలను పూలతో అలంకరించి, శిల్పారామం ఎదురుగా వేదిక ఏర్పాటు చేస్తున్నారు. మేయర్ బొంతు రామ్మోహన్, మంత్రులు, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, జీహెచ్‌ఎంసీ కమిషనర్ బి.జనార్దన్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొంటారని అధికారులు తెలిపారు.

70 రోజుల్లో పూర్తి..

అండర్ పాస్ పనులను జీహెచ్‌ఎంసీ గత ఆగస్టులో ప్రారంభించి నవంబర్ 28 పూర్తి చేసింది. మార్చి 31వ తేదీలోగా పనులు పూర్తి చేయాల్సి ఉన్నటికీ రికార్డు సమయంలో కేవలం 70 రోజుల్లోనే పూర్తి చేయడం గమనార్హం. ప్రతిరోజూ ఉదయం జూబ్లీహిల్స్, పర్వత్‌నగర వైపు నుంచి వచ్చే వాహనాలతో అయ్యప్ప సొసైటీ వంద అడుగుల రోడ్డులో ట్రాఫిక్ జాం ఏర్పడుతోంది. ఐటీ కంపెనీలతో పాటు కొండాపూర్, మైండ్ స్పేస్ వైపు నుంచి వచ్చే వాహనాలతో శిల్పారామం ముందు ట్రాఫిక్ జాం ఏర్పడుతోంది. అండర్ పాస్ ప్రారంభంతో కొండాపూర్ వైపు నుంచి వచ్చే వాహనాలు ఎలాంటి అంతరాయం లేకుండా అయ్యప్ప సొసైటీ వందఅడుగుల రోడ్డుకు చేరుకోవచ్చు. దీంతో సాఫీ ప్రయాణానికి మార్గం సుగమం కానుంది.

అయ్యప్పసొసైటీ మార్గంలో 220 మీటర్లు, కొండాపూర్ వైపు 160 మీటర్ల పొడవున నిర్మించిన ఈ అండర్‌పాస్ వెడల్పు పది మీటర్లు. ఇందులో క్యారేజ్‌వే ఏడు మీటర్లు. దీని అంచనా వ్యయం రూ. 44.30 కోట్లు. అయ్యప్ప జంక్షన్ మార్గంలో ప్రస్తుతం రద్దీ సమయంలో గంటకు 9వేల వాహనాలు ప్రయాణిస్తుండగా, 2035 నాటికి 19 వేలకు చేరతాయని అంచనా.

అండర్‌పాస్ ఇలా..

- అండర్‌పాస్ మొత్తం పొడవు 450 మీటర్లు,
- 70 మీటర్ల పొడవు క్లోజ్‌డ్ బాక్స్
- 380 మీటర్ల విస్తీర్ణంలో అప్రోచ్ రోడ్లు
- కొండాపూర్ నుండి అయ్యప్ప సొసైటీ వరకు రెండు లైన్ల రహదారి

కేశవాపూర్, ఓఆర్‌ఆర్ పనులు పూర్తి చేస్తాం

జలమండలి ఎండీ దానకిశోర్



నూతన సంవత్సర వేడుకలను ప్రారంభిస్తున్న దానకిశోర్

సాక్షి,సిటీబ్యూరో: ఈ ఏడాది నగర శివార్లలోని కేశవాపూర్‌లో 10 టీఎంసీల గోదావరి జలాల నిల్వ సామర్థ్యంతో భారీ స్టోరేజి రిజర్వాయర్ నిర్మాణంతో పాటు ఔటర్ రింగ్ రోడ్డులోపల ఉన్న 190 గ్రామాల దాహార్తి తీర్చడమే ప్రధాన లక్ష్యాలని జలమండలి ఎండీ ఎం.దానకిశోర్ తెలిపారు. వినియోగదారులకు మరింత సంతృప్తికరమైన సేవలు అందించేందుకు బోర్డు ఉద్యోగులు, కార్మికులు పునరంకితం కావాలని సూచించారు. కేక్ కట్‌చేసి నూతన సంవత్సర వేడుకలను ప్రారంభించారు. అనంతరం పదవీ విరమణ చేసిన పలువురు అధికారులను సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణా గెజిటెడ్ ఉద్యోగుల సంఘం నేతలు కూడా ఎండీకి శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల్లో ఈడీ ఎం. సత్యానారాయణ, టెక్నికల్ డైరెక్టర్ పీఎస్ సూర్యనారాయణ, ప్రాజెక్టు-2 డైరెక్టర్ శ్రీధర్ బాబు, రెవెన్యూ డైరెక్టర్ విజయ్ కుమార్ రెడ్డి, ఆపరేషన్స్-2 డైరెక్టర్ రవికుమార్‌లతో పాటు జలమండలి ఇంజనీర్ల సంఘం అధ్యక్షుడు ఎం.బీ. ప్రవీణ్ కుమార్, చీఫ్ జనరల్ మేనేజర్లు, జనరల్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత

- దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ వెంకయ్య



డాక్టర్ పద్మారావు రాసిన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వెంకయ్య

సైదాబాద్: ఆధ్యాత్మిక చర్చల సందర్భంగా వచ్చే సందేహాల నివృత్తికి డాక్టర్ పద్మారావు రచించిన 'ఆధ్యాత్మిక జీవితానికి సహాయపడే సత్యాలు' ఎంతగానో దోహదపడుతుందని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ వెంకయ్య అన్నారు. సైదాబాద్ కాలనీలోని బేతేలు ప్రార్థన మందిరంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ కె ఆర్ పద్మారావు రాసిన 'ఆధ్యాత్మిక జీవితానికి సహాయపడే సత్యాలు' పుస్తకాన్ని మంగళవారం వెంకయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన ద్వారా కలిగే ప్రయోజనాలను పుస్తకంలో పొందుపర్చారన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని కల్గి ఉండాలని తద్వారా మనస్సుకు ప్రశాంతత చేకూరుతుందన్నారు. రచయిత పద్మారావు మాట్లాడుతూ పుస్తకాన్ని సతీమణి సౌభాగ్యకు అంకితం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో చర్చి ప్రతినిధులు విద్యాధర్‌రావు పాల్గొన్నారు.

త్వరలో ముదిరాజ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన




కేసీఆర్‌కు శుభాకాంక్షలు చెబుతున్న ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు ప్రకాష్

సోమాజిగూడ: ముదిరాజ్ భవన్ నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన చేస్తామని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాష్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన పలువురు ప్రతినిధులతో కలిసి ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బండ ప్రకాష్ విలేకరులతో మాట్లాడుతూ త్వరలో ముదిరాజ్‌ల సమస్యలను పరిష్కరిస్తామని సీఎం హామీ ఇచ్చారన్నారు. ఆయన వెంట పలువురు నేతలు ఉన్నారు.

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

మేడ్చల్:	98491 37477
మేడ్చల్ రూరల్:	99125 61272
కీసర:	98480 45565
ఘట్‌కేసర్:	92462 08881
ఘట్‌కేసర్ టౌన్:	93900 05133
శామీర్‌పేట్:	96669 22234
జవహర్‌నగర్:	97053 47206



కలెక్టర్‌ను కలిసిన జేసీ, జిల్లా అధికారులు

సాక్షి,మేడ్చల్ జిల్లా: నూతన సంవత్సరం సంబరాల్లో భాగంగా మంగళవారం మేడ్చల్ కలెక్టరేట్లో కలెక్టర్ ఎంవీరెడ్డిని జిల్లా జాయింట్ కలెక్టర్ ధర్మారెడ్డి, జిల్లా అధికారుల సంఘం అధ్యక్షుడు,డీపీఓ సురేష్‌మోహన్,జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డాక్టరు దాస్యనాయక్, రెవెన్యూ అధికారులు తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. డీపీఓ సురేష్ మోహన్ తమ శాఖకు చెందిన ఈపీఓ ఆర్డీలు,గ్రామ కార్యదర్శులతో కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా టీజీఓ జిల్లా అధ్యక్షుడు వినయ్‌కుమార్, జిల్లా పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వై వెంకటేశ్వర్లు తదితరులు కలెక్టర్ ఎంవీ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న జేసీ ధర్మారెడ్డి, జిల్లా అధికారులు

కలెక్టర్‌ను కలిసిన ప్రజాప్రతినిధులు

జిల్లా కలెక్టర్ ఎంవీరెడ్డిని స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో కీసర ఎంపీపీ సుజాత, పలువురు ఎంపీపీలు,జెడ్పీటీసీలు,ఎంపీటీసీలు, సర్పంచులు ఉన్నారు.

కలెక్టర్‌కు లక్ష్మీనృసింహస్వామి ఆశీర్వచనం

కీసర: కొత్త ఏడాదిని పురస్కరించుకొని మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఎంవీరెడ్డికి చీర్యాల శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవస్థాన వేదపండితులు మంగళవారం స్వామివారి ఆశీర్వచనంతోపాటు, మహాప్రసాదాన్ని అందజేశారు.కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ, ధర్మకర్త శ్రీహరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బ్యూటీఫుల్

- ఫ్యాషన్‌కు పెద్దపీట వేస్తున్న పట్టణ, గ్రామీణ యువతులు
- బ్యూటీపార్లర్‌లు, మెహందీ షాపులకు భలే గిరాకీ

మేడ్చల్: మేడ్చల్ పట్టణ వాసులు రోజురోజుకు నగర సంస్కృతి వైపు ఆకర్షితులవుతున్నారు. ముఖ్యంగా మహిళలు ఈ విషయంలో ముందున్నారు. శుభకార్యాలు, వేడుకల్లో ఆకర్షిణీయంగా కనిపించాలనే ఉద్దేశ్యంతో యువతులు, మహిళలు ఉద్యోగినులు పట్టణంలో వెలసిన బ్యూటీపార్లలను ఆశ్రయిస్తున్నారు. ఇటీవలి కాలంలో పట్టణం చుట్టుప్రక్కల ఇంజనీరింగ్ , మెడికల్, పీజి కళాశాలలు వెలువడంతో అనేక మంది నగర విద్యార్థినులు స్థానికంగా నివాసముంటున్నారు. వారు తమ సంస్కృతిలో భాగంగా బ్యూటీపార్లర్లకు వెళ్లడం... ఆకర్షణీయంగా తయారవ్వడం చూసి స్థానిక యువతులు ఆ వైపు ఆకర్షితులవుతున్నారు. దీంతో బ్యూటీ పార్లర్లకు గిరాకీ పెరిగింది. పనిలో పనిగా స్థానిక మహిళలు బ్యూటీషియన్ శిక్షణ పొంది స్థానికంగా పార్లర్లను ఏర్పాటు చేస్తున్నారు. రెండు మూడేళ్ల క్రితం మేడ్చల్ పట్టణంలో అక్కడక్కడ ఒకటి రెండు బ్యూటీ పార్లర్లు మాత్రమే ఉండేవి. అలాంటిది



గోరింటాకు డిజైన్లను చూస్తున్న యువతి

ప్రస్తుతం గల్లీకొకటి చొప్పున వెలిశాయి. పట్టణంలో సుమారుగా 30 వరకు బ్యూటీ పార్లరు ఉన్నాయంటే వాటి వైపు పట్టణ మహిళలు ఎలా పరుగులు పెడుతున్నారో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

మహిళలకు ఉపాధి...

ఇటీవల కొందరు ఔత్సాహికులు కొంత పెట్టుబడితో పార్లర్లను ప్రారంభించి ఉపాధి పొందుతున్నారు. బ్యూటీ పార్లర్లను నడుపుతున్న



మేడ్చల్‌లో బ్యూటీపార్లర్లు

మహిళా యజమానులు రోజువారి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. శుభకార్యాలు ఉన్న సమయంలో రోజుకు రూ.500 నుంచి 800 వరకు ఆదాయం ఉంటుంది. ఆన్ సీజన్‌లో కూడ రోజుకు రూ.300లకు దగ్గరకుండా ఉపాధి దొరుకుతుందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

సొగసైన గోరింటాకు డిజైన్లకు డిమాండ్..

మహిళలకు అందాలు తెచ్చే ఫ్యాషన్‌లో మరొకటైన గోరింటాకు నూతన డిజైన్లను అలంకరించేందుకు పట్టణ యువతుల మాదిరిగా గ్రామీణ ప్రాంత యువతులు ఉత్సాహం కనబరుస్తున్నారు. ఎంత చిన్న శుభకార్యమైన సరే ఇదివరకటి రోజుల్లో ఆడపిల్లలు తమ పెరట్లోని గోరింటాకులు కోసి చక్కగా మెత్తగా వెన్న రుబ్బుకుని పెట్టుకుని ఎర్రగా పండిన చేతులను..చేతికే అందాన్ని తెచ్చిపెట్టిన గోరింటాకును చూసి మురిసిపోయేవారు. ప్రస్తుతం గోరింటాకు డిజైన్లలో నగర ప్రాంతాలలో వినూత్న మార్పులు రావడంతో గ్రామీణ యువతులు సైతం అదేబాటలో నడవడానికి ఉత్సాహం చూపుతున్నారు. డిజైన్లలో అరబిక్, మార్వాడి, పూల్, పత్తి, దుల్హన్, మోర్(నెమలి) లాంటి డిజైన్లు ప్రస్తుతం మార్కెట్‌లో అగ్రగామిలుగా ఉన్నాయి. సాధారణ సమయాల్లో చేతి వేళ్లకు, పెళ్ళిళ్ల సమయాల్లో కాళ్లకు గోరింటాకు పెట్టుకునే యువతులు నూతన డిజైన్లు రావడంతో అన్ని సీజన్లలో అరచేతికి అందాన్ని తెచ్చే సిందూరానికే ప్రాధాన్యతనిస్తున్నారు.



నేర్చుకునేందుకు యువతుల ఉత్సాహం

బ్యూటీషియన్ శిక్షణ పొందేందుకు యువతులు ఉత్సాహం చూపుతున్నారు. తాను చదువుకునే రోజుల్లో బ్యూటీషియన్ కోర్సులో శిక్షణ పొందాను. భర్తపై ఆధారపడకుండా స్వంతంగా ఆర్థిక పరిస్థితి మెరుగు పరుచుకునే స్థాయికి వచ్చా. నా దగ్గరకు వచ్చిన వారికి శిక్షణ ఇచ్చి ప్రోత్సహిస్తున్నా.



– రాగ జ్యోతి, మునీరాబాద్

అన్ని డిజైన్లకు మంచి డిమాండ్

మొదట్లో మేడ్చల్‌లో నూతన గోరింటాకు డిజైన్లకు పెద్దగా క్రేజ్ ఉండేది కాదు. దీంతో భర్త సహాయంతో మేడ్చల్ మార్కెట్‌లో గిఫ్ట్ గ్యాలరీ దుకాణం ఏర్పాటు చేసి వచ్చే మహిళలకు గోరింటాకులో నూతన డిజైన్లను వివరించేదాన్ని. ప్రస్తుతం మహిళలు నూతన డిజైన్లు కావాలంటూ వస్తున్నారు. గోరింటాకు డిజైన్లతో నిరుద్యోగ యువతులు సులువుగా ఉపాధి పొందవచ్చు.



– సంధ్యా, డిజైనర్, మేడ్చల్

న్యూస్ బాక్స్

నేడు 104 వైద్యసేవలు

ఘట్‌కేసర్‌టౌన్: ఘట్‌కేసర్ క్లస్టర్ కీసర మండలంలోని రాంపల్లి, కరీంగూడ, ఆర్‌ఎల్‌నగర్‌లో బుధవారం 104 వైద్యసేవలు అందించనున్నట్లు జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి నారాయణ్‌రావ్ తెలిపారు. వైద్య పరీక్షలతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేస్తామన్నారు.

విద్యార్థులకు క్రీడాసామగ్రి అందజేత



క్రీడా సామగ్రి అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే కేఎల్‌ఆర్

మేడ్చల్: మేడ్చల్‌లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి రూ.20 వేల విలువ గల క్రీడా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు తాను ఎల్లప్పుడు అండగా ఉంటానన్నారు. కార్యక్రమంలో పీడీ శంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బిల్‌కలెక్టర్లపై చర్యలు తీసుకోవాలని వినతి

ఘట్‌కేసర్‌టౌన్: ఘట్‌కేసర్ పంచాయతీలో పన్నుల పెంపుపై అసత్య ప్రచారం చేస్తున్న బిల్‌కలెక్టర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సర్పంచ్ యాదగిరియాదవ్ కలెక్టర్‌కు మంగళవారం ఫిర్యాదు చేశారు. గ్రామంలో సర్పంచ్ పన్నుల పెంపు చేశారని విషపు ప్రచారం చేస్తున్నారని లేఖలో పేర్కొన్నారు.

అక్రమ జన్మదిన పత్రాల జారీపై...

అక్రమంగా జన్మదిన ధ్రువీకరణ పత్రాలను జారీచేస్తున్న ఘట్‌కేసర్ కార్యదర్శి, సహకరిస్తున్న బిల్ కలెక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సర్పంచ్ యాదగిరియాదవ్ కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.

కార్యదర్శులతో ఎంపీడీఓ సమావేశం

ఘట్‌కేసర్‌టౌన్: ఘట్‌కేసర్ ఎంపీడీఓగా నూతనంగా బాధ్యతలను స్వీకరించిన అరుణారెడ్డి మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ విధులో నిర్లక్ష్యం చేయకూడదని, ప్రజలను భాగస్వామ్యం చేయాలన్నారు. ప్రభుత్వ పనుల నిర్వాహణలో పాలు పంచుకోవాలని కార్యదర్శులకు సూచించారు. సమావేశంలో మండల విస్తరణ అధికారిని సునంద, కార్యదర్శులు ఉన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీఓ అరుణారెడ్డి

ఆనవాయితీ ప్రకారమే గట్టుమైసమ్మ జాతర

ఘట్‌కేసర్ టౌన్: అనాదిగా వస్తున్న ఆనవాయితీ ప్రకారమే గట్టుమైసమ్మ జాతర సంక్రాంతి పండుగ తర్వాత వచ్చే మొదటి ఆదివారం రోజున నిర్వహిస్తామని తహసీల్దార్ రాజేశ్వర్‌రెడ్డి, దేవాదాయ శాఖ అధికారిని భాగ్యలక్ష్మి, సీఐ ప్రకాష్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో యాదవ సంఘం సభ్యులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ 543/8 సర్వేనంబర్‌లో ఉన్న అమ్మవారి ఆలయం ప్రభుత్వ భూమిలో లేదని, ముమ్మాటికి అది పట్టా భూమేనన్నారు. జాతర నగదు లావాదేవీలన్ని అమ్మవారి బ్యాంకు ఖాతాద్వారానే జరుగుతాయని, చందాలు వసూలు చేసిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆలయం ఆవరణలో శాశ్వత నిర్మాణాలు చేపట్టే అధికారం ఎవరికీ లేదని, అభివృద్ధి పనులన్నీ అమ్మవారి పేరుమీదనే జరుగుతుందన్నారు. జాతరకు సహకరిస్తామని యాదవులు ఈ సందర్భంగా అధికారులకు హామీ ఇచ్చారు. సమావేశంలో సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్, చిత్తారి, రాజబోయిన యాదగిరియాదవ్, సత్యనారాయణ, పొన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ రాజేశ్వర్‌రెడ్డి, ఈఓ భాగ్యలక్ష్మి

సమస్యలపై గళమెత్తిన ప్రజలు


రాంపల్లి గ్రామసభ


చీర్యాల గ్రామసభ


అహ్మద్‌గూడ గ్రామసభ

కీసర: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మంగళవారం నిర్వహించిన గ్రామసభల్లో ప్రజలు గళమెత్తారు. మండలంలోని చీర్యాల, రాంపల్లి, అహ్మద్‌గూడ గ్రామాల్లో ఆయా గ్రామాల పంచాయతీ పాలకులు, అధికారులు గ్రామసభలను నిర్వహించారు. చీర్యాల గ్రామంలో సర్పంచ్ లావణ్య అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభల్లో గ్రామస్తులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామానికి చెంతనే ఉన్న జవహర్ నగర్ చెత్త డంపింగ్‌యార్డు వల్ల కలుగుతున్న ఇబ్బందులను సభ దృష్టికి తీసుకువచ్చారు. డంపింగ్‌యార్డును ఎత్తివేసే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామసభలో తీర్మాణించారు. అహ్మద్‌గూడ గ్రామంలో జరిగిన గ్రామసభలో గ్రామంలో ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి పనులు, చేపట్టాల్సిన పనులపై చర్చించారు. ఆర్‌జీకే కాలనీలో 15 లక్షల వ్యయంతో మురికికాలువ నిర్మాణ పనులు చేపట్టామని సర్పంచ్ నానునాయక్ తెలిపారు. ఇక ఎంపీటీసీ కోటా కింద 6 లక్షలు, జెడ్పీటీసీ కోటా కింద 5 లక్షల నిధులు మంజూరయ్యాయని అధికారులు సభలో తెలిపారు. రాంపల్లి గ్రామంలో సర్పంచ్ మునిగంటి జ్యోతి అధ్యక్షతన జరిగిన గ్రామసభకు గ్రామస్తుల నుండి స్పందన కరువైంది. గ్రామసభలో చర్చించిన అంశాలను అమలు చేయడంలో అధికారులు పూర్తి విఫలమవుతున్నారన్న కారణంగా గ్రామస్తులు హజరుకాలేదు. గ్రామంలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలపై ఉపసర్పంచ్ మహిపాల్‌రెడ్డి సభ దృష్టికి తీసుకువచ్చారు. అక్రమ నిర్మాణాలను వెంటనే నిలుపుదల చేయాలని గ్రామకార్యదర్శికి విన్నవించారు. అనంతరం గ్రామంలో వివిధ సమస్యలపై చర్చించారు. సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు సర్పంచ్ జ్యోతి తెలిపారు. ఎంపీటీసీలు శ్రీనివాస్‌గౌడ్, వనితారెడ్డి, సత్తిరెడ్డి, ఆయా గ్రామాల కార్యదర్శులు, రెవెన్యూ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వరి పంటను చలి నుంచి కాపాడుకోవాలి


అవగాహన కల్పిస్తున్న రమేష్

శామీర్‌పేట్: వరి పంటను చలి నుంచి కాపాడుకోవాలని శామీర్‌పేట మండల వ్యవసాయ అధికారి రమేష్ అన్నారు. శామీర్‌పేట మండల రైతులు వరి నాటు పనులు మొదలు పెట్టినందుకు గాను రైతులకు అవగాహన కల్పించారు. చలి తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల రాత్రి సమయాల్లో తుకంపై ఎండు గడ్డి కప్పి కాపాడుకోవాలని, దోమ పోటు రాకుండా ముందు జాగ్రతలు తీసుకోవాలని రైతులకు సూచించారు. వరి నాటు వేసిన 25 రోజుల్లో కలుపు తీయాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ శ్రీలేఖ, రైతులు పాల్గొన్నారు.

గ్రామాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తా


సమావేశంలో పాల్గొన్న సర్పంచ్ తదితరులు

ఘట్‌కేసర్: గ్రామాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తానని కొండాపూర్ సర్పంచ్ ఉట్కూరి శ్రీహరి అన్నారు. కొండాపూర్‌లో మంగళవారం నిర్వహించిన గ్రామపంచాయతీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో అవసరమైన చోట సీసీరోడ్లు నిర్మించనున్నట్లు వివరించారు. గ్రామంలో ఉన్న నీటి ట్యాంకులకు మరమ్మతులు చేసి పెయింటింగ్ వేయనున్నట్లు వివరించారు. గతంలో చేసిన తీర్మాణాలకు చెందిన పనులను వేగవంతం చేయనున్నట్లు వివరించారు. గ్రామకార్యదర్శి నరసింహారావు, ఉపసర్పంచ్ మశ్చేందర్‌రెడ్డి, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



శామీర్‌పేట్: రైతుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలకు రైతులు రుణపడి ఉంటారని మేడ్చల్ జిల్లా రైతు సమన్వయ కమిటీ సభ్యులు కమటం క్రిష్ణారెడ్డి, శామీర్‌పేట మండల టీఆర్‌ఎస్‌పార్టీ అధ్యక్షులు అనిల్ రెడ్డి అన్నారు. నూతన సంవత్సరంలో 24 గంటల నిరంతర వ్యవసాయ విద్యుత్ అందిస్తున్నందుకు గాను మంగళవారం జగన్‌గూడ గ్రామంలో అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ నాగరాజు గుప్త, రైతులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామకంఠ సమస్యపై రగడ

- రీ సర్వే చేయాలని డిమాండ్
- గ్రామసభలో 'సాక్షి'కథనంపై ప్రత్యేక చర్చ


జవహర్‌నగర్ గ్రామసభలో పాల్గొన్న ప్రజలు


జవహర్‌నగర్: జవహర్‌నగర్ గ్రామకంఠ విషయంలో రెవెన్యూ అధికారుల యజమాయిషిని తగ్గించాలని పాలవర్గ సభ్యులు డిమాండ్ చేశారు. మంగళవారం జవహర్ నగర్ సర్పంచ్ లీడర్ మల్లేష్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి మల్లారెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలను సభ ముందుంచారు. ఈ సందర్భంగా పీడీఎం జంటనగరాల అధ్యక్షుడు చంద్రమౌళి, సీపీఐ జిల్లా నాయకుడు రొయ్యల క్రిష్ణమూర్తిలు మాట్లాడుతూ గత నెల 19న సాక్షిలో ప్రచూరితమైన 'పేదలకో న్యాయం.. పెద్దలకో న్యాయం'కథనంపై ప్రత్యేక చర్చను లేవదీశారు. గతంలో నిర్వహించిన సర్వేలో అవకతవకలు జరిగాయని అంతేకాకుండా రెడ్‌మార్క్‌లు పెట్టి పేదలను భయబ్రాంతులకు గురిచేయడంపై మండిపడ్డారు. 1998లో జవహర్‌నగర్‌ను 334 ఎకరాల గ్రామకంఠంగా గుర్తిస్తే దానిని కుదించి ప్రస్తుతం 318 ఎకరాలను మాత్రమే గ్రామకంఠంగా ఏర్పాటు చేశారన్నారు. మిగిలిన 600 ఎకరాలలో జీవిస్తున్న ప్రజల పరిస్థితుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. పనికిరాని యూజర్‌టాక్స్‌లు ఇస్తూ అధికడబ్బులు వసూలు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు వారి ఇండ్లముందే సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు వేసుకోవడాన్ని విమర్శించారు. ఎంపీటీసీ సతీష్ మాట్లాడుతూ ప్రధాన రహదారిపై మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం రెవిన్యూ అధికారులు ఏర్పాటు చేసిన రెడ్‌మార్క్‌ను గ్రామపంచాయతీకి అప్పగించడంతో పాటు పలుఅంశాలపై పాలకవర్గ సభ్యులు తీర్మాణాలు చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఓ వెంకటేష్, ఉపసర్పంచ్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, ఎంపీటీసీలు రంగుల సతీష్, తోటపల్లి శంకర్, కటికల శ్యామల, బొబ్బిలి మంజుల, కారింగుల శోభ, బోరెడ్డి రాధ, యాదమ్మయాదవ్, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

అండర్‌పాస్ వద్ద రోడ్డు కోసం సర్వే


స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ఘట్‌కేసర్: మండలంలోని అవుశాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న రైల్వే అండర్‌పాస్ వద్ద వాహనాలు రాకపోకలు సాగించడానికి దారికోసం మంగళవారం సర్వే నిర్వహించారు. అండర్‌పాస్ బ్రిడ్జి పూర్తయిన వాహనాలు వెళ్లడానికి దారి లేకపోవడంతో ఆ మార్గంలో రాకపోకలు సాగడం లేదు. దీంతో గ్రామస్తులు, పలువురు ప్రజా ప్రతినిధులు స్థానిక తహసీల్దార్ పీ రాజేశ్వర్‌రెడ్డిని సర్వేచేయించి దారిని ఏర్పాటు చేయవలసిందిగా కోరడంతో సర్వే నిర్వహించారు. వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా దారిని ఏర్పాటుచేస్తామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పెద్ధొల్ల రమేష్, ఉపసర్పంచ్ ఏనుగుసుదర్శన్‌రెడ్డి, ఎంపీటీసీ కొట్టి గోపాల్‌రెడ్డి, సర్వేయర్ శ్రీనివాస్, వీఆర్‌ఓ గంగధర్ తదితరులు పాల్గొన్నారు.

కీసర తహసీల్దార్‌గా సురేందర్


బాధ్యతలు చేపట్టిన సురేందర్

కీసర: కీసర తహసీల్దార్‌గా సురేందర్ మంగళవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఆయన కలెక్టరేట్‌లోని ఈ సెక్షన్‌లో పనిచేసి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన వెంకట ఉపేందర్‌రెడ్డి ప్రమోషన్‌పై డిప్యూటి కలెక్టర్‌గా వెళ్లారు.

ఎస్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

ఘట్‌కేసర్‌టౌన్: రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్‌టీయూ)–2018 క్యాలెండర్‌ను ఘట్‌కేసర్ మండల ఎంపీపీ బండారు శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ మంద సంజీవరెడ్డి ఆవిష్కరించారు. ఈ మేరకు మంగళవారం ఎస్‌టీయూ సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలను మెరుగుపర్చాల్సిన బాధ్యత ఉపాధ్యాయులేదనన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బి.వెంకటేశ్వర్లు, ఘట్‌కేసర్,మేడిపల్లి ఎస్‌టీయూ అధ్యక్షులు ఆర్.శ్రీరాములు,ఆర్.నాగార్జునగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పార్కుల అభివృద్ధికి కృషి



కీసర: నాగారం గ్రామంలో పార్కు ల అభివృద్ధికి కృషి చేయనున్నట్లు సర్పంచ్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. గ్రామంలోని ఎస్వీనగర్ కాలనీలో పార్కు స్థలం కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని వివిధ లే ఔట్లలో గల పార్కు స్థలాలను గుర్తించి వాటిని పరిరక్షించి కాలనీవాసులకు ఉపయోగకరంగా ఉండే విధంగా అభివృద్ధి పరచనున్నట్లు తెలిపారు. కాగా ఎస్వీనగర్ పార్కులోని ఆట వస్తువులకు, సామాగ్రికి 40 వేల ఆర్థికసాయాన్ని అందజేసిన స్థానిక వార్డు సభ్యుడు గూడూరు ఆంజనేయులుగౌడ్‌ను ఆయన అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి


శ్రీనివాస్ (ఫైల్)

జవహర్‌నగర్: రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న ఓ వ్యక్తిని గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌పరిధిలోని అంబేద్కర్‌నగర్ ప్రధాన రహదారిలో మంగళవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. ఎస్‌ఐ నాగరాజు, బాధితుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం చిన్నవడిశాల గ్రామానికి చెందిన కన్నెబోయిన శ్రీనివాస్(36) జవహర్‌నగర్‌లోని మల్లికార్జుననగర్‌లో జీవిస్తున్నారు. ప్రతిరోజు మాదిరిగానే తెల్లవారుజామున 5.30 నిమిషాల సమయంలో బస్సు ఎక్కడానికి కేఎన్ ఆర్‌కాలనీ వద్దకు నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్‌ఐ నాగరాజు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ప్రధాన రహదారిలో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు.

హైదరాబాద్ | బుధవారం | జనవరి | 3 | 2018 సాక్షి

సర్దుకు పోదాం..

- ఆడంబరాలా .. కాస్త ఆలోచించండి
- నిరుపేదల అనుత్పాదక వ్యయం తగ్గించేలా జీహెచ్‌ఎంసీ కార్యాచరణ
- 4.5 లక్షల సెల్ఫ్‌హెల్ప్ మహిళలకు ప్రత్యేక అవగాహన
- తాహతుకు మించి ఖర్చులొద్దు.. పొదుపు దిశగా కదలాలని పిలుపు
- జీహెచ్‌ఎంసీ 2018 లక్ష్యాలు



సాక్షి, సిటీబ్యూరో: కాటేదాన్‌లోని ఓ పరిశ్రమలో పనిచేస్తున్న మల్లేష్‌కు రూ.14వేల జీతం. మూడేళ్ల క్రితం ఒక్కడే. మిత్రునితో కలిసి అద్దెగదిలో ఉండేవాడు. తన వంతుగా నెలకు రెండు వేలు అద్దె చెల్లించేవాడు. వారం వారం జల్సాలు చేసుకున్నా, సినిమాలు చూసినా వచ్చిన జీతం సరిపోయేది. బతుకు హాయిగా ఉండేది. రెండేళ్ల క్రితం అతడికి పెళ్లయింది. వేరే గది అద్దెకు తీసుకున్నాడు. అద్దె నాలుగువేలు పోను మిగిలేది పదివేలు. మనుషులిద్దరయ్యారు. జీతం మరో వేయి పెరిగింది. కానీ ఖర్చులు పెరిగాయి. ఏడాది క్రితం కొడుకు పుట్టడంతో భారీగా బారసాల చేశాడు. ఇందుకు రూ. 25 వేలు ఖర్చయింది. అందుకోసం రూ. 5 వడ్డీ చొప్పున అప్పు తెచ్చాడు. అది తీరలేదు. తర్వాత బోనాలు, దసరా పండుగలొచ్చాయి. వాటికీ, డిసెంబర్ 31 పార్టీకి, ఇతరత్రా ఫంక్షన్లకు వెరసి అందినచోటల్లా అప్పులు తేవడంతో అప్పు లక్షకు చేరింది. నెలనెలా చెల్లించాల్సిన వడ్డీయే రూ. 5వేలు. వడ్డీ, అద్దెలకే జీతం పోతుండటంతో మళ్లీ అప్పులు పెరిగాయి.ఇక అప్పులిచ్చేవాళ్లు లేరు. ఈ పరిస్థితుల్లో ఏంచేయాలో పాలుపోక ఒక దశలో ఆత్మహత్య చేసుకోవాలనుకున్నాడు.

... ఇది ఒక్క మల్లేష్ కథ మాత్రమే కాదు. నగరంలో ఎందరో చిరుద్యోగుల జీవనం. వచ్చే సంపాదనకు, చేస్తున్న ఖర్చులకు పొంతన లేకపోవడంతో అప్పుల పాలవుతూ జీవితాన్ని నరకం చేసుకుంటున్నారు. ఇలాంటి అలవాట్లను మానుకుంటే జీవితం సాఫీగా సాగుతుందని చెప్పేందుకు జీహెచ్‌ఎంసీ సిద్ధమైంది. తప్పనిసరి ఖర్చులు ఎలాగూ ఉంటాయి. కానీ బర్త్‌డేలు, ఇతరత్రా ఫంక్షన్లను ఉన్న దాంట్లో చేసుకోవచ్చు. భారీ ఖర్చుతో బాధలు మిగుల్తాయని, ప్రజల్లో ..ముఖ్యంగా మురికివాడల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జీహెచ్‌ఎంసీ సిద్ధమైంది. కొత్త సంవత్సరంలో ఈ కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించనున్నారు. ఇందుకుగాను జీహెచ్‌ఎంసీలోని 4.5 లక్షల పొదుపు సంఘాల మహిళలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. తద్వారా వారు దుబారా ఖర్చుల్ని తగ్గించుకునేలా చేస్తారు. ఆ మేరకు వారికి తగిన ఉదాహరణల్తో వివరిస్తారు. దీన్ని 'ఫుజుల్' ఖర్చు అంటారు. అంటే ఆడంబరాలు ,అట్టహాసాలకు చేసే ఖర్చు. ఈ అనుత్పాదక ఖర్చును తగ్గించుకుంటే లేని బాధలు కొని తెచ్చుకోకుండా, ప్రశాంతంగా ఉండవచ్చు.

ఈ సంవత్సరం లక్ష్యాలు..

ఈ సంవత్సర లక్ష్యాల్లో భాగంగా లేనివారు ఆడంబరాలను తగ్గించుకునేలా తగిన అవగాహన కార్యక్రమాలతోపాటు స్వచ్ఛ కార్యక్రమాల్లో భాగంగా ఎక్కడికక్కడే కంపోస్టు ఎరువు తయారీపై అన్ని వర్గాల వారికి అవగాహన కలిఎంచనున్నారు. ఇందులో భాగంగా హోమ్ కంపోస్టు, కమ్యూనిటీ కంపోస్టు, బల్క్ కంపోస్టుపై ఆయా వర్గాలవారికి తగిన అవగాహన కల్పించి, ప్రజలందరినీ ఇందుకు సిద్ధం చేయాలనేది లక్ష్యం. కంపోస్టును కొనుగోలు చేసేందుకు ఫెర్టిలైజర్ కంపెనీలతో లింకేజీ ఏర్పాటు చేయనున్నారు. స్వచ్ఛ భారత్ మార్గదర్శకాల మేరకు వందకిలోల కంపోస్టు అమ్మినప్పుడు పది కిలోల కంపోస్టు అమ్మాలనే నిబంధన ఉందని కమిషనర్ జనార్దన్‌రెడ్డి తెలిపారు. ఇళ్లు, అపార్ట్‌మెంట్లలో, హోటళ్లు, ఫంక్షన్ హాళ్లలో కంపోస్టు తయారీపై అవగాహన కల్పించేందుకు ఎన్జీఓలు, నిరుద్యోగుల సేవలు వినియోగించుకొని, వారి పనితీరును బట్టి పారితోషికాలు చెల్లించనున్నట్లు చెప్పారు. దీంతోపాటు బ్యాంకు రుణాలు ఏనెల కానెల కచ్చితంగా చెల్లించేలా చేయడం, పిల్లలు స్కూళ్లకు గైర్హాజరు కాకుండా చూడటంపై సెల్ఫ్ హెల్ప్ మహిళలకు అవగాహన, వారి ద్వారా బస్తీల్లోని వారికి అవగాహన కల్పిస్తారు.

అవగాహన పెరగాలి



ఫుజుల్ ఖర్చులు ఆత్మహత్యలకు పురికొల్పుతాయి. వీటి వల్ల ఎన్నో దారుణాలు జరిగాయి. ఇలాంటి పరిస్థితుల్ని కొన్ని జిల్లాల్లో పనిచేసినప్పుడు నేనూ చూశాను. ఉదాహరణకు దీపావళికి పది రూపాయల పటాసులతో సరిపెట్టుకోవచ్చు. వేల రూపాయల్లో ఖర్చుచేయవచ్చు. అనవసర ఖర్చును తగ్గించుకుంటే జీవితం బాగుంటుందనేది తెలియజేసేందుకు సెల్ఫ్‌హెల్ప్ గ్రూపుల సేవలను వినియోగించుకుంటాం. సెల్ఫ్‌హెల్ప్ కుటుంబాలకు చెందిన వారే నగరంలో దాదాపు 18 లక్షల దాకా ఉన్నారు. వివిధ కళారూపాల ద్వారా, చర్చల ద్వారా కూడా దీనిపై అవగాహన కల్పిస్తాం. స్వచ్ఛ కార్యక్రమాలతో పాటు 2018లో దీన్నీ ఒక ముఖ్య కార్యక్రమంగా నిర్వహిస్తాం. దక్షిణకొరియాలో 1972లో దీనిపై తగిన అవగాహన కల్పించారు. గుజరాత్‌లోనూ సేవ అనే సంస్థ ద్వారా తగిన అవగాహన కల్పించారు. దుబారా సంప్రదాయాన్ని తగ్గించడమే లక్ష్యం. – జనార్దన్‌రెడ్డి, జీహెచ్‌ఎంసీ కమిషనర్

ఆలోచన మొదలైంది



అనవసర ఖర్చులు తగ్గించుకోవడంపై ఇప్పటికే సెల్ఫ్ హెల్ప్‌గ్రూప్ సమావేశాల సందర్భంగా వివరిస్తున్నాం. ఇంట్లో ఏవైనా ఫంక్షన్లున్నాయా.. ఉంటే ఎంత ఖర్చు చేయబోతున్నారు.. ? అనే దగ్గరనుంచి చర్చ ప్రారంభించి, తాహతుకు మించి ఖర్చు వద్దని చెబుతుండటతో ఆలోచనలో పడుతున్నారు. మార్పు కనిపిస్తోంది. ప్రస్తుతం సెల్ఫ్‌హెల్ప్ గ్రూపుల మధ్య మాత్రమే ఇవి జరుగుతున్నాయి. – వత్సలాదేవి, ప్రాజెక్ట్ ఆఫీసర్ చందానగర్

యాచకుడిని పట్టించిన వ్యక్తికి నజరానా

చంచల్‌గూడ: తెలంగాణ జైళ్ల శాఖ చేపట్టిన 'యాచక రహిత హైదరాబాద్' కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. నగరంలో సంచరిస్తున్న యాచకులను పట్టించిన వారికి రూ.500 నజరానా అందిస్తామని జైళ్ల డీజీ వినయ్‌కుమార్ సింగ్ ఇటీవల ప్రకటించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో కాచిగూడ పరిధిలోని ఓ సినిమా థియేటర్ వద్ద యాచిస్తూ కనిపించిన ఓ వృద్ధుని సమాచారాన్ని అదే ప్రాంతానికి చెందిన వేముల సాయికృష్ణ జైల్ కంట్రోల్ రూమ్‌కు చేరవేశాడు. స్పందించిన జైళ్ల శాఖ బృందం యాచకుని పట్టుకుని చంచల్‌గూడ లోని ఆనందాశ్రమానికి తరలించారు. సమాచారం అందించిన సాయికృష్ణకు డీఐజీ సైదయ్య మంగళవారం రూ. 500 నగదు అందజేశారు.

క్వారీ గుంతలో పడి యువకుడి మృతి

జీడిమెట్ల: చిన్నపాటి గొడవతో మనస్థాపానికి లోనైన యువకుడు క్వారీ గుంతలో పడి మృతి చెందిన సంఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై కృష్ణారెడ్డి కథనం ప్రకారం.. గాజులరామారం డివిజన్ కైసర్‌నగర్‌కు చెందిన రమేష్‌గుప్త కుమారుడు అరవింద్ గుప్త(17) సోమవారం రాత్రి తన తల్లి, సోదరుడితో గొడవ పడ్డాడు. అనంతరం బయటికి వెళ్లిన అతను తిరిగి రాలేదు. మంగళవారం కైసర్‌నగర్ పినాకిని క్రషర్ వద్ద క్వారీ గుంతలో అతడి మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దేశంలోనే నెంబర్ వన్‌గా సిటీ పోలీస్



ఫ్రీ ట్రైనింగ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న సీపీ వి.వి. శ్రీనివాస్‌రావు, డీసీపీ శశిధర్‌రాజు తదితరులు

సుల్తాన్‌బజార్: దేశంలో హైదరాబాద్ నగర పోలీసులకు ప్రత్యేక గుర్తింపు ఉందని సిటీ పోలీస్ కమిషనర్ వి.వి. శ్రీనివాస్‌రావు అన్నారు. ఈస్ట్‌జోన్ పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం కోఠిలోని ఉస్మానియా వైద్య కళాశాల ఆడిటోరియంలో ఫ్రీ రిక్రూట్ ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నగర పోలీస్ కమిషనర్ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ... పోలీసు ఉద్యోగంలో సమాజానికి మంచి చేస్తున్నామని, తద్వారా ఎంతో సంతృప్తి ఉందన్నారు. ఈ వృత్తిని ఎంచుకునేవారికి ఓపిక ఉండాలని అభ్యర్థులకు సూచించారు. ఖాకీ యూనిఫామ్ వేసుకోవడం ఎంతో గర్వంగా భావిస్తూ ఉద్యోగంలోకి అడుగు పెట్టాలన్నారు. ఇందులో సమాజానికి ఎక్కువ సమయం కేటాయిస్తూ కుటుంబానికి తక్కువ సమయం కేటాయించాల్సి ఉంటుందని గుర్తుంచుకోవాలన్నారు. పోలీసు ఉద్యోగంపై అపోహలను తొలిగించేందుకే ఫ్రీ రిక్రూట్ ట్రైనింగ్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈస్ట్‌జోన్ పరిధిలో 1323 మంది అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోగా, వారికి భాగ్యకిరణ్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఫ్రీ ట్రైనింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. గతంలో మంగళ్‌హాట్ పోలీసుస్టేషన్ పరిధిలో ఈ కార్యక్రమం నిర్వహించామని అక్కడి నుంచి 250 మంది వరకు పోలీసు రిక్రూట్‌మెంట్‌లో సెలెక్టైనట్లు సీపీ వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే పోలీసు నియామకాలలో కానిస్టేబుల్ స్థాయి నుంచి డీఎస్పీ స్థాయి వరకు నియామకాలు ఉంటాయని, వాటిలో సివిల్, ఎఆర్ పోలీసు రిక్రూట్‌మెంట్లు ఉన్నట్లు తెలిపారు. ట్రైనింగ్‌లో ఇన్‌డోర్, ఔట్‌డోర్ శిక్షణ ఉంటుందని, ఇందుకు కోఠిలోని టీఎస్ ఆర్టీసీ క్లాస్‌రూమ్‌లను కేటాయించినట్లు తెలిపారు. అలాగే మహిళా అభ్యర్థులకు సివిల్‌లో 30 శాతం, ఎఆర్ 10 శాతం రిజర్వేషన్లు కల్పించామని, వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెలుగు రాష్ట్రాల్లో కేంద్రం కన్నా అత్యధికంగా జీతాలు ఇస్తున్నారన్నారు. రాష్ట్రంలో 40శాతం పోలీసు ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. ఫ్రీ ట్రైనింగ్‌ను యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఈస్ట్‌జోన్ డీసీపీ సి. శశిధర్‌రాజు. అదనపు డీసీపీ గోవింద్‌రాజు, సుల్తాన్‌బజార్ ఏసీపీ చక్రవర్తి, కాచిగూడ ఏసీపీ నర్సయ్య, మలక్‌పేట్ ఏసీపీ శివభాస్కర్, సుల్తాన్‌బజార్ ఇన్‌స్పెక్టర్ శివశంకర్‌రావు, భాగ్యకిరణ్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ భాగ్యకిరణ్‌తోపాటు సుల్తాన్‌బజార్, అఫ్జల్‌గంజ్, కాచిగూడ, మలక్‌పేట్, చాదర్‌ఘట్, నల్లకుంట పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌ఐలతో పాటు వందలాది మంది అభ్యర్థులు పాల్గొన్నారు.

ట్రేల మాటున గుట్కా రవాణా

- కర్ణాటకలోని కోలార్ కేంద్రంగా దందా
- 230 ప్యాకెట్ల గుట్కాలు, డీసీఎం స్వాధీనం
- సరుకు విలువ రూ. 1.3 కోట్లు
- ఇద్దరు నిందితుల రిమాండ్



వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ పద్మజ

శంషాబాద్: కర్ణాటక రాష్ట్రంలోని కోలార్ కేంద్రంగా గోదావరిఖనికి గుట్కా అక్రమ రవాణాను ఎస్‌ఓటీ, శంషాబాద్ పోలీసులు సంయుక్తంగా బట్టబయలు చేశారు. మంగళవారం ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్‌లో శంషాబాద్ డీసీపీ పద్మజ వివరాలు వెల్లడించారు. అనంతపురం జిల్లా గోరంట్ల గ్రామానికి చెందిన వడ్డెర గంగాద్రి, అదే జిల్లా పూలకుంట గ్రామానికి చెందిన నర్సింహారెడ్డి వద్ద డీసీఎం డ్రైవర్‌గా, పుట్టపర్తికి చెందిన వడ్డెర నాగరాజు క్లీనర్‌గా పనిచేస్తున్నారు. గత డిసెంబరు 30న వారు అనంతపురం నుంచి టమాటా లోడ్‌తో కోలార్ వెళ్లారు. అక్కడ లోడు దింపిన తర్వాత నర్సింహ్మారెడ్డి వద్ద సూపర్‌వైజర్లుగా పనిచేస్తున్న పూర్ణ, సుధాకర్ అనే వ్యక్తులు డ్రైవర్ గంగాద్రికి ఫోన్ చేసి డీసీఎంను వేరే వ్యక్తులకు అప్పగించాల్సిందిగా సూచించాడు. వాహనం తీసుకెళ్లిన వ్యక్తులు రెండు గంటల తర్వాత డీసీఎంలో 230 సంచుల గుట్కా ప్యాకెట్లను ఉంచి వాటికి అడ్డంగా కూరగాయల ట్రేలను అమర్చి తిరిగి డ్రైవర్, క్లీనర్‌కు అప్పగించారు. సరుకును గోదావరిఖని కల్యాణినగర్‌లోని సాయి కిరాణా జనరల్ స్టోర్ యజమాని నాగరాజుకు అందజేయాలని సూచించారు. దీనిపై విశ్వసనీయ సమాచారం అందడంతో శంషాబాద్ పోలీసులు, ఎస్‌ఓటీ పోలీసులు తొండుపల్లి వద్ద వాహనాల తనిఖీలు చేపట్టుగా జనవరి 1న ఉదయం వాహనాన్ని స్వాధీనం చేసుకుని డ్రైవర్, క్లీనర్‌ను అదుపులోకి తీసుకున్నారు. అందులో ఉన్న గుట్కా ప్యాకెట్లను సీజ్ చేశారు. డ్రైవర్ గంగాద్రీపై గతంలోనూ అద్దంకిలో గుట్కా అక్రమ రవాణా కేసు నమోదై ఉన్నట్లు తెలిపారు. 3.2 టన్నుల గుట్కా విలువ సుమారు రూ. 1.30 కోట్లు ఉండవచ్చునని అంచనా వేస్తున్నారు. గుట్కా అక్రమ రవాణాలో పాత్రధారులైన వాహన యజమాని నర్సింహ్మారెడ్డి, సూపర్‌వైజర్లు పూర్ణ, సుధాకర్, కరీంనగర్ జిల్లా వాసి నాగరాజుపై కూడా కేసు నమోదు చేసినట్లు డీసీపీ తెలిపారు. డీసీఎం డ్రైవర్ గంగాద్రీ, క్లీనర్ నాగరాజులను రిమాండు తరలించారు. ఎస్‌ఓటీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌ఐలు ఎస్‌కె లాల్‌మదార్, ప్రవీణ్‌రెడ్డి, శంషాబాద్ ఏసీపీ అశోక్‌కుమార్, శంషాబాద్ సీఐ కృష్ణప్రసాద్, ఎస్ఐ అహ్మద్‌పాషాను డీసీపీ అభినందించారు.



స్వాధీనం చేసుకున్న గుట్కా ప్యాకెట్లు, డీసీఎం

విద్యుత్ కార్యాలయం ఎదుట నిరుద్యోగుల నిరసన

పంజగుట్ట: పాత సిలబస్ ప్రకారమే విద్యుత్ సంస్థల్లో నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ పలువురు నిరుద్యోగులు మంగళవారం ఖైరతాబాద్‌లోని విద్యుత్ సౌధ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్, శ్రావణ్, శ్రీధర్, శివ కృష్ణ మాట్లాడుతూ .. విద్యుత్‌సంస్థలో ఏఈ నియామకాలకోసం గత మూడేళ్లుగా 2015 సిలబస్ ప్రకారం సిద్ధమౌతుండగా నియామకాలు చేపట్టే సమయంలో సిలబస్‌ను పూర్తిగా మార్చడంతో తాము తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందన్నారు. ఏఈ పోస్టులకు సంబంధంలేని మూడు కొత్త కోర్సులు కలపడంతో అతిముఖ్యమైన కాన్సెప్ట్స్ తొలగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్థ లోనికి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం విద్యుత్ ఉన్నతాధికారులకు వినతిపత్రం అందజేశారు.

పక్క తడుపుతోందని..

- కన్న కూతురిపై తండ్రి దాష్టీకం
- అట్లకాడతో వాతలు పెట్టిన వైనం



వైష్ణవి, వాతలు తేలిన దృశ్యం

అడ్డగుట్ట: పక్క తడుపుతుందని ఓ చిన్నారికి కన్నతండ్రే విచక్షణారహితంగా అట్లకాడతో వాతలు పెట్టిన సంఘటన తుకారాం గేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్ఐ గణేష్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి....అడ్డగుట ఏ సెక్షన్ ప్రాంతానికి చెందిన రాజు కారు డ్రైవర్‌గా పని చేసేవాడు. ఇతనికి ముగ్గురు పిల్లలు. పెద్ద కుమార్తె వైష్ణవి(8) స్థానిక ప్రైవేట్ స్కూల్‌లో రెండో తరగతి చదువుతోంది. డిసెంబర్ 31న రాత్రి మద్యం సేవించి ఇంటికి వచ్చిన రాజు నిద్రకు ఉపక్రమించగా కూతురు వైష్ణవి పక్కలో మూత్రం చేసిందని కొట్టాడు. అక్కడితో ఆగకుండా సరాతం(అట్లకర్ర)తో ఒంటిపై వాతలు పెట్టాడు. దీంతో ఆమె కాళ్లు, వీపుపై తీవ్రగా గాయాలయ్యాయి. దీనిపై సమాచారం అందుకున్న బాలల హక్కుల సంఘం ప్రతినిధులు నార్త్‌జోన్ డీసీపీ దృష్టికి తీసుకెళ్లగా, అతడిని వెంటనే అరెస్ట్ చేయాలని డీసీపీ తుకారాంగేట్ పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. పోలీసులు నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శుభాకాంక్షలు



కలెక్టర్ యోగితారాణాకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు

నాడు తప్పని చెప్పి..

- వైరల్‌గా మారిన ప్రదీప్ వీడియో!
- గతంలో డ్రంకన్ డ్రైవింగ్‌కు వ్యతిరేకంగా ప్రచారం
- ఆదివారం రాత్రి అదే తప్పు చేస్తూ చిక్కిన వైనం



ప్రదీప్ కారుపై నిషేధిత బ్లాక్ ఫిల్మ్

బంజారాహిల్స్: 'మద్యం తాగి వాహనాలు నడపకండి... అలా చేస్తే జరిగే ప్రమాదాలు ఇతరుల జీవితాలకూ నష్టం కలిగిస్తాయంటూ' యాంకర్ ప్రదీప్ వ్యాఖ్యానిస్తున్న వీడియో మంగళవారం నుంచి సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ఓ వెబ్ ఛానల్ కోసం ప్రదీప్ గతేడాది జూలైలో ఈ బైట్ ఇచ్చారు. డిసెంబర్ 31న మద్యం తాగి వాహనం నడుపుతూ వచ్చిన ప్రదీప్‌ను ఆదివారం అర్ధరాత్రి జూబ్లీహిల్స్ పోలీసులు పట్టుకున్న విషయం విదితమే. ఈ సందర్భంగా అతడి బీఎండబ్ల్యూ కారును ట్రాఫిక్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత ప్రదీప్‌ను సంప్రదించేందుకు ప్రయత్నించినా స్పందన లేదని అధికారులు చెప్తున్నారు. మరోపక్క ప్రదీప్ వినియోగించిన కారు నల్లరంగు ఫిల్మ్ ఉండటాన్నీ ట్రాఫిక్ పోలీసులు పరిగణలోకి తీసుకున్నారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఈ తరహా ఫిల్మ్‌స్ వాడకాన్ని పోలీసులు నిషేధించారు. దీనికి సంబంధించి గతంలో ప్రత్యేక డ్రైవ్స్ సైతం నిర్వహించారు. నిబంధనల ప్రకారం వాహనాల అద్దాలు వెనుక, ముందు 70 శాతం, పక్కల 50 శాతం పాదర్శకంగా ఉండాలి. ప్రదీప్ కారుకు మాత్రం అలా లేకపోవడంతో దీనికి సంబంధించి ఆయనకు రూ.వెయ్యి నుంచి రూ.2 వేల వరకు జరిమానా విధించడంతో పాటు ఆ ఫిల్మ్‌స్‌ను తొలగించేలా చేయాలని నిర్ణయించారు.

కిక్కిరిసిన టీటీఐలు...

ట్రాఫిక్ పోలీసులు నిర్వహించే ప్రత్యేక డ్రైవ్స్‌లో మద్యం తాగి డ్రైవింగ్ చేస్తూ చిక్కే మందుబాబుల నుంచి అధికారులు తక్షణం వాహనం స్వాధీనం చేసుకుంటారు. ఆపై నిర్ణీత సమయంలో కుటుంబీకులు/సంరక్షకులతో కలిసి ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్స్‌లో (టీటీఐ) జరిగే కౌన్సిలింగ్‌కు హాజరుకావాల్సి ఉంటుంది. ఇది పూర్తయిన తర్వాత మందుబాబును న్యాయస్థానంలో హాజరుపరుస్తారు. కోర్టు విధించే జరిమానా చెల్లించడం, జైలు శిక్ష విధిస్తే అది పూర్తయిన తర్వాత మాత్రమే వాహనాన్ని తిరిగి అప్పగిస్తారు. డిసెంబర్ 31 రాత్రి నుంచి జనవరి 1 తెల్లవారుజాము వరకు ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో రికార్డు స్థాయిలో 1683 మంది పట్టుబడ్డారు. ఈ సంఖ్య గతేడాది 557గా ఉంది. ఈసారి మందుబాబుల సంఖ్య అమాంతం పెరిగిపోవడంతో సోమవారం నుంచి టీటీఐలు కిక్కిరిసి పోతున్నాయి. సోమ–మంగళవారాల్లోనే ఏకంగా 800 మందికి కౌన్సిలింగ్ చేశారు. అందరికీ ఒకేసారి కౌన్సిలింగ్ చేయడం సాధ్యం కాకపోవడంతో నిర్ణీత తేదీలు కేటాయిస్తున్నారు. ఈ సమయంలో హాజరుకాలేకపోయిన వారికి మళ్లీ అవకాశం ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రదీప్‌కు సైతం కొంత సమయం ఇస్తామని, ఆ తర్వాత కౌన్సిలింగ్‌కు హాజరుకాకపోతే తదుపరి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. డిసెంబర్ 31 నాటి తనిఖీల్లో చిక్కిన వారందరికీ కౌన్సిలింగ్, కోర్టులో హాజరు తదితర అంశాలు పూర్తయ్యే వరకు వారి వాహనాలను ట్రాఫిక్ పోలీసులే తమ ఆధీనంలో ఉంచుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం అనేక ఠాణాలు, వాటి రహదారులపై ఈ తరహా వాహనాలు బారులు తీరాయి. యజమానులకు తిరిగి అప్పగించే వరకు వీటిని పరిరక్షించడం ట్రాఫిక్ పోలీసులకు తలకుమించిన భారంగా మారింది. ఈసారి తనిఖీల్లో బంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌లతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ ఖరీదైన కార్లు పట్టుబడ్డాయి. దీంతో ఠాణాల వద్ద ఉన్న వీటిని పర్యవేక్షించేందుకు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నారు.

మరింత సమర్థంగా ఫ్రెండ్లీ పోలీసింగ్



మాట్లాడుతున్న డీజీపీ మహేందర్ రెడ్డి

సాక్షి, సిటీబ్యూరో: రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని మరింత సమర్థంగా ముందుకు తీసుకెళ్లాలని రాష్ట్ర డీజీపీ మహేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ డీజీపీగా నియమితులైన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్న ఆయన మంగళవారం గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీసు కమిషనరేట్‌ను సందర్శించారు. సైబరాబాద్ పోలీసు కమిషనర్ సందీప్ శాండిల్యా, రాచకొండ పోలీసు కమిషనర్ మహేష్ భగవత్‌లతో పాటు సిబ్బందితో పోలీసింగ్‌పై చర్చించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ... గతంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందనే అభిప్రాయం ఉండేదని, అయితే ప్రభుత్వ విధానాలు, పోలీసుల పనితీరుతో ఆ అభిప్రాయం పోయిందన్నారు. తాను డీజీపీ గా నియమితులయ్యాక రాష్ట్రంలోని పలు కమిషనరేట్లను సందర్శిస్తున్నానని.. అందులో భాగంగానే సైబరాబాద్ కమిషనరేట్‌ను సందర్శించినట్లు తెలిపారు. పోలీసులు ప్రజలతో మర్యాదగా మెలగాలని, వారి అంచనాలకు అనుగుణంగా పని చేయాలన్నారు. పని విభజన కోసం మూడు కమిషనరేట్లు ఉన్నప్పటికీ. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లలో ఒకే విధమైన సేవలు, విధానాలు, ఒకే రకమైన పద్ధతులు ఉండాలన్నారు. సైబరాబాద్ పోలీసు కమిషనర్ సందీప్ శాండిల్య, రాచకొండ పోలీసు కమిషనర్ మహేశ్ భగవత్ పనితీరును ప్రశంసించారు. 2018 సంవత్సరాన్ని ఇయర్ ఆఫ్ టెక్నాలజీ, సిటిజన్ ఫ్రెండ్లీ పోలీస్ గా ప్రకటించారు. 14,000 మంది కొత్త కానిస్టేబుళ్ల నియామకానికి ప్రభుత్వానికి సిఫారసు చేశామని, ముందుగా సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ లలో 100 శాతం భర్తీ చేస్తామన్నారు. మిగితా వాటిల్లో 50 శాతం భర్తీ చేస్తామన్నారు. కార్యక్రమంలో సైబరాబాద్ సీపీ సందీప్ శాండిల్య, రాచకొండ సీపీ మహేశ్ భగవత్, సైబరాబాద్ జాయింట్ సీపీ షానవాజ్ ఖాసీం, రాచకొండ జాయింట్ సీపీ తరుణ్ జోషి, సైబరాబాద్ ట్రాఫిక్ డీసీపీ ఏఆర్ శ్రీనివాస్, మాదాపూర్ డీసీపీ విశ్వప్రసాద్, సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ జానకి షర్మిలా, బాలానగర్ డీసీపీ సాయి శేఖర్, శంషాబాద్ డీసీపీ పద్మజా, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అంకిత భావంతో పనిచేయండి



కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న కలెక్టరేట్ సిబ్బంది

సాక్షి,సిటీబ్యూరో: ప్రభుత్వ ఉద్యోగులు అంకిత భావంతో పనిచేసి అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ యోగితా రాణా అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మంగళవారం కలెక్టరేట్‌లో తనను కలసిన వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి ఎన్నో పథకాలను అమలు చేస్తోందని, వాటిని అర్హులకు చేర్చేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. మాతా శిశు సంక్షేమానికి నిర్దేశించిన కేసీఆర్ కిట్‌ను పేద మహిళలకు అందించేందుకు వీలుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచాలన్నారు. బస్తీలోని పిల్లలందరినీ అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్చాలని,. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా బోధన అందించాలని, పదవ తరగతి ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని విలువైన ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా పరిరక్షించేందుకు అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ, గెజిటెడ్ అధికారుల సంఘం క్యాలెండర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ నిఖిల, ఇన్‌చార్జి డీఆర్‌వో సరళావందనం, ఆర్డీవో చంద్రకళ, జిల్లా అధికారులు డీఎంహెచ్‌వో డాక్టర్ పద్మజా, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ హన్మంత్ నాయక్, మహిళా శిశు అభివృద్ధి శాఖాధికారి సునంద, వికలాంగుల శాఖ ఏడీ సుదర్శన్, సీపీవో రామబ్రహ్మం, సమాచార శాఖ ఏడీ రమాదేవి, డీఈఐఈ అనంతం, వయోజన విద్యాశాఖ డీడీ నాగలక్ష్మి, తహసీల్దార్లు, జిల్లా టీజీవో అధ్యక్షుడు కృష్ణాయాదవ్, జిల్లా రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు వేణుగోపాల్, యూనుస్, నాల్గోవ తరగతి రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు సదానంద్, తదితరులు పాల్గొన్నారు.

'కడియం'ను విమర్శించే అర్హత మందకృష్ణకు లేదు



మాట్లాడుతున్న యాతాకుల భాస్కర్, వంగపల్లి శ్రీనివాస్, దేవయ్య మాదిగ

ముషీరాబాద్: ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ప్రభుత్వంలో మంత్రిగా తన వంతు కృషి చేస్తున్న ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరిని విమర్శించే అర్హత మందకృష్ణ మాదిగకు లేదని టీఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు యాతాకుల భాస్కర్, వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి శ్రీనివాస్, జాతీయ అధ్యక్షులు సుంకపాక దేవయ్యలు అన్నారు. మందకృష్ణ వర్గీకరణకు అడ్డుపడుతూ స్వార్థప్రయోజనాల కోసం పాకులాడుతున్నారని ఆరోపించారు. మంగళవారం విద్యానగర్‌లోని టిఎంఆర్‌పిఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ వర్గీకరణ సాధన కోసం గత 24 ఏళ్లుగా పోరాడుతున్నా ఎందుకు సాధించలేకపోతున్నారో మాదిగ జాతికి తెలుసని, కడియం శ్రీహరి నాటినుండే ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇస్తూ వస్తున్నారని, నాడు చంద్రబాబునాయుడు, నేడు కేసీఆర్‌కు వర్గీకరణకు మద్దతుగా లేఖలు రాసిన ఘనత ఆయనదన్నారు. కడియం శ్రీహరిని ద్రోహిగా పేర్కొన్న మందకృష్ణ వెంటనే మంత్రికి, మాదిగజాతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఉద్యమం పేరుతో కోట్లు సంపాదించారని, దీనిపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. నిజమైన నాయకుడైతే తనతో పాటు అరెస్ట్ అయిన వారిని ఎందుకు బెయిల్ మీద బయటకు తీసుకురాలేదో సమాధానం చెప్పాలన్నారు. స్టేషన్ ఘనపూర్ నుండి కడియం శ్రీహరి తన కూతురుని పోటీచేయించి మాజీ మంత్రి, ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్యకు టికెట్ రాకుండా ప్రయత్నిస్తున్నారనే వ్యాఖ్యలు అర్థరహితమన్నారు. సమావేశంలో దండు సురేందర్, జన్ను కనకరాజు, శ్యాం రావు, రమేష్, అలెగ్జాండర్ తదితరులు పాల్గొన్నారు.

'సెయింట్ పీటర్స్'కు ఐఎస్ఏ అవార్డు



అవార్డును స్వీకరిస్తున్న అరుణా రెడ్డి, ప్రతినిధులు

కంటోన్మెంట్: బోయిన్‌పల్లిలోని సెయింట్ పీటర్స్ హైస్కూల్‌కు ప్రతిష్టాత్మక బ్రిటీష్ కౌన్సిల్, యూకే అందించే 'ఇంటర్నేషనల్ స్కూల్ అవార్డు'దక్కింది. ఈ మేరకు బ్రిటీష్ కౌన్సిల్ డైరెక్టర్ మే–కీ–బార్కర్ చేతుల మీదుగా సెయింట్ పీటర్స్ విద్యా సంస్థల డైరెక్టర్ టి.అరుణ రెడ్డి అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ టీ. ఏ.రెడ్డి మాట్లాడుతూ విద్యా ప్రణాళికలో అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రత్యేక విద్యా ప్రాజెక్టులను అమలు చేస్తున్నామన్నారు.

చీర్స్.. ఫ్రెషర్స్





బర్కత్‌పురాలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైనింగ్ (నిఫ్ట్) ఫ్రెషర్స్ డే వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. విద్యార్థినులు ఆటాపాటలతో సందడి చేశారు. డ్యాన్స్‌లతో అదరగొట్టారు. డైరెక్టర్ ఎల్.విశాలక్ష్మి, యాంకర్ ప్రదీప్తి తదితరులు పాల్గొన్నారు. – కాచిగూడ

సిల్క్ షో



గ్రామీణ హస్తకళా వికాస్ సమితి ఆధ్వర్యంలో నూతన సంవత్సరం, సంక్రాంతిని పురస్కరించుకొని శ్రీనగర్ కాలనీలోని శ్రీ సత్యసాయి నిగమాగమమ్‌లో సిల్క్ ఎక్స్‌పో ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనలో డిజైనరీ చీరలు, సూట్స్, డ్రెస్ మెటీరియల్స్ అందుబాటులో ఉన్నాయి. ఈనెల 6 వరకు ఉదయం 10గంటల నుంచి రాత్రి 8గంటల వరకు ఎగ్జిబిషన్ కొనసాగుతుంది. ప్రవేశం ఉచితం.
– సాక్షి, సిటీబ్యూరో



తమిళనాడు మాజీ గవర్నర్ రోశయ్య చేతులమీదుగా డాక్టరేట్ అందుకుంటున్న రాధ

సేవే జీవితం

'సేవకే నా జీవితం అంకితం. అనాథలు, అభాగ్యులు, పేదలను ఆదుకోవడమే నా లక్ష్యం' అని చెప్పారు సినీ నటి రాధా కె.ప్రశాంతి. ఆమె చేసిన సేవలకు గుర్తింపుగా యూనివర్సల్ థియోలాజికల్ ఓపెన్ యూనివర్సిటీ (యూఎస్‌ఏ) ఇటీవల డాక్టరేట్ అందజేసింది. ఈ సందర్భంగా ఆమె 'సాక్షి'తో పంచుకున్న విశేషాలు ఆమె మాటల్లోనే...
– సాక్షి, సిటీబ్యూరో

నా బాల్యమంతా ఒడిశాలో గడిచినా జీవితమంతా హైదరాబాద్‌తో ముడివేసుకుంది. నగరానికి వచ్చి చలనచిత్ర పరిశ్రమలో అడుగుపెట్టాను. ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్నాను. వందకు పైగా సినిమాల్లో నటించాను. కుటుంబ బాధ్యతలు స్వీకరించాక గ్యాప్ తీసుకున్నాను. ఇప్పుడు సామాజికవేత్తగా సమాజానికి నావంతు సహాయం చేస్తున్నాను. నా జీవితాన్ని సేవకే వెచ్చిస్తాను. పేదలు, అభాగ్యులను ఆదుకుంటాను. ఇంకా ఎంతో సేవ చేయాలనే సంకల్పంతో ఉన్నాను. నా సేవలకు గుర్తింపుగా యూనివర్సల్ థియోలాజికల్ ఓపెన్ యూనివర్సిటీ (అమెరికా) డాక్టరేట్ ఇచ్చింది. ఇది నా బాధ్యతను మరింత పెంచింది. 2014లో కేంద్రప్రభుత్వం స్త్రీశక్తి పురస్కారం అందజేసింది.

మళ్లీ వస్తా...

మంచి పాత్రలు దొరికితే సినిమాల్లో నటిస్తాను. ప్రస్తుతం ఒక టీవీ సీరియల్, సినిమాలో నటిస్తున్నాను. మూడేళ్లుగా సేవా కార్యక్రమాలతో బిజీగా గడిపాను. ఇదంతా పురస్కారాల కోసం చేయలేదు. మనకు ఉన్న దాంట్లో ఎంతోకొంత సహాయం చేయాలనే సంకల్పంతో సామాజిక సేవ చేస్తున్నాను.

డిజిటల్ స్క్రీన్ డేంజర్ సీన్

- తదేకంగా కంప్యూటర్లు, మొబైల్స్ చూస్తే ప్రమాదమే
- టీవీలకు అతుక్కుపోయినా కంటికి ఎఫెక్టే..
- తెరకు అంకితమైతే అంధత్వం తప్పదు





ఇటీవల చైనాలో ఓ మహిళ దాదాపు రోజంతా ఆన్‌లైన్ గేమ్ ఆడి, అనారోగ్యానికి గురై చివరికి కంటి చూపు కోల్పోయింది. అతిగా డిజిటల్ స్క్రీన్ వీక్షణ ఎంత ప్రమాదకరమో తెలియజేసే హెచ్చరిక ఇది. విధి నిర్వహణలో భాగంగా అయితేనేం, వినోదం కోసం అయితేనేం.. డిజిటల్ డివైజ్‌ల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో... అదే సంఖ్యలో కంటి సమస్యల బాధితులూ నగరంలో పెరుగుతున్నారు. ఈ తరుణంలో డిజిటల్ స్క్రీన్ వినియోగాన్ని ప్రతి ఒక్కరూ సమీక్షించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.
– సాక్షి, సిటీబ్యూరో

టీవీలతో మొదలుపెడితే కంప్యూటర్లు, స్మార్ట్ ఫోన్లు, ల్యాప్‌టాప్స్, ట్యాబ్లెట్స్, ఇ–రీడర్స్ ఏ డివైజైన వాడేందుకు అనర్హం అనుకుంటూ.. వయసులకు అతీతంగా డిజిటల్ స్క్రీన్స్‌కు తమ కళ్లను అంకితం చేస్తున్నారు సిటీజనులు. దీంతో ఆధునికతకు ఆనవాళ్లే అంధత్వానికి కారణాలుగా మారుతున్నాయి. వైద్య పరిభాషలో 'కంప్యూటర్ విజన్ సిండ్రోమ్'గా వ్యవహరిస్తున్న ఈ పరిస్థితిపై వైద్యులు చెప్పిన విషయాలు, సూచనల సమాహారమిది.



తెరే.. 'సర్వే'స్వం

ప్రపంచవ్యాప్తంగా 16–45 ఏళ్ల వయసున్న వారు రోజుకు 418 నిమిషాలు డిజిటల్ స్క్రీన్స్ చూస్తున్నారని మిల్వర్డ్ బ్రౌన్ పరిశోధనలో వెల్లడైంది. అంటే దాదాపు 7గంటలు. ఇందులో స్మార్ట్‌ఫోన్‌కు 147 నిమిషాలు, టీవీ 113 నిమిషాలు, ల్యాప్‌టాప్ 108 నిమిషాలు, ట్యాబ్లెట్ 50 నిమిషాల చొప్పున భాగం పంచుకున్నాయి. అలాగే నిద్రపోయే సమయం కంటే కూడా ఎక్కువసేపు స్క్రీన్స్ చూస్తూ గడుపుతున్నారని కొన్ని దేశాల్లో నిర్వహించిన పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. ఇటలీలో 317 నిమిషాలు, ఇండోనేసియాలో 540 నిమిషాలు, అమెరికాలో 444 నిమిషాలు, చైనాలో 480 నిమిషాలు, యూకేలో 411 నిమిషాలు నిద్రపోతారని వీటిలో తేలింది.

ముదిరితే ముప్పే..

డిజిటల్ స్క్రీన్స్ బ్యాక్లిట్, ఎమిట్ బ్లూ లైట్/ హైఎనర్జీ విజిబుల్ లైట్ వేవ్‌లెంగ్త్స్‌తో ఉంటాయి. ఇవి దీర్ఘకాలంలో కంటి రెటీనాను తీవ్రంగా దెబ్బతీసే ప్రమాదం ఉంది. కళ్లను గంటల కొద్దీ స్క్రీన్‌కు అతికించేయడంతో దద్దుర్లు రావడం, పొడిబారడం, చూపు మసకబారడం, తలనొప్పి తదితర సమస్యలు వస్తున్నాయి. కంటి కండరాలు అలసిపోయేందుకు ఈ వీక్షణ కారణమవుతోంది. అంతేకాకుండా బ్లూలైట్‌తో నిద్రకు ఉపకరించే హార్మోన్ మెలటోనిన్ ఉత్పత్తి తగ్గిపోతుంది. మియోపియా, హైపిరోపియా, అస్టిగ్మాటిస్మ్ తదితర కంటి సమస్యలున్న వారికి డిజిటల్ స్క్రీన్ వీక్షణతో మరింత ప్రమాదం. వీటిని వినియోగించే క్రమంలో రోజులో ఎక్కువ భాగం కనీసం ఒక మీటరు దూరం కూడా లేని వాటిని మనం ఏకాగ్రతతో చూస్తున్నాం. అయితే అంత దగ్గరి వస్తువులను మాత్రమే చూడడానికి మన కళ్లు డిజైన్ చేయడం జరగలేదని వైద్యులు చెబుతున్నారు. దీంతో షార్ట్ సైటెడ్‌నెస్ సమస్య పెరుగుతోందని పేర్కొంటున్నారు.

కళ్లార్పకపోతే కష్టాలే...

సాధారణంగా ఒక వ్యక్తి నిమిషానికి 15–20 సార్లు కళ్లు మూసి తెరుస్తాడు. అయితే డిజిటల్ స్క్రీన్ మీద దృష్టి నిలిపితే ఇది కనీసం సగానికి తగ్గిపోతుంది. దీంతో కళ్లు పొడిబారడం సమస్య వస్తుంది. గంటల కొద్దీ కళ్లు ఆర్పకపోతే, ఎక్కువ సమయం విప్పార్చి ఉంటే కంటి ఆరోగ్యానికి ఉపకరించే నీటి బిందువులు త్వరగా ఆరిపోతాయి. డ్రైస్పాట్స్, మసకబారిన దృష్టి, ఎర్రబారడం, నొప్పి సమస్యలతో రోజులు గడిచేకొద్దీ పరిస్థితి దిగజారుతుంది.

బ్లూషీల్డ్ లెన్స్‌తో మేలు

ఈ లెన్స్ ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ నుంచి వెలువడే బ్లూ రేస్‌ని కట్ చేస్తాయి. ఎక్కువ సమయం డిజిటల్ డివైజ్‌లను వినియోగించే వారికి ఇవి ఎంతో మేలు చేస్తాయి. అలాగే హానికారక బ్లూలైట్‌ని అడ్డుకుంటాయి. ఈ లెన్స్ రూ.1,000 నుంచి మొదలుకొని లభిస్తున్నాయి. అదే విధంగా యూవీ బ్లూషీల్డ్ లెన్సెస్ కూడా అందుబాటులో ఉన్నాయి. ఇవి అత్యధికంగా డిజిటల్ డివైజ్‌లు వాడే, ఔట్‌డోర్‌లో సంచరించే వారికి ఉపయుక్తం. బ్లూలైట్‌తో పాటు యూవీ రేస్‌ని కూడా ఇవి అడ్డుకుంటాయి. రోజుకు 4గంటలకు మించి కంప్యూటర్‌పై వర్క్ చేసే వారికి ఇవి చాలా అవసరం. ఈ లెన్స్ రూ.1200 నుంచి అందుబాటులో ఉన్నాయి.
– మారెళ్లపూడి అజయ్, క్లస్టర్ ఆప్టోమెట్రిస్ట్, విజన్ ఎక్స్‌ప్రెస్ ప్రైవేట్ లిమిటెడ్

సిటీలో పరిస్థితి ఇదీ..


డిజిటల్ స్క్రీన్ ప్రభావం నగరంపై తీవ్రంగా ఉన్నట్టు సర్వేలు వెల్లడిస్తున్నాయి. సిటీలో అత్యధిక సంఖ్యలో కార్పొరేట్, కాల్‌సెంటర్, బీపీఓ ఉద్యోగులు కంటి సమస్యలతో బాధపడుతున్నట్టు విజన్ ఎక్స్‌ప్రెస్‌కు చెందిన అజయ్ చెప్పారు. చిన్నారుల్లోనూ ఈ సమస్య విపరీతంగా పెరిగిపోతోంది. వినోదంతో పాటు విజ్ఞానం కోసం కూడా డిజిటల్ స్క్రీన్ వినియోగానికి చిన్నారులు అలవాటు పడుతున్నారని సర్వేల్లో తేలింది.

హోమ్‌వర్క్ సైతం...

నగరంలోని 7–12వ తరగతి విద్యార్థులు హోమ్‌వర్క్ కోసం సైతం ఇంటర్నెట్‌పైనే ఆధారపడుతున్నారని టీసీఎస్ నిర్వహించిన జెన్ జెడ్ సర్వే(2017)లో వెల్లడైంది. స్కూల్ అసైన్‌మెంట్స్ పూర్తి చేయడానికి 78శాతం విద్యార్థులు అంతర్జాలమే శరణ్యం అంటున్నారని, ముఖ్యంగా క్లిష్టమైన మ్యాథ్స్, సైన్స్ అంశాల కోసం స్మార్ట్‌ఫోన్స్, ల్యాప్‌టాప్స్‌తోనే ఎక్కువ గడుపుతున్నారని ఈ సర్వే తేల్చింది. ప్రభుత్వం, పాఠశాలలు సైతం ప్రోత్సహిస్తున్న డిజిటల్ క్లాస్ రూమ్స్ కూడా వీరి 'దృష్టి'ని ఆకర్షిస్తున్నాయి. 'దాదాపు అన్ని రకాల సమాచారం కోసం విద్యార్థులు డిజిటల్ టెక్నాలజీపైనే ఆధారపడుతున్నారని మా సర్వేలో వెల్లడైంది. గాడ్జెట్స్, యాప్స్ వీరికి అత్యంత ప్రీతిపాత్రమైనవిగా మారాయి' అని టీసీఎస్ ప్రతినిధి వి.రాజన్న వివరించారు. పిల్లలు గాడ్జెట్స్ వాడకానికి అలవాటుపడితే వారిని వాటి నుంచి దూరం చేయడం అంత సులభం కాదనేది విశ్లేషకుల మాట.

ఇవీ జాగ్రత్తలు..

- కంటి అద్దాలపై యాంటీ రిఫ్లెక్టివ్ లెన్సెస్ లేదా స్క్రీన్స్‌కు ఫిల్టర్స్ జత చేయడం కూడా ఉపకరిస్తాయి. ఇవి బ్లూలైట్‌లో కొంతమేర అబ్జార్బ్ చేసుకొని రెటీనాను, కంటి మధ్యలోని నరాలను చేరే స్థాయిని పరిమితం చేస్తాయి.
- ఇండోర్, అవుట్ డోర్‌లోనూ లైట్ ఎక్స్‌పోజర్‌ను అడ్జస్ట్ చేసుకోవడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. రీడింగ్‌తో సహా కంప్యూటర్స్ మీద చేసేవన్నీ ఇండోర్‌లోనే. ఇది మరింత సమస్య కారకం అవుతోందట. కంటికి సహజమైన కాంతి అవసరం.
- నిద్రకు ఉపక్రమించేందుకు గంట ముందుగానే డివైజ్‌లు ఆఫ్ చేయాలి. డివైజ్‌లు విపరీతంగా వినియోగించే పనిలో ఉండేవారు తరచూ కంటి పరీక్షలు చేయించుకోవాలి.
- స్క్రీన్స్‌కు అభిముఖంగా నిటారుగా (అప్‌రైట్) కూర్చోవాలి. మన చూపునకు




45 డిగ్రీల దిగువన స్క్రీన్ ఉండాలి. అదే విధంగా బ్రైనెస్‌ను స్క్రీన్ స్పష్టంగా కనిపించే వరకు ఉంచితే సరిపోతుంది. అక్షరాలు చదివేందుకు వీలైనంత సైజ్‌లో ఉండేలా చూసుకోవాలి.

రిలాక్స్... 20-20-20 రూల్



శరీరంలో ఏ అవయవాన్ని అయినా సరే దాని పరిధి, సామర్థ్యానికి మించి వినియోగిస్తే దుష్పరిణామాలు తప్పవు. డిజిటల్ స్క్రీన్‌ను చూసే క్రమంలో తప్పనిసరిగా విరామం తీసుకోవాలి. 'కంప్యూటర్ విజన్ సిండ్రోమ్'ను తగ్గించేందుకు అమెరికన్ వైద్యులు 20–20–20 రూల్‌ని రికమెండ్ చేస్తున్నారు. కంప్యూటర్/ మొబైల్ వినియోగించే వారు ప్రతి 20 నిమిషాలకు ఒకసారి చూపు మరల్చాలి. దాని నుంచి కనీసం 20 అడుగుల దూరంలో ఉన్న దేన్నయినా 20 సెకన్లు అంతకుమించి చూడాలి. ఇది కంటి కండరాలను రిలాక్స్ చేస్తుంది.





సందడి.. సరదా

నుమాయిష్ జోష్‌ఫుల్‌గా సాగుతోంది. సందర్శకుల సందడి ప్రారంభమైంది. మొదటిరోజు 5వేల మంది, మంగళవారం రెండోరోజు 10వేల మంది హాజరైనట్లు ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షుడు పి.నరోత్తమ్‌రెడ్డి తెలిపారు. ఫిబ్రవరి 15వరకు కొనసాగనున్న ఈ ఎగ్జిబిషన్‌లో వివిధ రాష్ట్రాల ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారు. స్టాళ్ల నిర్మాణ పనులు చకచకా కొనసాగుతున్నాయి. ప్రదర్శనలో ఏర్పాటు చేసిన బుల్లి ట్రైన్ సందర్శకులను ఆకట్టుకుంటోంది. – అబిడ్స్






అంకెలు కలపండి రంగులు వేయండి



పక్కన కింద ఇచ్చిన బొమ్మల పేర్ల మొదటి అక్షరాలను వాటి పైన ఉన్న ఖాళీ గళ్లలో రాయండి. పక్కనే ఉన్న కొంగ పేరు ఇంగ్లీషులో వస్తుంది. కనుక్కోండి. →




కనుక్కోండి

గుర్తించండి


కింద మధ్యలో ఉన్న రంగుల బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి. ↓





పైన ఉన్న A కింద ఉన్న Z దగ్గరకు వెళ్లాలి. దారి చూపండి.

కింద ఇచ్చిన గుడ్డులోనుంచి వస్తున్న బాతు బొమ్మను పక్కన ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



జవాబులు: కనుక్కోండి: Flamingo గుర్తించండి: F

నాన్నా చెప్పవా

సౌర మండలానికి అవతల అన్నీ పెద్ద గ్రహాలే ఉంటాయా?




మన సౌరమండలంలో సూర్యుని చుట్టూ నిర్దిష్ట కక్ష్యలలో పరిభ్రమిస్తూ 8గ్రహాలు, 166కు పైగా ఉపగ్రహాలు, కొన్ని మరుగుజ్జు గ్రహాలు, కొన్ని వేల కోట్ల సంఖ్యలో ఆస్టరాయిడ్లు, తోక చుక్కలు, ఉల్కలు వంటి ఖగోళ నిర్మాణాలు, ఇంకా అపారమైన నక్షత్ర ధూళి ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. మన సౌరమండలానికి వెలుపల కూడా ఇతర నక్షత్రాల వద్ద ఇలాంటి ఖగోళ నిర్మాణాలు ఉండి ఉండవచ్చునని అంచనా వేసిన శాస్త్రజ్ఞులు, ఆ దిశగా, అంటే అలాంటి వాటి ఉనికిని కనుగొనే దిశగా తమ ప్రయత్నాలను ఏనాడో మొదలుపెట్టారు.

1995లో తొలిసారిగా సౌరమండలానికి వెలుపల వేరే నక్షత్రం చుట్టూ తిరిగే ఒక గ్రహాన్ని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. దీనికి '51 Pegasi B' అని పేరు పెట్టారు. అప్పటి నుంచి ఇప్పటి దాకా వేరే నక్షత్రాల చుట్టూ పరిభ్రమించే అలాంటి 200కు పైగా గ్రహాలను శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. అయితే ఇటీవల కనుగొన్న ఒక గ్రహాన్ని తప్పించి మిగతా వాటినన్నింటినీ పరోక్ష పద్ధతిలోనే కనుగొనడం జరిగింది. ఒక నక్షత్రం చుట్టూ పరిభ్రమించే ఒక గ్రహం దాని పరిభ్రమణంలో భాగంగా అప్పుడప్పుడూ ఆ నక్షత్రానికి అడ్డుగా వచ్చి, దాని కాంతిని కొంచెం మందగింప జేస్తుంది. సరిగ్గా దీనిని, ఇలాంటి మరి కొన్ని కారణాలను ఆధారంగా చేసుకునే శాస్త్రజ్ఞులు ఇతర నక్షత్రాలకు సంబంధించిన గ్రహాలను కనుగొంటున్నారు.

ఇప్పటి వరకు శాస్త్రజ్ఞులు కనుగొన్న ఇతర నక్షత్రాల గ్రహాలన్నీ మన గురుగ్రహం, లేదా అంతకన్నా ఎంతో పెద్దగా ఉండడం విశేషం. ఇటీవల శాస్త్రజ్ఞులు ప్రత్యక్ష పద్ధతిలో (ఫొటోల ద్వారా) కనుగొన్న ఓ గ్రహం మన గురుగ్రహం అంత పెద్దగా ఉండటమే గాక, దీనికి 8 రెట్లు ఎక్కువ ద్రవ్యరాశితో వుంది.

ఏ నక్షత్రానికి చెందిన గ్రహాలైనా, మన సౌరమండలానికి చాలా దూరంగా (కొన్ని వేల కోట్ల మైళ్ళు) ఉండే కారణంగా కేవలం భారీ సైజులోను,, అధిక ద్రవ్యరాశితోను వుండే గ్రహాలు మాత్రమే మన కంటపడుతున్నాయని, మన సాంకేతిక విజ్ఞానం మరింత అభివృద్ధి చెందినప్పుడు సుదూర ప్రాంతాలలో ఉండే చిన్న చిన్న గ్రహాలను కూడా కనిపెట్టడానికి వీలవుతుందని శాస్త్రజ్ఞులు అంటున్నారు.

కింద ఉన్న రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.



ఓడీఎఫ్.. సిటీ టాప్!

సాక్షి, సిటీబ్యూరో: హైదరాబాద్‌ను స్వచ్ఛ నగరంగా తీర్చి దిద్దేందుకు గ్రేటర్ అధికారులు చేస్తున్న కృషి సత్ఫలితాలనిస్తోంది. జీహెచ్‌ఎంసీలో బహిరంగ మల,మూత్ర విసర్జనను నిర్మూలించేందుకు హోటళ్లు, పెట్రోలు బంకుల్లోని టాయ్‌లెట్లను విని యోగంలోకి తేచ్చారు. దీంతో గ్రేటర్ పరిధిలోని 1066 నివాస ప్రాంతాలు, 155 రద్దీ ప్రాంతాలతో సహా నగరం ఓడీఎఫ్‌గా మారాయి. ఈ వివరాలను అధికారులు స్వచ్ఛ భారత్ మిషన్ డైరెక్టరేట్‌కు ప్రతిపాదనలు పంపించగా.. సంబంధిత అధికారులు దీనిపై సర్వే చేసేందుకు కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(క్యూసీఐ)కు చెందిన ప్రతినిధులను థర్డ్ పార్టీగా నగరానికి పంపించారు. సదరు ప్రతినిధుల బృందం ఇటీవల నగరంలోని కొన్ని ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించింది. రద్దీ ప్రాంతాలు, పాఠశాలలు, వాటి పరిసరాల్లోనూ తనిఖీలు చేశారు. అన్ని ప్రక్రియలు పూర్తయ్యాక హైదరాబాద్‌ను ఓడీఎఫ్ నగరంగా ప్రకటించారు. మెట్రో నగరాల్లో ముంబయి, హైదరాబాద్‌కే ఈ గౌరవం దక్కింది. దీంతో స్వచ్ఛ సర్వేక్షణ్–2018 ర్యాంక్‌ల్లో జీహెచ్‌ఎంసీకి 110 మార్కులు లభిస్తాయి. ర్యాంకులకు మొత్తం 4వేల మార్కులుండగా, ఓడీఎఫ్‌గా ప్రకటించిన నగరాలకు 110 మార్కులొస్తాయని జీహెచ్‌ఎంసీ కమిషనర్ డా.బి. జనార్దన్‌రెడ్డి తెలిపారు. దీంతో రెట్టించిన ఉత్సాహంతో స్వచ్ఛ ర్యాంకింగ్‌ల్లో మెరుగైన స్థానానికి అధికారులు తాజాగా మరిన్ని కార్యక్రమాలకు సిద్ధమయ్యారు.

ఓడీఎఫ్ కోసం జీహెచ్‌ఎంసీ కృషి ఇదీ..

బహిరంగ మల విసర్జన రహిత (ఓడీఎఫ్) నగరం కోసం జీహెచ్‌ఎంసీ ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది. నగరంలోని 456 పబ్లిక్ టాయ్‌లెట్లు, 24 షీ టాయ్‌లెట్లతో పాటు హోటళ్లు, పెట్రోలు బంకుల్లోని టాయ్‌లెట్లను ప్రజలు ఉపయోగించుకునేలా ఆయా యాజమాన్యాలను ఒప్పించింది. 259 పెట్రోలు బంకులు, 257 హోటళ్లు ఇందుకు అంగీకరించాయి. వాటిలో చాలాచోట్ల టాయ్‌లెట్లను ఉచితంగా వినియోగించుకోవచ్చుననే బోర్డులు ఏర్పాటు చేయించింది. సీఎస్సార్ ద్వారా 40 షీటాయ్‌లెట్ల ఏర్పాటుకు నిధులు సేకరించి, వాటిలో 24 ఏర్పాటు చేసింది. పర్యాటక ప్రాంతాలు, రద్దీ ప్రాంతాల్లో వీటిని అందుబాటులో ఉంచింది. షీ టాయ్‌లెట్లు ఆటోమేటిక్‌గానే శుభ్రమయ్యేవైనప్పటికీ, చాలామంది మహిళలు సంశయాలతో వాటికి దూరంగా ఉండటాన్ని గుర్తించి అక్కడ మహిళా అటెండెండ్లను నియమించింది. టాయ్‌లెట్ల అటెండెంట్లకు శుభ్రంగా ఉండే దుస్తులు, బూట్లు, టోపీలు పంపిణీ చేసింది. టాయ్‌లెట్‌కు వెళ్లేందుకు డబ్బులు చెల్లించలేని వారి కోసం టాయ్లెట్ స్పాన్సర్‌షిప్ కార్యక్రమాన్ని సైతం చేపట్టింది. రోజుకు ఎవరైనా రూ.500 ఇస్తే, ఉచిత అనుమతిచ్చే ఈ కార్యక్రమం ఎందరో నిరుపేదలకు ఉపకరించింది.

పలు ప్రాంతాల్లో కమ్యూనిటీ టాయ్‌లెట్లు..

స్వచ్ఛ భారత్ మిషన్ సూచన మేరకు గ్రేటర్ పరిధిలోని పబ్లిక్ టాయిలెట్లను గౌరవ గృహాలుగా పేర్కొంటూ ప్రత్యేకంగా బోర్డులను ప్రదర్శిస్తున్నారు. పబ్లిక్ టాయిలెట్లపై 'నా గౌరవ గృహం, మేరా ఇజ్జత్ ఘర్' అని బోర్డులను ఏర్పాటు చేశారు. టాయ్‌లెట్లలో పారిశుధ్య కార్మికులకు హ్యాండ్‌వాష్ లిక్విడ్‌ను సైతం సరఫరా చేశారు. అనధికార లేఔట్లు, ప్రభుత్వ స్థలాల్లో నివాసాలు ఏర్పరచుకున్నవారి కోసం కమ్యూనిటీ టాయ్‌లెట్లు ఏర్పాటు చేసేలా ప్రభుత్వాన్ని ఒప్పించి కమిషనర్ ప్రత్యేక జీవో తెప్పించారు. దీంతో ఆయా ప్రాంతాల్లో కమ్యూనిటీ టాయ్‌లెట్స్ ఏర్పాటు చేశారు.

- టాయ్లెట్లు పరిశుభ్రంగా లేనందున ఎక్కువమంది వెళ్లడం లేరనే విషయాన్ని గుర్తించి, వాటిని పరిశుభ్రంగానే కాక అందంగా తీర్చిదిద్దారు.
- ప్రముఖ క్రికెటర్ సురేష్‌రైనా చిత్రాలతోనూ టాయ్‌లెట్ల వినియోగంపై ప్రచారం నిర్వహించారు.

ఇక స్వచ్ఛ ర్యాంకింగ్ కోసం కృషి..

- ఓడీఎఫ్‌గా లభించిన గుర్తింపుతో ఈ సంవత్సరం స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఉన్నత స్థానం కోసం జీహెచ్‌ఎంసీ మరిన్ని కార్యక్రమాలకు సిద్ధమైంది. బుధవారం నుంచి రెండు నెలల పాటు వీటిని విస్తృతంగా నిర్వహించనున్నారు. ఇందులో ప్రధానమైనవి..
- అన్ని పబ్లిక్ టాయ్‌లెట్లు నిత్యం శుభ్రంగా ఉండేలా జీహెచ్‌ఎంసీ సిబ్బందిలో ఎవరో ఒకరిని వాటికి బాధ్యులను చేయనుంది. పారిశుధ్య సూపర్‌వైజర్ నుంచి ఇంజినీర్ వరకు ఏదో ఒక టాయ్‌లెట్‌కు బాధ్యత వహిస్తారు.
- హోటళ్లు, పెట్రోల్ బంకుల్లోని టాయ్‌లెట్ల వినియోగంపై విస్తృత ప్రచారం
- రద్దీ ప్రాంతాల్లో అదనపు టాయ్‌లెట్ల ఏర్పాటుకు చర్యలు.
- రద్దీ ప్రాంతాల్లో అర కిలోమీటర్‌కు ఒక యూరినల్స్, కిలోమీటర్‌కు పబ్లిక్ టాయ్‌లెట్ ఉండేలా చర్యలు
- బహిరంగ మూత్ర విసర్జన చేయకుండా ఇప్పటికే గాంధీగిరీ ద్వారా గులాబీల పంపిణీతో పాటు సిటీ–లాఠీ కార్యక్రమాలు చేపట్టిన జీహెచ్‌ఎంసీ వీటిని మరింత విస్తృతం చేసి ప్రజల్లో అవగాహన కల్పించనుంది
- తడి–పొడి చెత్తపై విస్తృత ప్రచార కార్యక్రమాలకు సిద్ధమైంది. రేడియోల్లో జింగిల్స్‌తో పాటు హోర్డింగుల ఏర్పాటు వీటిలో ప్రధానమైనవి
- మెట్రో రైల్లోనూ స్వచ్ఛత, ర్యాంకింగ్‌పై స్టేషన్ల మధ్య ప్రయాణ సమయంలో తక్కువ వ్యవధిలో ప్రజలకు అవగాహన కల్పించేలా ఆడియోను వినిపించనున్నారు
- తడి చెత్త నుంచి సేంద్రియ ఎరువు తయారు చేసేందుకు అవసరమైన కుండీలు, పాత్రలు ఎక్కడ లభిస్తాయో, ఎంత ధర ఉంటుందో తెలిసేలా వెబ్‌సైట్‌లో వివరాలు అందుబాటులో ఉంచనున్నారు
- స్వచ్ఛతపై ప్రముఖ కవులు, కళాకారులతో నినాదాలు, పాటలు, కవి సమ్మేళనాలు నిర్వహిస్తారు
- స్వచ్ఛ దూత్ మస్కిటో యాప్‌లపై ఎగ్జిబిషన్‌లో అవగాహనకు ప్రత్యేక చర్యలు.

రెండేళ్ల కృషికి గుర్తింపు: కమిషనర్ జనార్దన్‌రెడ్డి

జీహెచ్‌ఎంసీ దాదాపు రెండేళ్లుగా చేస్తున్న కృషికి తగిన గుర్తింపు లభించిందని కమిషనర్ వ్యాఖ్యానించారు. దీనిని నిరంతరం కొనసాగించాల్సిన బాధ్యత పెరిగిందన్నారు. స్థానికులతో పాటు కాలనీ సంక్షేమ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతోనే ఇది సాధ్యమైందన్నారు. మళ్లీ ఆర్నెల్లకు తిరిగి తనిఖీలు జరుగుతాయని, అప్పుడూ కూడా నగరం ఓడీఎఫ్‌గా ఉండేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఇది ప్రతి ఆర్నెల్లకోమారు జరిగే ప్రక్రియ అయినందున నిరంతరం కొనసాగాలన్నారు.

హర్షం వ్యక్తం చేసిన మేయర్

గ్రేటర్‌కు ఓడీఎఫ్ నగరంగా గుర్తింపు పొందడంపై మేయర్ రామ్మోహన్, డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ హర్షం వ్యక్తం చేశారు. ఇది అత్యంత క్లిష్టమైన పని అయినప్పటికీ మున్సిపల్ మంత్రి కేటీఆర్ నిరంతర స్ఫూర్తితో ఇది సాధ్యమైందని మేయర్ పేర్కొన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో జీహెచ్‌ఎంసీ చేస్తున్న కృషికి ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు.

ఈసీబీసీ ఉంటేనే..!

సాక్షి, సిటీబ్యూరో: నగరంలో వెయ్యి చదరపు మీటర్లు మించిన వాణిజ్య భవనాలు నిర్మించాలంటే ఇక విధిగా ఎనర్జీ కన్జర్వేషన్ బిల్డింగ్ కోడ్ (ఈసీబీసీ) పాటించాలన్న నిబంధన తప్పనిసరి చేశారు. దీనిని మంగళవారం నుంచే అమల్లోకి తెచ్చారు. ఈ నిబంధనను తొలి నుంచి పాటించడంతోపాటు.. అన్నీ సవ్యంగా ఉంటేనే భవన నిర్మాణం పూర్తయ్యాక ఆక్యుపెన్సీ సర్టిఫికెట్(ఓసీ) ఇస్తారు. దాంట్లోనూ సదరు భవనం ఈసీబీసీ కనుగుణంగా నిర్మాణం పూర్తయినట్లు పేర్కొంటారని జీహెచ్‌ఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ ఎస్. దేవేందర్‌రెడ్డి 'సాక్షి'కి తెలిపారు. దేశంలో ఈ కోడ్‌ను అమలు చేస్తున్న తొలి కార్పొరేషన్ జీహెచ్‌ఎంసీయే నన్నారు. ఈసీబీసీ అమలువల్ల సాధారణ పద్ధతిలో నిర్మించే భవనాలకంటే కనీసం 30 శాతం



విద్యుత్ ఆదా అవుతుంది. భవనాలు పర్యావరణ హితంగా ఉంటాయి. వాతావరణ కాలుష్యం తగ్గుతుంది. సహజ వెలుతురు ఉంటుంది. అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా(ఆస్కి), నేచురల్ రిసోర్సెస్ డిఫెన్స్ కౌన్సిల్(ఎన్‌ఆర్‌డీసీ) సహకారంతో జీహెచ్‌ఎంసీ దీన్ని అందుబాటులోకి తెచ్చింది.

35 మంది ఎనర్జీ ఆడిటర్లు..

ఈసీబీసీ అమలులో భాగంగా భవనం డిజైన్ నుంచి వాడే సామగ్రి, ఇటుకలు, అద్దాలు, లిఫ్టులు, ఏసీ, మోటార్లు తదితరమైనవన్నీ నిబంధనలకు లోబడే ఉండాలి. వాటిని సరిచూసేందుకు 35 మంది ఎనర్జీ ఆడిటర్లతో ఎంప్యానెల్‌ను ఏర్పాటు చేశారు. వీరు థర్డ్‌పార్టీగా వ్యవహరిస్తారు. వాణిజ్య భవన నిర్మాణాలు చేసేవారు తమ డిజైన్‌కు వారి అనుమతి పొందాక జీహెచ్‌ఎంసీకి సమర్పించాలి. ఎంప్యానెల్ సభ్యుల వివరాలు, ఈసీబీసీకి సంబంధించిన సమాచారం తదితరమైనవన్నీ జీహెచ్‌ఎంసీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతారు. ఓసీ జారీకి ముందు కూడా ఎంప్యానెల్ సభ్యులు తనిఖీలు చేస్తారు.

నూతన సంవత్సర వేడుక..



జూబ్లీహిల్స్: నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికి శుభం చేకూర్చాలని సినీ నటుడు, ఇండో అమెరికన్ కేన్సర్ ఆస్పత్రి చైర్మన్ నందమూరి బాలకృష్ణ ఆకాంక్షించారు. మంగళవారం ఆస్పత్రిలో ఆయన కేన్సర్ బాధిత చిన్నారులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉప్పలేటి కల్పన, ఆస్పత్రి అధికారులు ప్రభాకర్ రావు, టీఎస్‌రావు, కృష్ణమూర్తి, కల్పనా రఘునాథ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఖైరతాబాద్ ఆర్టీఏలో..



సాక్షి, సిటీబ్యూరో: ఖైరతాబాద్‌లోని ఆర్టీఏ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. హైదరాబాద్ జేటీసీ పాండురంగ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేక్ కట్ చేసి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఖైరతాబాద్ ప్రాంతీయ రవాణా అధికారి సి.రమేష్, ఎంవీఐ శ్రీనివాస్, టీఎన్జీవోస్ రవాణా ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి శామ్యూల్ పాల్ పాల్గొన్నారు.

ఐవీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



ఖైరతాబాద్: ఇంటర్నేషనల్ వైశ్ ఫెడరేషన్–2018 క్యాలెండర్‌ను మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య మంగళవారం ఆవిష్కరించారు. ఆయన నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గంజి రాజమౌళి గుప్తా, ఐవీఎఫ్ తెలంగాణ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్, సెక్రటరీ ఎం. సత్తయ్య, బండారు సుబ్బారావు, మహిళా విభాగం అధ్యక్షురాలు మేఘమాల తదితరులు పాల్గొన్నారు. ఐవీఎఫ్ సేవలను మరింత విస్తరించాలని రోశయ్య సూచించినట్లు రాజమౌళి గుప్తా తెలిపారు.

'స్పిరిట్ ఆఫ్ లైఫ్' ఆవిష్కరణ

సాక్షి, సిటీబ్యూరో: ఉద్యోగుల జీవన ప్రమాణాల్లో మార్పు తేవడానికి ప్రతిరోజు ఒక కొత్తసూక్తిని ప్రదర్శించే 'స్పిరిట్ ఆఫ్‌లైఫ్'ను జీహెచ్‌ఎంసీ కమిషనర్ డా.బి.జనార్దన్‌రెడ్డి తన కార్యాలయంలో ఆవిష్కరించారు. బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో రూపొందించిన వాల్‌పోస్టర్ ద్వారా ప్రభుత్వ కార్యాలయాల ఉద్యోగులు, సందర్శకుల్లో పాజిటివ్ తత్వం పెంపొందే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. బ్రహ్మకుమారీలు సిస్టర్ వసంత, వీరవంశి, అడిషనల్ కమిషనర్ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



పాఠశాల అభివృద్ధి ద్వారానే సమాజాభివృద్ధి

సాక్షి, మేడ్చల్ జిల్లా: పాఠశాల అభివృద్ధి ద్వారానే సమాజాభివృద్ధి జరుగుతుందని రంగారెడ్డి జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మేడ్చల్ జిల్లా టీఎస్‌యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్ పత్రిక ప్రధాన సంపాదకులు మాణిక్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి అంజనేయులు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాజశేఖర్, రమేష్, నాయకులు మల్లేష్, జగన్నాథ్, ఉపేందర్‌రెడ్డి, వందన, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.



డైరీ,క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ సునీత మహేందర్ రెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ నాయకులు తదితరులు

కలెక్టరేట్‌లో 'నూతన' సంబురాలు

సాక్షి,మేడ్చల్ జిల్లా: జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం నూతన సంవత్సరం సంబురాలు అంబరాన్ని అంటాయి. జిల్లా అధికారుల సంఘం ఏర్పాటు చేసిన న్యూయర్ వేడుకల్లో కలెక్టర్ ఎంవీరెడ్డి కేక్ కట్ చేసి అధికారులు, ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలుచేసి జిల్లాను అగ్ర భాగంలో నిలుపుదామన్నారు. 2017లో జిల్లాను ప్రగతిపథంలో నిలిపామన్న సంతృప్తి మిగిలిందన్నారు. 2019 నూతన సంవత్సర వేడుకలు కొత్త కలెక్టరేట్‌లో జరుపుకుందామన్నారు. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కొనసాగుతుందని, ఈ విషయంలో అనుమానాలు వద్దని తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు కలెక్టర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ధర్మారెడ్డి, జిల్లా అధికారుల సంఘం అధ్యక్షుడు సురేష్ మోహన్, కార్యదర్శి ఉపేందర్‌రెడ్డి, డీఆర్డీఏ కౌటిల్య, డీఎస్ఓ సుధాకర్‌రెడ్డి, సీపీఓ సౌమ్య, టీజీఓ జిల్లా అధ్యక్షుడు వినయ్‌కుమార్, టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు రవి ప్రకాష్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న కలెక్టర్ ఎంవీరెడ్డి ,జిల్లా అధికారులు తదితరులు

విద్యార్థి సంఘాల పేరుతో డబ్బులు వసూలు

ముగ్గురు యువకుల రిమాండ్

అంబర్‌పేట: విద్యార్థి సంఘం నేతలుగా చెప్పుకుంటూ ప్రైవేట్ విద్యాసంస్థలను బెదిరిస్తూ డబ్బు వసూళ్లకు పాల్పడుతున్న ముగ్గురు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్న సంఘటన మంగళవారం అంబర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ ఆనంద్‌కుమార్ కథనం ప్రకారం యాదాద్రి జిల్లాకు చెందిన వడ్డేపల్లి రాజేష్, ఇంటర్ ఫెయిలై వనస్థలిపురంలో ఆటో నడుపుకుంటున్నాడు. అతను సూర్యపేటకు చెందిన షేక్ అజారుద్దీన్, ఎల్‌బీ నగర్‌కు చెందిన ప్రసాద్‌తో కలిసి బీసీ విద్యార్థి ఉద్యమ వేదిక పేరిట విజిటింగ్ కార్డులను ముద్రించుకుని గత మూడేళ్లుగా ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలను బెదిరిస్తూ వసూళ్లకు పాల్పడుతున్నారు. సోమవారం వీరు రామాంతపూర్‌లోని ఓ కార్పొరేట్ కళాశాలకు వెళ్లి డబ్బులు డిమాండ్ చేయగా, అప్పటికే అక్కడ మాటు వేసిన పోలీసులు వీరిని అదుపులోకి తీసుకొని విచారించారు. నిందితులపై కేసు నమోదు చేసి మంగళవారం రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.



పోలీసుల అదుపులో నిందితులు

ఉల్లాసంగా..ఉత్సాహంగా..

సాక్షి ఎరీనా యూత్‌ఫెస్ట్ 2017





గెలుపొందిన జిఐఓఈ కళాశాల



హిట్ డిప్లమా జట్టు

కీసర: క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించేందుకు 'సాక్షి' నిర్వహిస్తున్న ఎరీనా యూత్‌ఫెస్ట్‌లో భాగంగా మేడ్చల్ జిల్లా కీసర మండలం భోగారం గ్రామంలోని హోలీమేరి ఇంజనీరింగ్ కళాశాల్లో మంగళవారం వివిధ కళాశాలకు చెందిన క్రీడాకారులు ఉత్సాహంగాగా క్రికెట్ పోటీల్లో పాల్గొన్నారు. కళాశాల డైరెక్టర్ భాస్కర్‌రెడ్డి , డీన్‌మురళీమోహన్, పార్మాసీ కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహ్మారావు, బీఈడి కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్‌రావు, కళాశాల ఏఓ దుర్గాప్రసాద్ ,శర్మ, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్‌రావు పోటీలను పర్యవేక్షించారు.

విజేతల వివరాలు: మొదటిమ్యాచ్‌లో జిఐఓఈ (ప్రభుత్వ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్) కళాశాల, సంస్కృతి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆండ్ టెక్నాలజీ కళాశాలపై 8 వికేట్ల తేడాతో గెలుపొందింది. రెండో మ్యాచ్‌లో హిట్ డిప్లామా , ఓమెగా జూనియర్‌కళాశాల తలపడాల్సి ఉండగా ఓమెగా కాలేజీ జట్టు హాజరు కాకపోవడంతో హిట్ డిప్లామాను విజేతగా ప్రకటించారు. మూడో మ్యాచ్‌లో ఐక్లాస్‌సిడిఆర్ జూనియర్‌కళాశాల, రేయిన్‌బో జూనియర్‌కళాశాల టీమ్‌పై 7 వికేట్ల తేడాతో గెలుపొందింది. నాల్గో మ్యాచ్‌లో నారాయణ జూనియర్‌కళాశాల ,ఓమెగా జూనియర్ కళాశాల టీమ్‌పై 28 రన్నుల తేడాతో గెలుపొందింది.



ఐక్లాస్ సిడిఆర్ కళాశాల టీమ్

ప్రతిభకు సాన



క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి క్రీడాపోటీలు ఎంతగానో ఉపయోగపడుతాయి. పోటీల్లో పాల్గొనడం వల్ల క్రీడా మెలుకువలను తెలుసుకొని మున్ముందు క్రికెట్‌లో రాణించేందుకు ఉపయోగకరంగా ఉంటుంది.

– యశ్వంత్ క్రికెట్ క్రీడాకారుడు.

'సాక్షి' కృషి అభినందనీయం



కళాశాల స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు 'సాక్షి' చేస్తున్న కృషి అభినందనీయం. ఏటా ఇలాంటి టోర్నమెంట్‌లు నిర్వహించి క్రీడాకారులను గుర్తించే కార్యక్రమాన్ని కొనసాగించాలి.

– ప్రవీణ్ క్రికెట్ క్రీడాకారుడు.

వినూత్నం.. విభిన్నం

మేడ్చల్‌రూరల్: సాక్షి ఎరీనావన్ యూత్‌ఫెస్ట్ కార్యక్రమాల్లో భాగంగా మైసమ్మగూడలోని నర్సింహ్మారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం రోబోటిక్స్, ఇన్నోవేటివ్ ఐడియాస్ (వినూత్న ఆలోచనలు) కార్యక్రమాలు నిర్వహించారు. నగరంలోని వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలతో పాల్గొన్నారు. ఇన్నోవేటివ్ ఐడియాస్‌లో పాల్గొన్న విద్యార్థులు తమ వినూత్న ఆలోచనలను ఆవిష్కరించారు. రోబోటిక్స్ పోటీల్లో భాగంగా ఏర్పాటు చేసిన ట్రాక్‌లో విద్యార్థులు రోబోటిక్స్‌ను రయ్ మనిపించి సత్తా చాటారు. రోబోటిక్స్ విభాగంలో తక్కువ సమయంలో గమ్యాన్ని చేరిన నర్సింహ్మారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థి జితేందర్ విజేతగా నిలిచాడు. సాక్షి ఎరీనావన్ యూత్ ఫెస్ట్ కార్యక్రమం తమ కళాశాలలో నిర్వహించడం ఆనందంగా ఉందని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ అన్నారు. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు సాక్షి చేస్తున్న ప్రయత్నం అభినందనీయమన్నారు. ఇక ముందు కూడా 'సాక్షి' నిర్వహించే కార్యక్రమాలకు కళాశాల అండగా ఉంటుందని తెలిపారు.



రోబోటిక్స్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

'సాక్షి' కి ధన్యవాదాలు



సాక్షి ఎరీనా ఆధ్వర్యంలో రోబోటిక్స్ పోటీలు నిర్వహించడం, అందులో విజేతగా నిలవడం ఆనందంగా ఉంది. విద్యార్థుల కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్న 'సాక్షి'కి ధన్యవాదాలు. ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు ప్రతి ఏటా నిర్వహించాలి.

– జితేందర్, విద్యార్థి

ఖండన బిందువు భూమి నుంచి ఎంత ఎత్తులో ఉంది?




యార్లగడ్డ వనరాజు
స్కూల్ అసిస్టెంట్,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల

10th Class Special
మ్యాథమెటిక్స్ (తె.మీ.)

సరూప త్రిభుజాలు

సమస్యలు-సమాధానాలు

1. 4 మీటర్లు, 6 మీటర్ల ఎత్తున్న రెండు స్తంభాలు 25 మీటర్ల దూరంలో నిటారుగా ఉన్నాయి. మొదటి స్తంభం కొనను రెండో స్తంభం పాదంతో, రెండో స్తంభం కొనను మొదటి స్తంభం పాదంతో కలిపే రేఖల ఖండన బిందువు భూమి నుంచి ఎంత ఎత్తులో ఉంది?



జ. రెండు స్తంభాల ఎత్తులు AB = 4 మీ, CD = 6 మీ. అనుకోండి. భూమి నుంచి ఖండన బిందువు ఎత్తు PQ= z మీ. అనుకుంటే

ΔPQB, ΔCDBల్లో $\angle B = \angle B$ (ఉమ్మడి కోణం)

$\angle BQP = \angle BDC = 90^\circ$

కో.కో. నియమం ప్రకారం

ΔPQB ~ ΔCDB అవుతుంది.

అప్పుడు

$\frac{BQ}{BD} = \frac{PQ}{CD} = \frac{z}{6}$ —— (1) ఇదేవిధంగా

ΔPQD~ΔABD

అని చూపొచ్చు. అప్పుడు

$\frac{QD}{BD} = \frac{PQ}{AB} = \frac{z}{4}$ —— (2)


1, 2 లను కలిపితే $\frac{BQ}{BD} + \frac{QD}{BD} = \frac{z}{6} + \frac{z}{4}$

$\Rightarrow \frac{BQ+QD}{BD} = z\left(\frac{1}{6}+\frac{1}{4}\right)$

$\Rightarrow \frac{BD}{BD} = z\left(\frac{2+3}{12}\right) \Rightarrow 1 = z\left(\frac{5}{12}\right)$

$\Rightarrow z = \frac{12}{5} \times 1 = 2.4$ మీ.


■ **గమనిక:** ఈ సమస్యను పోలి ఉన్న సమస్య.. AB, CD, PQలు BDకి గీసిన లంబాలు AB=x, CD=y, PQ=z అయితే $\frac{1}{x}+\frac{1}{y}=\frac{1}{z}$ అని చూపండి అనే సమస్యతో పోలి ఉంటుంది.




2. ΔABCలో DE||BC, $\frac{AD}{DB} = \frac{3}{4}$, AC=15 సెం.మీ., అయితే AE విలువ ఎంత?

3. ΔABCలో DE||BC, AD= 4x–3, AE=8x–7, BD= 3x–1, CE= 5x–3 అయితే x విలువ కనుగొనండి.

4. కింది పటంలో AB||CD||EF, AB = 7.5 సెం.మీ. DC = y సెం.మీ., EF = 4.5 సెం.మీ., BC = x సెం.మీ. అయితే x, y విలువలు కనుగొనండి.



5. కింది పటంలో A, B, Cలు వరుసగా OP, OQ, ORలపై బిందువులు. AB||PQ, AC||PR అయితే BC||QR అని చూపండి.



పైథాగరస్ సిద్ధాంతం (బౌధాయన సిద్ధాంతం)


'లంబకోణ త్రిభుజంలో కర్ణం మీద వర్గం మిగిలిన రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానం.'

విపర్యయంగా 'ఒక త్రిభుజంలో ఒక భుజం మీద వర్గం మిగిలిన రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానమైతే అది లంబకోణ త్రిభుజం.'

లంబకోణ త్రిభుజం ΔABCలో

∠B =90^0 అయితే..


$(AC)^2 = (AB)^2+(BC)^2$



మాదిరి ప్రశ్నలు

1. 5 మీటర్లు, 12 మీటర్ల ఎత్తున్న రెండు స్తంభాలు నిటారుగా ఒక చదునైన నేలపై ఉన్నాయి. భూమిపై ఆ రెండు స్తంభాల అడుగు భాగాల మధ్య దూరం 12 మీటర్లు అయితే ఆ రెండు స్తంభాల పై భాగాల మధ్య దూరం ఎంత?

జ.



AB, CD రెండు స్తంభాలు అనుకుంటే..

దత్తాంశం ప్రకారం AB = 5 మీ., CD = 12 మీ.

నేలపై స్తంభాల మధ్య దూరం CD = 24 మీ.

పైభాగంలో రెండు స్తంభాల మధ్య దూరం

AC = x మీ. అనుకుంటే..

పటం నుంచి AE = 24 మీ.,

CE = CD–DE =12 – 5 = 7 మీ.


లంబకోణ త్రిభుజం ΔAECలో పైథాగరస్ సిద్ధాంతం ప్రకారం

$x^2 = 24^2 + 7^2 \Rightarrow x^2 = 24^2 + 7^2$

$\Rightarrow x^2 = 625 \Rightarrow x = 25$

∴ పైభాగంలో రెండు స్తంభాల మధ్య దూరం = 25 మీ.

2. లంబకోణ త్రిభుజం ABCలో లంబకోణ శీర్షం C వద్ద ఉంది. P, Qలు వరుసగా AC, BCలపై ఉన్నాయనుకోండి. అయితే $AQ^2+BP^2= AB^2+PQ^2$ అని చూపండి.



జ. లంబకోణ త్రిభుజాలు ΔACQ, ΔPCB ల నుంచి

$(AQ)^2=(AC)^2 + (QC)^2$,

$(BP)^2 = (BC)^2 + (CP)^2$

$\Rightarrow (AQ)^2 + (BP)^2 = [(AC)^2+(QC)^2]$


$+ [(BC)^2+ (CP)^2] =$

$[(AC)^2+(BC)^2] + [(QC)^2+(CP)^2]$

$= AB^2 + PQ^2$

(∵ లంబకోణ త్రిభుజం ABC, PQC ల నుంచి $AB^2= AC^2+BC^2$, $PQ^2= PC^2+ QC^2$)

3.



పై రాంబస్‌లోని రెండు కర్ణాలు వరుసగా 24 సెం.మీ., 10 సెం.మీ. అయితే దాని భుజం పొడవు కనుక్కోండి.

జ. రాంబస్‌లో కర్ణాల వర్గాల మొత్తం.. భుజాల వర్గాల మొత్తానికి సమానం. అంటే..

$(AC)^2+(BD)^2 =$

$(AB)^2+(BC)^2+ (CD)^2 +(DA)^2$

రాంబస్‌లో AB= BC= CD=DA కాబట్టి

$(AC)^2+(BD)^2=$

$(AB)^2+(AB)^2+(AB)^2+(AB)^2 = 4AB^2$

$\Rightarrow (24)^2+(10)^2= 4(AB)^2$


$\Rightarrow 576+100 = 4(AB)^2$

$\Rightarrow 676 = 4(AB)^2 \Rightarrow 169 = (AB)^2$

∴ AB = 13 సెం.మీ.

4. 5 సెం.మీ., 12 సెం.మీ., 13 సెం.మీ. భుజాల పొడవులుగా ఉన్న త్రిభుజం ABCలో 13 సెం.మీ. పొడవు ఉన్న భుజానికి దాని ఎదుటి శీర్షం నుంచి గీచిన లంబం పొడవు కనుక్కోండి.

జ. 5, 12, 13 సెం.మీ. భుజాల పొడవులుగా గల త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుంది. (∵$13^2 = 5^2 +12^2$)



AB =13 సెం.మీ., BC = 5 సెం.మీ., AC=12 సెం.మీ. అయినట్లు ABC ఒక లంబకోణ త్రిభుజం అనుకోండి.

13 సెం.మీ. పొడవున్న భుజానికి



గీసిన లంబం CD = p సెం.మీ. అనుకోండి.

ΔABC వైశాల్యం$=\frac{1}{2}$ భూమి × ఎత్తు

$=\frac{1}{2}\times BC\times AC = \frac{1}{2}\times 5\times 12 = 30cm^2$

ΔABC వైశాల్యం$=\frac{1}{2}$ భూమి×ఎత్తు

$=\frac{1}{2}\times AB\times CD = \frac{1}{2}\times 13\times p$


$\Rightarrow \frac{1}{2}\times 13\times p = 30 \quad \Rightarrow p = \frac{60}{13}$

= 4.6 సెం.మీ. (సుమారుగా)

5. కింది పటం నుంచి


i) pc= ab,

ii) $\frac{1}{p^2} = \frac{1}{a^2} + \frac{1}{b^2}$ అని చూపండి.



6. ఒక సమబాహు త్రిభుజంలో భుజాల వర్గాల మొత్తానికి 3 రెట్లు, ఆ త్రిభుజం మధ్య గతాల వర్గాల మొత్తానికి 4 రెట్లకు సమానమని చూపండి.

7. లంబకోణ త్రిభుజం ΔABCలో $\angle B = 90^\circ$ AD, CEలు మధ్యగత రేఖలు AC= 5 సెం.మీ., $AD = \frac{3\sqrt{5}}{2}$ అయితే CE విలువ కనుక్కోండి.



8. (a–1) సెం.మీ. 2√a సెం.మీ. (a+1) సెం.మీ. భుజాలుగా ఉన్న త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుందా?

9. 5 మీ, 12 మీ, 13 మీ. భుజాలుగా గల త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుందా? కారణాలు చెప్పండి.

Affixation is the process of adding..



R. Srinivasa Rao
Senior Faculty, Hyderabad



టీఎస్‌పీఎస్సీ
టీఆర్‌టీ
ఎస్‌జీటీ/ఎస్‌ఏ - ఇంగ్లిష్
ప్రత్యేకం

AFFIXATION

An affix is used to alter the meaning or form of a word. It can be either a Prefix or a Suffix.


Definition: Affixation is the process of adding a morpheme - or affix - to a word to create either a different form of that word or a new word with a different meaning.

The two primary kinds of 'Affixation' are prefixation, the addition of a prefix, and suffixation, the addition of a suffix, while clusters of affixes can be used to form complex words.

Prefixes: A prefix is a letter or group of letters attached to the beginning of a word that partly indicates its meaning.

Prefix	*Meaning*	*Examples*
A	Not	Amoral, Apolitical, Atypical
Anti	Against, Opposite of	Antiseptic, Anti-American, Antinuclear, Anti climax, Antiaircraft, Antibody
Bi	Two	Bicycle, Bisect, Bilingual
Co	With, Together	Copilot, Co-worker, Coexist, Co-author
De	Down, Off	Devalue, Deactivate, Degrade, Delink
Dis	Opposite of	Ddisappear, Disagreeable, Disbar, Disagree, Dislike, Disobey
En	Put into, Cover with	Enclose, Entangle, Enslave, Encase
Ex	Former	Ex-president, Ex-serviceman
Hyper	Over, More, Beyond	Hyperactive, Hypersensitive, Hypercritical
Il, Im, In, Ir	Not, Without	Illegal, Illogical, Immoral, Immeasurable, Inconsiderate, Incurable, Irresponsible
Omni	All, Every	Omnivorous, Omniscient, Omnipotent, Omnipresent
Post	After	Postmortem, Posterior, Postscript
Tri	Three	Tricycle, Triangle, Triathlon
Over	Too much, Across	Over-confident, Over-populated
Un	Opposite	Unhappy, Unfair, Untrue
Vice	Next in rank	Vice-president, Vice-principal, Vice-chancellor, Vice-admiral

Note: The difference between prefixes and suffixes is that while prefixes do not change word class (noun to verb or adjective to noun) etc. suffixes mostly change the word class.



Previous and Model Questions

1. Identify the correct suffix for the words given below: *(AP TET - 2015)*

Word	*Suffix*
(a) Doubt	(i) ness
(b) High	(ii) ful
	(iii) ment

1) (a)-(ii), (b)-(iii)
2) (a)-(iii), (b)-(ii)
3) (a)-(ii), (b)-(i)
4) (a)-(iii), (b)-(iii)

A: (3) Doubtful, Highness.

EXERCISE - I

1. Identify the correct suffixes for the words given below:

Word	*Suffix*
(a) Remark	(i) ise
(b) Discover	(ii) let
(c) Book	(iii) ify
(d) Popular	(iv) able
(e) Pure	(v) y

1) (a) - (ii), (b) - (iii), (c) - (iv), (d) - (i), (e) - (v)
2) (a) - (iv), (b) - (i), (c) - (ii), (d) - (iii), (e) - (v)
3) (a) - (iv), (b) - (v), (c) - (ii), (d) - (i), (e) - (iii)
4) (a) - (iv), (b) - (i), (c) - (v), (d) - (iii), (e) - (ii)

A: (3)

EXERCISE - II

1. Identify the correct suffixes for the words given below.

Word	*Suffix*
(a) Virtue	(i) ize
(b) Love	(ii) ive
(c) Terror	(iii) able
(d) Abuse	(iv) ful
(e) Thank	(v) ous

1) (a) - (v), (b) - (iii), (c) - (iv), (d) - (i), (e) - (ii)
2) (a) - (v), (b) - (iii), (c) - (i), (d) - (ii), (e) - (iv)
3) (a) - (iii), (b) - (iv), (c) - (i), (d) - (ii), (e) - (v)
4) (a) - (iii), (b) - (v), (c) - (i), (d) - (iv), (e) - (ii)

A: (2)

Suffixes: A suffix is a letter or group of letters added at the end of a word to make a new word.

1. The following adjectives get converted into nouns by adding certain suffixes which change the word class of the basic word.

Adjective	*Suffix*	*Noun*
Free	-dom	Freedom
Wise	-dom	Wisdom
Important	-ance	Importance
Permanent	-ence	Permanence
False	-hood	Falsehood
Active, Civil, Human, Real	-ity	Activity, Civility, Humanity, Reality
Dark, Happy, Mad	-ness	Darkness, Happiness, Madness
Hard	-ship	Hardship
Long, Strong	-th	Length, Strength

2. Here are some examples of a verb getting converted into a noun.

Verb	*Suffix*	*- Noun*
Leak	-age	Leakage
Shrink	-age	Shrinkage
Waste	-age	Wastage
Arrive, Refuse	-al	Arrival, Refusal
Accept, Appear	-ance	Acceptance, Appearance
Assist, Inhabit	-ant	Assistant, Inhabitant
Build, Meet, Teach	-ing	Building, Meeting, Teaching

3. Here are a few examples of a noun forming a new word which is also a noun.

Noun	*Suffix*	*Noun*
King	-dom	Kingdom
History	-ian	Historian
Hero	-ism	Heroism
Drama, Motor	-ist	Dramatist, Motorist

4.

Adjective	*Suffix*	*Verb*
Cheap, Deep, Sharp	-en	Cheapen, Deepen, Sharpen
Just, Pure	-ify	Justify, Purify

5.

Noun	*Suffix*	*Verb*
Length	-en	Lengthen
Strength	-en	Strengthen
Class	-ify	Classify
Apology	-ise	Apologise

6.

Noun	*Suffix*	*Adjective*
Comfort	-able	Comfortable
Culture	-al	Cultural
Element	-ary	Elementary
Point	-end	Pointed
Gold	-en	Golden
Beauty	-ful	Beautiful
Help	-ful	Helpful
Sense	-ible	Sensible

7.

Verb	*Suffix*	*Adjective*
Read	-able	Readable
Resist	-ant	Resistant
Digest	-ible	Digestible
Prohibit	-ive	Prohibitive

8.

Adjective	*Suffix*	*Adverb*
Happy	-ly	Happily
Foolish	-ly	Foolishly
Melodious	-ly	Melodiously
Great	-ly	Greatly
Artistic	-ly	Artistically

బుల్లితెర www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

GEMINI

07.00 అమృత కలశం
07.30 అనుగ్రహం
08.00 శ్రీ ఆంజనేయం
08.30 **పెళ్లి చేసుకుందాం (సినిమా)**
11.30 నాగిని 2
12.00 నువ్వు నాకు నచ్చావ్
12.30 చక్రవాకం
13.00 నందిని
13.30 మొగలిరేకులు
14.00 అమ్మ నేను ఓ అమ్మాయి
14.30 శిరిడి సాయి
15.00 **ఆర్య (సినిమా)**
18.00 ప్రతిఘటన
18.30 శ్రీ ఆంజనేయం
19.00 నాతిచరామి
19.30 జయ జయ వినాయక
20.00 మాతృదేవోభవ
20.30 శనీశ్వరుని దివ్యచరిత్ర
21.00 నందిని
21.30 జూ లకటక – డబుల్ డోస్
22.30 **నేనున్నాను (సినిమా)**

maa

07.00 హరహర మహాదేవ
08.00 రాశిఫలాలు దినఫలం
08.30 జానకి రాముడు
09.00 **లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (సినిమా)**
12.00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా
12.30 అగ్నిసాక్షి
13.00 కుంకుమ పువ్వు
13.30 చూపులు కలిసిన శుభవేళ
14.00 కార్తీకదీపం
14.30 **అతడు (సినిమా)**
18.00 ఉయ్యాలా జంపాలా
18.30 అగ్నిసాక్షి
19.00 లక్ష్మీ కళ్యాణం
19.30 కార్తీకదీపం
20.00 కోయిలమ్మ
20.30 కుంకుమ పువ్వు
21.00 సుందరకాండ
21.30 పవిత్ర బంధం
22.00 నీలి కలువలు
22.30 దసరా వచ్చిందయ్యా–1

Z తెలుగు

07.30 శుభోదయం
08.30 **సైనికుడు (సినిమా)**
11.30 వారెవా
12.00 రారండోయ్ వేడుక చేద్దాం
13.00 బతుకు జట్కాబండి
14.00 గృహప్రవేశం
14.30 నా కోడలు బంగారం
15.00 సూర్యవంశం
15.30 కళ్యాణ వైభోగం
16.00 బిగ్ సెలబ్రిటీ ఛాలెంజ్ ఇంటర్నేషనల్
17.00 జయ కృష్ణా ముకుంద మురారి
17.30 కుంకుమ భాగ్య
18.00 పక్కింటి అమ్మాయి
18.30 పున్నాగ
19.00 అమెరికా అమ్మాయి
19.30 ముద్దమందారం
20.00 దటీజ్ మహాలక్ష్మి
20.30 ఎవరే నువ్వు మోహిని
21.00 కళ్యాణ వైభోగం
21.30 ముత్యాల ముగ్గు
22.00 సూర్యవంశం
22.30 నా కోడలు బంగారం

STAR SPORTS 1

07.30 ఇండియన్ సూపర్ లీగ్ 2017/18 హైలైట్స్
08.00 ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్ 2017/18 హైలైట్స్
08.30 క్రికెట్ కౌంట్‌డౌన్
09.00 సౌతాఫ్రికా టూర్ ఆఫ్ ఇండియా 2015 హైలైట్స్: 1వ టీ20
10.30 కేబీడీ సూపర్‌హిట్స్
11.30 వెస్టిండీస్ టూర్ ఆఫ్ న్యూజిలాండ్ 2018 హైలైట్స్:2వ టీ20
12.00 ఆస్ట్రేలియా టూర్ ఆఫ్ ఇండియా 2017 హైలైట్స్: 2వ వన్డే
19.00 ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్ 2017/18: ప్రీ షో లైవ్
19.20 ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్ 2017/18: చెన్నై స్మాషర్స్ వర్సెస్ ఢిల్లీ ఏసర్స్ లైవ్

STAR SPORTS 2

19.50 ఇండియన్ సూపర్ లీగ్ 2017/18: లైవ్ అట్లెంటికో డే కోల్‌కత్తా వర్సెస్ ఎఫ్‌సీ గోవా

SONY SIX

05.30 ఎన్‌బీఏ రెగ్యులర్ సీజన్ 2017/18: క్లేవ్‌ల్యాండ్ వర్సెస్ పోర్ట్‌ల్యాండ్ లైవ్
07.30 ఎన్‌బీఏ రెగ్యులర్ సీజన్ 2017/18: ఫీనిక్స్ వర్సెస్ అట్లాంటా లైవ్
10.00 గ్రేట్ సెంచరీస్: స్టీవ్ స్మిత్
13.30 కేఎఫ్‌సీ టీ20 బిగ్ బ్యాష్ లీగ్ 2017/18: మెల్‌బోర్న్ రెనెగేడ్స్ వర్సెస్ సిడ్నీ సిక్సర్స్ లైవ్



సోనీ సిక్స్
ఉ.05.30: ఎన్‌బీఏ రెగ్యులర్ సీజన్ 2017/ 18: క్లేవ్‌ల్యాండ్ × పోర్ట్‌ల్యాండ్ లైవ్




సోనీ సిక్స్
ఉ.07.30: ఎన్‌బీఏ రెగ్యులర్ సీజన్ 2017/18: ఫీనిక్స్ వర్సెస్ అట్లాంటా లైవ్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 పాండు
ఉ.09.30 కొడుకు
మ.12.00 అన్నయ్య
సా.06.00 నాయకుడు
రా.09.00 శ్రీరామ్



మూవీస్ నౌ
ఉ.08.55 థోర్
మ.01.35 ద మాస్క్
మ.03.15 డై అనదర్ డే
సా.05.30 ఫైనల్ డెస్టినేషన్ 3
రా.09.00 రష్ అవర్ 3




హెచ్‌బీవో
ఉ.06.00 మునిచ్
ఉ.08.47 ద అకౌంటెంట్
మ.01.47 టవర్ ఆఫ్ డెత్
సా.05.01 ఐరన్ మ్యాన్
రా.09.00 సూసైడ్ స్క్వాడ్



స్టార్ మూవీస్
ఉ.08.16 ద వోల్వరిన్
ఉ.10.40 జూటాపియా
మ.12.38 ప్రిడేటర్
సా.04.43 కుంగ్‌ఫు పాండా 3
రా.09.00 స్పైడర్-మ్యాన్



మా మూవీస్
ఉ.07.00 రామదండు
ఉ.09.00 ఎస్.పి.పరశురాం
మ.12.00 మొదటి సినిమా
సా.06.00 నువ్వు లేక నేను లేను
రా.09.00 మన్మథ



జీ సినిమా
ఉ.04.45 షాదీ సే పెహ్లే
ఉ.08.30 దిల్‌దార్: ద ఆర్య
ఉ.11.28 హసీనా మాన్ జాయేగీ
రా.09.00 బిజినెస్‌మ్యాన్ 2
రా.11.54 త్రిపుర

వెండితెర తెలుగు/ఇంగ్లిష్/హిందీ



2 కంట్రీస్: ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) ఉ.10.35, సా.4.20, రా.10.25; ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) ఉ.10.20, మ.1.30, రా.7.50, 11.00; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) ఉ.10.40, సా.4.30; అంజలి (సికింద్రాబాద్) 11.15, 2.15, 6.15, 9.15; అంబ (మెహదీపట్నం) 11.30, 2.30, 6.30, 9.30; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) ఉ.10.50, సా.4.30; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) ఉ.10.35, మ.1.40, రా.7.45; సినీపొలీస్ (కూకట్‌పల్లి) మ.1.15, రా.7.30; సినీపొలీస్ (మల్కాజ్‌గిరి) మ.12.45, సా.6.55; సినీపొలీస్ (అత్తాపూర్) సా.4.40, రా.10.20; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.50, రా.7.50; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) మ.1.15, మ.3.55; కోణార్క్ (దిల్‌సుఖ్‌నగర్) 11.15, 2.15, 6.15, 9.15; కళ్యాణి (బోయిన్‌పల్లి) 11.00, 2.00, 6.00, 9.00; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) ఉ.10.30, సా.4.55; లక్ష్మీ (శంషాబాద్) 11.30, 2.30, 6.15, 9.15; లక్ష్మీకళ (మూసాపేట్) 11.15, 2.45, 6.15, 9.45; మెట్రో సినిమా (బహదూర్‌పుర) 11.30, 2.30, 6.00, 9.00; ప్రసాడ్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) ఉ.11.00, సా.5.00, రా.11.00; పి.వి.ఆర్. సెంట్రల్ మ.1.30, రా.7.20; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.11.20, సా.4.20, రా.10.40; పి.వి.ఆర్. ఇనార్బిట్ మాల్ ఉ.11.00, రా.7.45; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) ఉ.10.30, రా.7.25; రాఘవేంద్ర (మల్కాజ్‌గిరి) 11.15, 2.15, 6.15, 9.15; శివగంగ (దిల్‌సుఖ్‌నగర్) ఉ.11.00, సా.6.00; స్వప్న (కాటేదాన్) 11.30, 2.30, 6.15, 9.15; శివపార్వతి (కూకట్‌పల్లి) 11.15, 2.30, 6.15, 9.30; సత్యం (అమీర్‌పేట్) 11.45, 2.45, 6.45, 9.45; శ్రీదేవి (ఆర్.సి.పురం) 11.15, 2.15, 6.15, 9.15; శ్రీనివాస (ఉప్పల్) 11.15, 2.15, 6.15, 9.15; శ్రీసాయిపూజ (సూరారం) 11.00, 2.00, 6.00, 9.00; శ్రీదేవి (చిలకలగూడ) 11.30, 2.30, 6.30, 9.30; సూపర్ (బాలాపూర్) ఉ.11.00, మ.2.00; శ్రీప్రేమ (తుక్కుగూడ) 11.00, 2.00, 6.00, 9.00; ఎస్.వి.సి. మహాలక్ష్మి (కొత్తపేట్) 11.00, 2.00, 6.00, 9.00; శ్రీరమణ (అంబర్‌పేట్) 11.00, 2.00, 6.00, 9.00; స్వప్న (అబిడ్స్) 11.30, 2.30, 6.00, 9.15; శ్రీమయూరి (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.00, 6.00, 9.00; విష్ణు (వనస్థలిపురం) 11.15, 2.15, 6.15, 9.15; యాదగిరి 11.30, 2.30, 6.00, 9.00; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) ఉ.11.00, మ.2.30, సా.6.00;



ఒక్క క్షణం: ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) ఉ.10.40, మ.1.40, సా.4.20, రా.7.35, 10.20; ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) ఉ.10.35, మ.1.40, సా.4.25, రా.7.35, 10.35; ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) ఉ.10.40, మ.1.30, రా.7.25; ఆరాధన (తార్నాక) 11.00, 2.00, 6.00, 9.00; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) ఉ.11.00, సా.4.30; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) ఉ.11.00, సా.4.30; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) ఉ.10.25, మ.1.20, రా.7.25, 10.20; సినీపొలీస్ (కూకట్‌పల్లి) ఉ.10.30, మ.1.45, రా.7.30; సినీపొలీస్ (మల్కాజ్ గిరి) ఉ.10.00, సా.4.10, రా.7.45; సినీపొలీస్ (అత్తాపూర్) ఉ.10.30, మ.1.20, రా.7.10; ఇంద్ర (కర్మాన్‌ఘాట్) 12.00, 3.00, 7.00, 10.00; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.50, మ.3.30, రా.11.00; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.10.00, మ.3.10, రా.11.00; లక్ష్మీకళ (మూసాపేట్) 11.00, 2.30, 6.00, 9.30; మల్లికార్జున (కూకట్‌పల్లి) మ.1.15, రా.8.00; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) ఉ.10.45, మ.2.00, రా.8.00, 11.00; ప్రసాడ్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) ఉ.11.30, సా.5.15, రా.11.00; పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ ఉ.11.00, సా.4.30, రా.11.00; పి.వి.ఆర్. సినీప్లెక్స్ (బంజారాహిల్స్) ఉ.10.35, రా.7.25; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.10.30, మ.1.45, రా.7.45, 11.00; పి.వి.ఆర్. ఫోరమ్ మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.00, మ.1.15, సా.4.30, రా.7.45, 11.00; రాఘవేంద్ర (మల్కాజ్‌గిరి) 11.15, 2.15, 6.15, 9.15; రుక్మిణి (పటాన్‌చెరు) 11.00, 2.00, 6.00, 9.00; రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) ఉ.10.30, సా.4.35, రా.10.25; రాజధాని (దిల్‌సుఖ్‌నగర్) 11.15, 2.15, 6.15, 9.15; శ్రీరమణ (అంబర్‌పేట్) 11.00, 2.00, 6.00, 9.00; షా (హెచ్.ఎం.టి.చింతల్) ఉ.11.15, సా.6.15; శివగంగ (దిల్‌సుఖ్‌నగర్) మ.2.00; స్వప్న (కాటేదాన్) ఉ.11.15, మ.2.15, రా.9.00; సూపర్ (బాలాపూర్) సా.6.00, రా.9.00; శారద (కాప్రా) 11.00, 2.00, 6.00, 9.00; సంధ్య (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.00, 6.00, 9.00; స్వప్న (అబిడ్స్) 11.30, 2.30, 6.00, 9.00; స్వప్న (కాటేదాన్) 11.15, 2.15, 6.00, 9.00; వెంకటాద్రి (దిల్‌సుఖ్‌నగర్) 11.15, 2.15, 6.15, 9.15; విజేత (బోరబండ) 11.00, 2.00, 6.00, 9.00; విమల్ (బాలానగర్) 11.00, 2.00, 6.00, 9.00; శ్రీదేవి (ఆర్.సి.పురం) 11.15, 2.15, 6.15, 9.15; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) ఉ.11.15, సా.6.00, రా.9.15; తాళ్లూరి థియేటర్స్ (కుషాయిగూడ) 11.00, 2.00, 6.00, 9.00;



MCA (మిడిల్ క్లాస్ అబ్బాయి): ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) ఉ.10.30, మ.1.25, సా.4.30, రా.7.25, 10.30; ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) ఉ.10.40, సా.4.20, రా.7.20, 10.20; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) ఉ.10.30, మ.1.30, సా.4.20, రా.7.30, 10.30; ఆరాధన (తార్నాక) 11.00, 2.00, 6.00, 9.00; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) ఉ.10.30, మ.1.50, సా.4.40, రా.7.30, 10.30; భ్రమరాంబ (కూకట్‌పల్లి) 11.15, 2.30, 6.15, 9.30; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) ఉ.10.10, 10.30, మ.1.30, సా.4.30, రా.7.20, 7.30, 10.30; భుజంగ (జీడిమెట్ల) 11.00, 2.00, 6.00, 9.00; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) ఉ.10.30, సా.4.20, రా.7.30, 10.20; సినీపొలీస్ (కూకట్‌పల్లి) ఉ.10.15, మ.1.50, రా.10.45; సినీపొలీస్ (మల్కాజ్‌గిరి) ఉ.9.45, మ.1.10, 3.55, రా.7.55, 10.15; సినీపొలీస్ (అత్తాపూర్) ఉ.10.20, మ.2.15, సా.4.10, రా.7.50, 10.20; జగదాంబ (ఘట్‌కేసర్) 11.00, 2.00, 6.00, 9.00; గణేశ్ (శంషాబాద్) 11.30, 2.30, 6.15, 9.15; గెలాక్సీ సినిమా (టోలిచౌకి) 11.00, 2.00, 6.00, 9.00; గోకుల్ (ఎర్రగడ్డ) 11.30, 2.30, 6.30, 9.30; కృష్ణ సినిమా (నాగారం) 11.00, 2.00, 6.00, 9.00; కృష్ణ (అలియాబాద్) 11.00, 2.00, 6.00, 9.00; హైటెక్ (మాదాపూర్) 11.00, 2.00, 6.00, 9.00; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) మ.1.30, సా.4.30, రా.7.30, 11.00; మహేశ్వరి (మహేశ్వరం) 11.00, 2.00, 6.00, 9.00; మెగా (దిల్‌సుఖ్‌నగర్) 11.15, 2.15, 6.15, 9.15; మంజు (సికింద్రాబాద్) 11.00, 2.00, 6.00, 9.00; జ్యోతి (ఐడీఏ బొల్లారం) 11.00, 2.00, 6.00, 9.00; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.00, మ.1.40, సా.4.15, రా.7.05, 10.40; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.9.20, మ.12.15, సా.4.30, రా.7.30, 10.30; లక్ష్మీకళ (మూసాపేట్) ఉ.11.30, మ.2.40, సా.6.20, రా.9.30; ప్రసాడ్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) ఉ.10.00, మ.12.45, 3.30, సా.6.00, రా.8.35, 11.15; పి.వి.ఆర్. సినీప్లెక్స్ (బంజారాహిల్స్) ఉ.10.00, రా.7.30, 11.00; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.10.05, మ.1.25, సా.4.20, రా.7.55, 10.50; పి.వి.ఆర్. ఇనార్బిట్ మాల్ ఉ.10.00, మ.1.05, సా.4.10, రా.7.15, 10.20; పద్మావతి సినీప్లెక్స్ (కాచిగూడ) 11.30, 2.30, 6.00, 9.15; పి.వి.ఆర్. ఫోరమ్ మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.05, 11.05, మ.1.10, సా.4.50, రా.7.55, 10.30, 11.00; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) ఉ.10.40, మ.1.40, రా.7.35, 10.35; రామకృష్ణ (అబిడ్స్) 11.30, 2.30, 6.00, 9.15; శివశక్తి (కాప్రా) 11.00, 2.00, 6.00, 9.00; షా (హెచ్.ఎం.టి.చింతల్) మ.2.30, రా.9.30; సుదర్శన్ (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.15, 5.45, 9.15; శ్రీలక్ష్మి (కర్మన్‌ఘాట్) 12.00, 3.00, 7.00, 10.00; శ్రీలత (ఆర్.సి.పురం) 11.15, 2.15, 6.15, 9.15; శ్రీకృష్ణ (ఉప్పల్) 11.15, 2.15, 6.15, 9.15; శ్రీలక్ష్మీకళామందిర్ (అల్వాల్) 11.30, 2.30, 6.30, 9.30; సెన్సేషన్ సన్‌షైన్ (ఖైరతాబాద్) 11.00, 2.00, 6.00, 9.00; సుష్మ (వనస్థలిపురం) 11.15, 2.15, 6.15, 9.15; ఎస్.వి.సి. మహాలక్ష్మి (కొత్తపేట్) 11.00, 2.00, 6.00, 9.00; ఎస్.వి.సి. ఈశ్వర్ 11.00, 2.00, 6.00, 9.00; స్వప్న (కాటేదాన్) ఉ.11.15, మ.2.15, రా.9.00; షా (హెచ్.ఎం.టి.చింతల్) 11.30, 2.30, 6.15, 9.30; శివగంగ (దిల్‌సుఖ్‌నగర్) 11.00, 2.00, 6.00, 9.00; శివరంజని డీలక్స్ (ఇస్నాపూర్) 11.00, 2.00, 6.00, 9.00; సెలెక్ట్ (మచ్చబొల్లారం) 12.00, 3.00, 7.00, 10.00; సంతోష్ (ఇబ్రహీంపట్నం) 11.00, 2.00, 6.00, 9.00; ఎస్.వి.సి. సంగీత 11.15, 2.15, 6.00, 9.00; వెంకటేశ్వర సినీస్క్వేర్ (పటాన్‌చెరువు) 11.00, 2.00, 6.00, 9.00; శ్రీరాములు (మూసాపేట్) 11.30, 2.30, 6.30, 9.30; శ్రీసాయిరాం (మల్కాజ్‌గిరి) 11.15, 2.15, 6.15, 9.15; విశ్వనాథ్ (కూకట్‌పల్లి) 11.45, 2.45, 6.45, 9.45; విజేత (బోరబండ) 11.00, 2.00, 6.00, 9.00; వైజయంతి (నాచారం) 11.00, 2.00, 6.00, 9.00; వెంకటసాయి (కీసర) 11.00, 2.00, 6.00, 9.00; వెంకటేశ్వర (మేడ్చల్) 11.00, 2.00, 6.00, 9.00; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) ఉ.10.30, మ.1.40, సా.4.40, రా.7.40, 10.50; తాళ్లూరి థియేటర్స్ (కుషాయిగూడ) 11.00, 2.00, 6.00, 9.00; టాకీటౌన్ 11.00, 2.15, 6.00, 9.15;



హలో: అంబ 11.30, 2.30, 6.30, 9.30; ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) మ.1.40, సా.4.45, రా.7.40; ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) మ.1.45, సా.4.50, రా.7.40, 10.40; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) మ.1.50, రా.7.45, 10.40; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) మ.1.45, రా.7.15, 10.00; సినీపొలీస్ (మల్కాజ్‌గిరి) ఉ.10.45, సా.5.00, రా.11.00; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) మ.1.50, సా.4.50, రా.7.40, 10.35; సినీపొలీస్ (కూకట్‌పల్లి) ఉ.11.00, సా.5.00, రా.11.00; సినీపొలీస్ (అత్తాపూర్) ఉ.10.40, సా.4.20, రా.7.25; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.2.00, సా.5.20, రా.10.30; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) మ.1.05, రా.7.10; జ్యోతి (ఆర్.సి. పురం) 11.15, 2.15, 6.15, 9.15; మిరాజ్ శాలిని శివాని ఉ.10.30, సా.4.45, రా.11.00; నర్తకి (అల్వాల్) 11.30, 2.30, 6.30, 9.30; నాగేంద్ర (కర్మన్‌ఘాట్) 12.00, 3.00, 7.00, 10.00; ప్రసాడ్స్ మల్టీప్లెక్స్ ఉ.10.00, మ.3.30, రా.8.45, 11.15; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.10.40, సా.4.50, రా.7.40, 10.30; పి.వి.ఆర్. ఫోరమ్ మాల్ ఉ.10.00, మ.1.35, సా.4.25, రా.8.00, 10.50; ప్రతాప్ (లంగర్‌హౌస్) 11.00, 2.00, 6.00, 9.00; పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ ఉ.10.40, సా.5.25, రా.8.10, 10.50; రంగ (జీడిమెట్ల) 11.00, 2.00, 6.00, 9.00; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) మ.1.50, సా.4.45, రా.7.45; రాజ్యలక్ష్మి (ఉప్పల్) 11.00, 2.00, 6.00, 9.00; రాఘవేంద్ర (మల్కాజ్‌గిరి) 11.15, 2.15, 6.15, 9.15; రాజధాని (దిల్‌సుఖ్‌నగర్) 11.00, 2.00, 6.00, 9.00; ప్రశాంత్ 11.00, 2.00, 6.00, 9.00; షెహన్‌షా (చింతల్) మ.2.45, సా.6.30; స్వప్న (కాటేదాన్) ఉ.11.15, సా.6.00; శివగంగ (దిల్‌సుఖ్‌నగర్) రా.9.00; సంపూర్ణ (వనస్థలిపురం) 11.15, 2.15, 6.15, 9.15; శాంతి (నారాయణగూడ) 11.00, 2.00, 6.00, 9.00; టాకీటౌన్ మ.2.45, సా.6.15, రా.9.30;

గృహం: టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) మ.1.30, రా.10.40;

ఖాకి: టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) సా.4.40, రా.10.30;

మళ్ళీరావా: ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) రా.7.50; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) సా.4.50; పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ సా.5.05; ప్రసాడ్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్. గార్డెన్స్) మ.2.15; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) సా.4.50; దేవి (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.15, 5.45, 9.15;

హిందీ

టైగర్ జిందా హై:



ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) మ.1.45, రా.10.35; ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) ఉ.10.30, మ.1.40, సా.4.40, రా.7.30, 10.40; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) ఉ.10.35, మ.1.30, సా.4.30, రా.7.35, 10.25; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) మ.1.40, రా.7.45, 10.45; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) ఉ.11.00, మ.1.00, సా.4.30, రా.7.20, 10.35; సినీపొలీస్ (అత్తాపూర్) ఉ.9.00, 10.50, మ.12.15, 3.30, సా.6.45, రా.7.10,10.30; సినీపొలీస్ (మల్కాజ్‌గిరి) ఉ.9.30, మ.1.10, సా.4.15, రా.7.10, 10.50; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) మ.1.25, సా.4.40, రా.10.45; సినీపొలీస్ (కూకట్‌పల్లి) ఉ.10.30; పి.వి.ఆర్. సినీప్లెక్స్ (బంజారాహిల్స్) మ.1.05, సా.4.20, రా.11.00; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.20, మ.1.00, 2.05, సా.4.45, 6.45, రా.7.20, 10.00, 10.45; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.9.15, మ.12.30, 3.45, సా.6.25, రా.7.00, 9.40, 10.20; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) ఉ.10.15, మ.1.15, రా.7.30, 10.30; ముక్తా ఎ2 రామకృష్ణ (అబిడ్స్) 11.30, 2.30, 6.00, 9.15; పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ ఉ.10.45, మ.1.30, సా.4.45, రా.7.25, 10.40, 11.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) ఉ.10.30, మ.1.30, సా.4.30, రా.7.30, 10.30; ప్రసాద్స్ లార్జ్‌స్క్రీన్ సా.5.00, రా.8.00, 11.00; ప్రియ (మల్లేపల్లి) 12.00, 3.00, 6.45, 9.45; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.10.00, మ.1.00, సా.4.30, రా.7.25, 11.00; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.10, 11.15, మ.1.00, 2.10, సా.4.35, రా.7.05, 7.25, 10.30, 11.00; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) మ.1.25, సా.4.25, రా.10.25; షా (హెచ్.ఎం.టి. చింతల్) రా.9.45; సంధ్య (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.00, 6.00, 9.00; శ్రీరామ (బహదూర్‌పుర) 11.30, 2.30, 6.00, 9.00; శ్రీసాయిరాజ (ముషీరాబాద్) 11.30, 2.30, 6.00, 9.00; స్వప్న (కాటేదాన్) రా.9.00; శివగంగ (దిల్‌సుఖ్‌నగర్) రా.9.15; తారకరామ (కాచిగూడ) 11.15, 2.15, 5.45, 9.00; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) ఉ.11.00, మ.2.15, రా.9.15;

ఫక్రీ రిటర్న్స్:
టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) ఉ.11.00;

ఇంగ్లిష్

జుమాంజీ: వెల్కమ్ టు ద జంగిల్: బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) మ.2.20, సా.5.00, రా.10.20; సినీపొలీస్ (అత్తాపూర్) ఉ.11.40, మ.2.05, సా.4.55, రా.7.50, 10.35; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.11.05, మ.2.45, రా.7.40, 10.10; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) మ.12.10, 2.45, రా.7.40, 10.10; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) ఉ.11.25, సా.4.30, రా.7.00, 10.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) ఉ.10.00, మ.2.35, సా.6.15; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.11.20, మ.2.00, సా.4.40, రా.10.40; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.11.15, మ.2.00, 2.40, సా.5.20, రా.8.00, 10.40; పి.వి.ఆర్. సినీప్లెక్స్ (బంజారాహిల్స్) ఉ.10.20, సా.4.30, రా.7.40; పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ ఉ.11.10, మ.1.50, సా.5.05, రా.7.50, 10.30;

ద గ్రేటెస్ట్ షోమ్యాన్:
బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) రా.7.40; సినీపొలీస్ (అత్తాపూర్) సా.5.30, రా.11.00; సినీపొలీస్ (మల్కాజ్‌గిరి) సా.4.50, రా.10.55; సినీపొలీస్ (కూకట్‌పల్లి) రా.10.15; పి.వి.ఆర్. సినీప్లెక్స్ (బంజారాహిల్స్) సా.4.40; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.40, రా.8.10; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.10.45, సా.5.20; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) మ.2.00; పి.వి.ఆర్. సెంట్రల్ మ.2.45, రా.8.30; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) మ.1.50, రా.8.05; పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ మ.2.20, రా.8.15;

వండర్: పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ సా.4.45; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.1.00; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) సా.5.35;

స్టార్ వార్స్: ఐనాక్స్ (బంజారాహిల్స్) సా.4.45; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) రా.10.50;

కోకో: పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ మ.2.15; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) సా.5.05;



మ్యాచ్‌లో తలపడుతున్న తెలంగాణ, అస్సాం మహిళల జట్లు



ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ జట్ల మధ్య మ్యాచ్‌లోని దృశ్యం

తెలంగాణ జట్ల నిష్క్రమణ

జాతీయ కబడ్డీ చాంపియన్‌షిప్

సాక్షి, హైదరాబాద్: జాతీయ సీనియర్ కబడ్డీ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ పురుషుల, మహిళల జట్లు లీగ్ దశలోనే నిష్క్రమించాయి. మహిళల జట్టు ఆడిన మూడు మ్యాచ్‌ల్లో ఒక మ్యాచే గెలుపొందగా... రెండింట ఓడింది. పురుషుల జట్టు ఒక్కో గెలుపు, ఓటమిలతో పాటు మరో మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. అయితే పాయింట్ల సగటులో వెనుకబడటంతో నాకౌట్‌కు అర్హత సంపాదించలేకపోయింది. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో జరుగుతున్న ఈ పోటీల్లో రైల్వేస్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓటమి పాలైన ఆంధ్రప్రదేశ్... ఛత్తీస్‌గఢ్‌తో జరిగిన రసవత్తర పోరులో ఒక్క పాయింట్ తేడాతో గెలుపొందింది. చివరి క్షణం వరకు నువ్వా నేనా అన్నట్టు సాగిన ఈ మ్యాచ్‌లో ఆంధ్ర జట్టు 44–43తో విజయాన్ని దక్కించుకుంది. ఇతర మ్యాచ్‌ల్లో ఉత్తరాఖండ్ 51–23తో పంజాబ్‌పై, రాజస్తాన్ 45–43తో జార్ఖండ్‌పై, హిమాచల్ ప్రదేశ్ 44–18తో బీఎస్‌ఎన్‌ఎల్‌పై, బిహార్ 39–27తో తమిళనాడుపై, ఒడిశా 49–39తో అస్సాంపై, గుజరాత్ 44–37తో పాండిచ్చేరిపై, పంజాబ్ 60–15తో త్రిపురపై, బిహార్ 45–43తో చండీగఢ్‌పై, బీఎస్‌ఎన్‌ఎల్ 41–34తో మణిపూర్‌పై, రైల్వేస్ 45–15తో ఆంధ్రప్రదేశ్‌పై, మహారాష్ట్ర 68–20తో గుజరాత్‌పై విజయం సాధించాయి.

మహిళల మ్యాచ్‌ల ఫలితాలు: హరియాణా 65–10తో పాండిచ్చేరిపై, ఉత్తరప్రదేశ్ 27–26తో పశ్చిమ బెంగాల్‌పై, కేరళ 17–13తో పంజాబ్‌పై, కర్ణాటక 20–19తో చండీగఢ్‌పై, హిమాచల్‌ప్రదేశ్ 39–21తో ఢిల్లీపై, గుజరాత్ 35–11తో ఉత్తరాఖండ్‌పై, మధ్యప్రదేశ్ 54–27తో జార్ఖండ్‌పై గెలుపొంది ముందంజ వేశాయి.



గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో ఈనెల 8 నుంచి జరుగనున్న తెలంగాణ అంతర్ జిల్లా సబ్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ బ్రోచర్‌ను విడుదల చేస్తున్న రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ (శాట్స్) చైర్మన్ ఎ.వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు

'నిధులు మంజూరు చేయండి'

సాక్షి, హైదరాబాద్: ఖేలో ఇండియా జాతీయ స్కూల్ గేమ్స్ (అండర్–17)లో పాల్గొనే రాష్ట్ర క్రీడాకారుల కోసం నిధులు మంజూరు చేయాల్సిందిగా... పాఠశాల విద్యా సంచాలకులు జి. కిషన్‌కు 'శాట్స్' చైర్మన్ ఎ.వెంకటేశ్వర్ రెడ్డి లేఖ రాశారు. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 8 వరకు ఢిల్లీలో జరుగనున్న ఈ గేమ్స్ కోసం తెలంగాణ నుంచి 74 మంది క్రీడాకారులు ఎంపికయ్యారు. వారికి 21 రోజుల పాటు శిక్షణ ఇచ్చేందుకు అవసరమయ్యే రూ. 4.38 లక్షలను విడుదల చేయాల్సిందిగా లేఖలో పేర్కొన్నారు. ఏడు వ్యక్తిగత విభాగాలతో పాటు మూడు జట్టు విభాగాల్లో జరుగనున్న ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ చూపిన క్రీడాకారులు ఎనిమిదేళ్ల పాటు రూ. 5 లక్షల స్కాలర్‌షిప్ పొందనున్నారు.

జాతీయ సైక్లింగ్ పోటీలకు చీఫ్ కమిషనర్‌గా దత్తాత్రేయ



సాక్షి, హైదరాబాద్: జాతీయ సైక్లింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు చీఫ్ కమిషనర్‌గా తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ సంఘం ప్రధాన కార్యదర్శి కె.దత్తాత్రేయ నియమితులయ్యారు. ఈ పోటీలు మంగళవారం న్యూఢిల్లీలో మొదలయ్యాయి. దక్షిణ మధ్య రైల్వేలో పనిచేస్తున్న దత్తాత్రేయ న్యూఢిల్లీలోనే జరిగే జాతీయ ట్రాక్ సైక్లింగ్ పోటీలను కూడా పర్యవేక్షిస్తారు.

5 నుంచి ఓయూ జట్ల సెలక్షన్స్

సాక్షి, హైదరాబాద్: ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ) జిమ్నాస్టిక్స్, మల్కంబ్ జట్ల (పురుషుల, మహిళల) సెలెక్షన్ ట్రయల్స్ ఈ నెల 5న సాయంత్రం 4 గంటల నుంచి సరూర్‌నగర్ స్టేడియంలో జరుగుతాయి. ఆసక్తిగల క్రీడాకారులు తగిన ధ్రువ పత్రాలతో శాట్స్ జిమ్నాస్టిక్స్ కోచ్ రవీందర్‌ను వేదిక వద్ద సంప్రదించాలి. ఓయూ ఫెన్సింగ్ పురుషుల, మహిళల జట్ల ఎంపిక ఎల్బీ స్టేడియంలోని ఫెన్సింగ్ హాల్‌లో ఉదయం 10 గంటల నుంచి జరుగనుంది. ఆసక్తిగల ఫెన్సర్లు తమ ధ్రువపత్రాలతో ఫెన్సింగ్ కోచ్ భవాని ప్రసాద్‌ను సంప్రదించాలి. ఉస్మానియా యూనివర్సిటీ పురుషుల హాకీ జట్టు శిక్షణ, ఎంపిక కార్యక్రమం ఈ నెల 10న సాయంత్రం 3.30 నిమిషాల నుంచి ఓయూ హాకీ గ్రౌండ్‌లో ప్రారంభం కానుంది. ఆసక్తిగల హాకీ ఆటగాళ్లు తగిన ధ్రువ పత్రాలతో బలరామ్ రెడ్డిని సంప్రదించాలి.



పీబీఎల్‌లో భాగంగా ముంబై రాకెట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 'ఇండియన్ ప్లేయర్ ఆఫ్ ది డే' అవార్డు పొందిన హైదరాబాద్ అమ్మాయి, బెంగళూరు బ్లాస్టర్స్ ప్లేయర్ సిక్కి రెడ్డి

హైదరాబాద్ జట్లకు మిశ్రమ ఫలితాలు

ముంబై: జాతీయ సబ్ జూనియర్ అంతర్ రాష్ట్ర క్యారమ్ టోర్నీలో హైదరాబాద్ జట్లకు మిశ్రమ ఫలితాలు లభించాయి. బాలుర టీమ్ విభాగంలో హైదరాబాద్ జట్టు 2–1తో గోవాపై విజయం సాధించింది. జూనియర్ బాలికల టీమ్ విభాగంలో హైదరాబాద్ జట్టు 0–3తో ఉత్తరప్రదేశ్ చేతిలో ఓడింది. ఇదే వేదికపై జరుగుతోన్న అఖిల భారత మహిళా ఫెడరేషన్ కప్ క్యారమ్ టోర్నీలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఏ. భవాని-ఎస్‌కే హుస్నా జోడీ 25–16, 7–25, 11–25తో నిధీ గుప్తా-తుబా సెహర్ (చండీగఢ్) జంట చేతిలో ఓడింది.



జాతీయ సీనియర్ హాకీ చాంపియన్‌షిప్‌లో పాల్గొననున్న తెలంగాణ పురుషుల జట్టుకు కిట్లను అందజేస్తున్న తెలంగాణ హాకీ సంఘం అధ్యక్షుడు సరల్ తల్వార్, కార్యదర్శి ముకేశ్ కుమార్

భవిష్యం

మేషం: వ్యయ ప్రయాసలు. బంధువులతో మాటపట్టింపులు. దేవాలయాలు సందర్శిస్తారు. అనుకోని ఖర్చులు. వృత్తి, వ్యాపారాలలో ఇబ్బందులు.

వృషభం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. మిత్రుల నుంచి ధనలాభం. విలువైన వస్తువులు సేకరిస్తారు. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు పనిభారం తగ్గుతుంది.



మిథునం: ఆదాయానికి మించి ఖర్చులు చేస్తారు. పనుల్లో జాప్యం జరగవచ్చు. కష్టపడ్డా ఫలితం ఉండదు. కుటుంబ సభ్యులతో విభేదాలు రావచ్చు. వ్యాపార, ఉద్యోగాలు మందకొడిగా సాగే అవకాశం ఉంది.

కర్కాటకం: విద్యార్థులకు అనుకూల సమాచారం. విందువినోదాలు. కార్యసిద్ధి. పరిచయాలు పెరుగుతాయి. వ్యాపారాలలో ఊహించని లాభాలు. ఉద్యోగులకు పదోన్నతులు.

సింహం: మిత్రులతో కలహాలు. కొత్త రుణాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలు, ఉద్యోగాలు నిరాశ పరుస్తాయి.

కన్య: దూరపు బంధువుల కలయిక. విందు వినోదాలు. చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. శుభవార్తలు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

తుల: సన్నిహితులతో వివాదాలుసర్దుబాటు కాగలవు. ఆర్థికాభివృద్ధి. పనుల్లో పురోగతి. శుభకార్యాలకు హాజరవుతారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

వృశ్చికం: ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యయప్రయాసలు. కుటుంబసభ్యులతో వివాదాలు. వృత్తి, వ్యాపారాలు సాధారణంగా ఉంటాయి.

ధనుస్సు: మిత్రులతో మాటపట్టింపులు. శ్రమాధిక్యం. పనులు ముందుకు సాగవు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వృత్తి, వ్యాపారాలలో చికాకులు పెరుగుతాయి.

మకరం: ఇంటాబయటా అనుకూలం. కొత్త విషయాలు తెలుసుకుంటారు. పరిచయాలు పెరుగుతాయి. ఉద్యోగులు సమర్థత చాటుకుంటారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి.

కుంభం: వ్యవహారాలలో విజయం. ఆహ్వానాలు రాగలవు. ఆస్తి వివాదాల నుంచి విముక్తి. సంఘంలో గౌరవం. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొత్త అవకాశాలు.

మీనం: మిత్రులతో కలహాలు. దూర ప్రయాణాలు. కుటుంబంలో ఒత్తిడులు. ఆలయాల సందర్శన. వ్యాపారులకు ఒత్తిళ్లు. ఉద్యోగులు పనిభారంతో సతమతమవుతారు.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం

తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 15 కంపార్ట్‌మెంట్లు నిండాయి .

సాయంత్రం 6గంటలకు
అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	-	ఖాళీ లేవు
రూ.50 గదులు	-	05 ఖాళీ
రూ.100 గదులు	-	20 ఖాళీ
రూ.500 గదులు	-	ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ	-	ఖాళీ లేవు
వసంతోత్సవం	-	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	-	ఖాళీ లేవు

బుధవారం ప్రత్యేక సేవ :
సహస్రకలశాభిషేకం

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవుల్లో ఓ మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈశాన్య రాష్ట్రాలు, తమిళనాడు, కేరళల్లోని దక్షిణ తీర ప్రాంతాల్లో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది. ఉత్తర, వాయవ్య భారతం, తూర్పు రాష్ట్రాలు, ఢిల్లీలో దట్టమైన నుంచి అతి దట్టమైన పొగ మంచు ఆవరించి ఉంటుంది. వాయవ్య భారతంలో చలిగాలులు వేచే అవకాశం ఉంది.

హైదరాబాద్ వాతావరణం

గరిష్టం కనిష్టం
29.6°/15.8°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	17.7	08.4
కోల్‌కతా	24.8	15.0
బెంగళూరు	29.0	17.8
ముంబై	28.7	14.1
చెన్నై	30.6	22.4

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
అనంతపురం	33.2/17.3	విజయవాడ	30.2/20.0
గుంటూరు	33.0/15.2	వరంగల్	30.1/16.0
కర్నూలు	32.5/18.7	ఆదిలాబాద్	30.1/07.4
మహబూబ్‌నగర్	32.3/18.0	ఏలూరు	29.8/20.9
కడప	32.2/18.0	రాజమండ్రి	29.8/20.9
ఒంగోలు	31.6/22.1	తాడేపల్లిగూడెం	29.8/20.9
నెల్లూరు	31.5/22.5	కాకినాడ	29.7/21.5
మెదక్	31.3/12.0	హైదరాబాద్	29.6/15.8
చిత్తూరు	31.2/18.4	రంగారెడ్డి	29.6/15.8
తిరుపతి	31.2/18.4	నల్లగొండ	29.4/15.0
ఖమ్మం	31.0/14.4	విశాఖపట్నం	29.0/21.4
నిజామాబాద్	30.9/14.8	శ్రీకాకుళం	27.0/17.5
కరీంనగర్	30.5/13.3	విజయనగరం	27.0/17.5

నగరంలో నేడు

- **అవధాన కవిత్వం**
  సా.6.30గంటలకు, త్యాగరాయ గానసభ, చిక్కడపల్లి
- **సృజన జాతీయ నృత్యోత్సవాలు**
  సా.5.30 గంటలకు, ఎన్టీఆర్ ఆడిటోరియం, నాంపల్లి
- **సావిత్రీబాయి పూలే జయంతి ఉత్సవ ర్యాలీ**
  ఉ.10.30గంటలకు, అంబేద్కర్ విగ్రహం, ట్యాంక్‌బండ్
- **టాంగో డ్యాన్స్ వర్క్‌షాప్**
  సా.5.30గంటలకు, లామాకాన్, బంజారాహిల్స్
- **షార్ట్‌ఫిల్మ్‌పై స్క్రీనింగ్**
  రా.7.30గంటలకు, లామాకాన్, బంజారాహిల్స్

సమాచారం

19 నుంచి రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ టోర్నీ

క్రీడాకారుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం



టోర్నమెంట్ బ్రోచర్ విడుదల చేస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

మలక్‌పేట: దిల్‌సుఖ్‌నగర్ షటిల్ ప్లేయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 19 నుంచి 25 వరకు రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ గౌరవ చైర్మన్‌సామ ప్రభాకర్‌రెడ్డి, అధ్యక్షుడు కరెడ్ల శ్రీనివాస్ రావు తెలిపారు. మంగళవారం మూసారంబాగ్ డివిజన్ ఎస్‌బీహెచ్ కాలనీలోని షటిల్‌ప్లేయర్స్ గ్రౌండ్స్‌లో ఆర్గనైజర్స్‌తో కలిసి టోర్నమెం ట్ బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టోర్నమెంట్‌లో మేన్స్ డబుల్స్‌కు పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 19 ప్లస్, 35 ప్లస్,45 ప్లస్ వయసు కలిగిన క్రీడాకారుల (నాన్ మెడలిస్టిక్) నుంచి దరఖాస్తులను కోరుతున్నామన్నారు. ఆసక్తి కలిగిన వారు ఈనెల 16లోగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 98663 31280, 93932 88866లలో సంప్రదించాలని సూచించారు. డిసిప్లీన రీ కమిటీ చైర్మ న్ ఎం.లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి చాణక్య, జాయింట్ సెక్రటరీ స్వామిగౌడ్, ట్రెజరరీ శ్రీనివాస్ గుప్తా, చీఫ్ కోఆర్డినేటర్ పి. కృష్ణారెడ్డి, కోఆర్డినేటర్ దేవిడి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

'శ్రీమతి తెలంగాణ' బ్రోచర్ ఆవిష్కరణ



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న సీఎం కేసీఆర్ తదితరులు

నాగోలు: కైర ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టే శ్రీమతి తెలంగాణ బ్రోచర్‌ను మంగళవారం ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆవిష్కరించారు. కైర ఫౌండేషన్ చైర్మన్ ఎం.లక్ష్మీజగదీశ్వరి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీఎం శ్రీమతి తెలంగాణ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. లక్ష్మీ జగదీశ్వరి మాట్లాడుతూ... తెలంగాణలో ప్రతి ఆడపడచునూ ఉన్నత మహిళగా తీర్చిదిద్దేందుకే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు సీఎంకు వివరించామన్నారు. కార్యక్రమంలో కైర ఫౌండేషన్ సభ్యులు చెరుకు రామకృష్ణగౌడ్, వేదకీర్తి, వి.లక్ష్మి, సామ్రాజ్యలక్ష్మి, వాణి పాల్గొన్నారు.

ఏఎఫ్ఎంఐ అధ్యకుడిగా కుత్బుద్దీన్



సాక్షి, సిటీబ్యూరో: అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ ముస్లిం ఆఫ్ ఇండియన్ ఓరిజిన్ సంస్థ అధ్యక్షుడిగా ప్రముఖ మానసిక వైద్యుడు, హైదరాబాద్‌కు చెందిన ఎన్నారై (అమెరికా) ముహ్మద్ కుత్బుద్దీన్ ఎన్నికయ్యారు. గత డిసెంబర్ 31న జోధ్‌పూర్‌లో నిర్వహించిన ఎన్నికల్లో తొలిసారిగా హైదరాబాద్‌కు చెందిన ఓ ఎన్నారై ఎంపిక కావడం గమనార్హం.

ఎండీఆర్‌టీకి అర్హత సాధించిన అనిల్‌కుమార్

ఎల్‌బీనగర్: ఎల్ఐసీ చైతన్యపురి బ్రాంచిలో ఏజెంట్‌గా పనిచేస్తున్న డి.అనిల్‌కుమార్ 2017లో ఉత్తమ వ్యాపారం నిర్వహించినందుకుగాను అమెరికాలో జరగనున్న అంతర్జాతీయ స్థాయి మిలియన్ డాలర్ రౌండ్ టేబుల్ (ఎండీఆర్‌టీ) సమావేశానికి అర్హత సాధించారు. మంగళవారం బ్రాంచి కార్యాలయంలో ఎల్ఐసీ ఏజెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.శీనయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ దొరస్వామినాయుడు అనిల్‌కుమార్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెంట్‌లు తమ వ్యాపార అభివృద్ధిని సాధిస్తూనే పాలసీదారులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఏబీఎం, పలువురు ఏజెంట్లు పాల్గొన్నారు.



అనిల్‌కుమార్‌ను సత్కరిస్తున్న దొరస్వామినాయుడు

22 నుంచి డీఏడీ బ్యాడ్మింటన్ పోటీలు



కంటోన్మెంట్: డిఫెన్స్ అకౌంట్స్ స్పోర్ట్‌ట్స్ కంట్రోల్ బోర్డు (డీఏఎస్‌సీబీ) ఆధ్వర్యంలో 9వ అఖిల భారత డీఏడీ (డిఫెన్స్ అకౌంట్స్ డిపార్ట్‌మెంట్) బ్యాడ్మింటన్ పోటీలు సికింద్రాబాద్‌లో జరపనున్నట్లు సీడీఏ టి.రాంబాబు తెలిపారు. రైల్ నిలయం సమీపంలోని ఆర్ఆర్‌సీ గ్రౌండ్‌లో ఈ నెల 22 నుంచి 25 వరకు జరగనున్న పోటీల నిర్వహణకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు సీడీఏ కార్యాలయ ఆవరణలో సన్నాహక సమావేశం నిర్వహించారు. దేశ వ్యాప్తంగా ఉన్న 30 సీడీఏ కార్యాలయాల పరిధిలోని సిబ్బంది ఈ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. అంతకుముందు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కార్యాలయ సిబ్బందితో కలిసి సీడీఏ రాంబాబు కేక్ కట్‌చేశారు.

ఎన్‌సీఎంఆర్ సైంటిఫిక్ అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా ప్రొఫెసర్ వెంకటరమణ



రాయదుర్గం: నేషనల్ సెంటర్ ఫర్ మైక్రోబయాల్ రిసో ర్సెస్ (ఎన్‌సీఎంఆర్) సైంటిఫిక్ అడ్వైజరీ కమిటీ సభ్యు డిగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ ప్రొఫెసర్ సీహెచ్.వెంకటరమణ ఎంపికయ్యారు. ప్రస్తుతం హెచ్‌సీయూలో స్కూల్ ఆఫ్ లైఫ్‌సైన్సెస్‌లోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ప్లాంట్ సైన్సెస్ హెడ్‌గా ప్రొఫెసర్ వెంకటరమణ పనిచేస్తున్నారు. ప్రొఫెసర్ వెంకటరమణ ఇమ్యూనాలోజీ అండ్ మైక్రోబయాలోజీలలో ఉత్తమ పరిశోధకుడిగా గుర్తింపు పొందారు.ఎన్‌సీఎంఆర్ జెనీవాలోని వరల్డ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ ఆర్గనైజేషన్ (డబ్ల్యూఐపీఓ) గుర్తింపు పొందిన జాతీయ స్థాయి సంస్థ. ఎన్‌సీఎంఆర్ సలహా కమిటీ సభ్యుడిగా నియామకం కావడంపట్ల పలువురు ప్రొఫెసర్లు ఆయనను అభినందించారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణ.. ఉపాధి

సాక్షి, సిటీబ్యూరో: జంటనగరాల్లోని నిరుద్యోగ యువతీ యువకులకు నాలుగు మాసాల పాటు ఉచితంగా కంప్యూటర్ శిక్షణనిచ్చేందుకు కేడర్ స్వచ్ఛంద సంస్థ, టెక్‌మహీంద్రా ఫౌండేషన్‌లు ముందుకొచ్చాయి. శిక్షణనివ్వడంతో పాటు ప్రైవేటు సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్టు సంస్థ ప్రతినిధి తెలిపారు. ఎస్ఎస్‌సీ పాసై ఇంటర్, డిగ్రీ పాస్ లేదా ఫెయిలైన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. 18–27 ఏళ్ల లోపు వయసు ఉన్నవారు అర్హులు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 6లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు 88851 20066, 88855 12002లలో సంప్రదించాలని ఆయన సూచించారు.

మీ కార్యక్రమాల వివరాలను sakshicitydiary@gmail.comకు మెయిల్ చేయండి.

రాష్ట్రపతి నిలయంలో విద్యార్థుల సందడి



బొల్లారం: బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ శీతాకాల విడిది ముగియడంతో మంగళవారం సందర్శకులకు అనుమతినిచ్చారు. మొదటి రోజు వివిధ పాఠశాలలకు చెందిన 770 మంది విద్యార్థులు సందర్శించారు. విద్యార్థులు రాష్ట్రపతి నిలయంలోని గదులతో పాటు హెర్బల్ పార్క్ సందర్శించి సందడి చేశారు.

మురిసిన పూబాలలు..





జీహెచ్‌ఎంసీకి ముగ్గురు ఐఏఎస్‌లు



సాక్షి, సిటీబ్యూరో: జీహెచ్‌ఎంసీకి మరో ముగ్గురు ఐఏఎస్ అధికారులకు పోస్టింగ్ ఇస్తూ ప్రభుత్వం మంగళవారం రాత్రి ఆదేశాలు జారీ చేసింది. మెదక్ జిల్లా కలెక్టర్ హోలికేరి భారతి, జగిత్యాల జిల్లా మెట్‌పల్లి సబ్ కలెక్టర్ ఎండీ ముషారఫ్ అలీ ఫరూఖీ, నిజామాబాద్ జిల్లా బోధన్ సబ్ కలెక్టర్ సిక్తా పట్నాయక్‌లకు బదిలీపై జీహెచ్‌ఎంసీ అడిషనల్ కమిషనర్లుగా పోస్టింగ్ లభించింది.

దానకిశోర్‌కు అదనపు బాధ్యతలు

జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ ఎం.దానకిశోర్‌కు మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు (పుల్ అడిషనల్ ఛార్జి) అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులిచ్చింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న పట్టణ మిషన్ భగీరథ, అవుటర్ గ్రామాలకు తాగునీరందించే పథకంతో పాటు ఓఆర్ ఆర్ రింగ్‌మెయిన్ పనులు ఆయన నేతృత్వంలో సమర్థంగా జరుగుతున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలోనే ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించడం గమనార్హం.

మిన్న‘కుండి’పోయారు!

- మిస్టరీ వీడని విదేశీ పూల మొక్కల మాయం కేసు
- జీహెచ్‌ఎంసీ సిబ్బందే కాజేశారంటూ ఆరోపణలు
- మొక్కలు సమకూర్చిన కాంట్రాక్టర్‌పైనా అనుమానాలు
- నెలరోజులు కావస్తున్నా నివేదిక ఇవ్వని అధికారులు

సాక్షి, సిటీబ్యూరో: అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కుమార్తె ఇవాంక ట్రంప్ హైదరాబాద్‌లో ఆ మధ్య జరిగిన ప్రపంచ పారిశ్రామికవేత్తల శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన సందర్భంగా ఏర్పాటు చేసిన విదేశీ పూల మొక్కలు మాయం కావడం ఇంకా మిస్టరీగానే ఉంది. గచ్చిబౌలి, కొండాపూర్, కొత్తగూడ ప్రాంతాల్లో ప్రత్యేక బొమ్మల డిజైన్‌తో 58 కుండీలు.. దేశీ, విదేశీ పుష్పాలతో పెట్టిన మరో 200 కుండీలు చోరీకి గురయ్యాయంటూ గ్రేటర్ అధికారులు సైబరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసి దాదాపు నెలరోజులు కావస్తోంది. కాగా.. పూల మొక్కల్ని మాయం చేసింది జీహెచ్‌ఎంసీ సిబ్బందా లేక మొక్కలు సమకూర్చిన కాంట్రాక్టరా అనే కోణంలో పోలీసుల విచారణ సాగుతోంది. సీసీ టీవీ కెమెరాలకు చిక్కిన ఫుటేజీల ఆధారంగా ట్రాక్టర్‌లో తీసుకెళుతున్నట్టుగా గుర్తించారు. వారిని ఆరా తీయగా, జీహెచ్‌ఎంసీ సిబ్బందే అంటూ సమాధానం ఇవ్వడంతో పోలీసులు అవాక్కయ్యారు. ఈ విషయాన్ని పోలీసులు జీహెచ్‌ఎంసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో మళ్లీ లెక్కలు తేల్చుకొని నివేదిక ఇస్తామని చెప్పి రోజులు గడుస్తున్నా అధికారులు ఆ సంగతే మరిచిపోయారని పోలీసులు చెబుతున్నారు. జీహెచ్‌ఎంసీ అధికారుల అండతోనే పూల మొక్కలు కనిపించకుండాపోయాయనే అనుమానాలు బలపడుతున్నాయి. ఇప్పటివరకు పోలీసులకు ఏ సమాధానం తిరిగి చెప్పకపోవడంతో ఇది నిజమై ఉంటుందన్న ప్రచారం కూడా జోరుగా సాగుతోంది. జీహెచ్‌ఎంసీ నివేదిక అందగానే చట్ట ప్రకారం సదరు వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని సైబరాబాద్ పోలీసులు చెబుతున్నారు.



సాక్షి హైదరాబాద్
బుధవారం | జనవరి | 3 | 2018
6

కూకట్‌పల్లి



కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా బ్లాక్ డే

కేపీహెచ్‌బీకాలనీ: భారతీయ వైద్య మండలిని రద్దు చేసి.. జాతీయ వైద్య కమిషన్ బిల్లు తీసుకురావడాన్ని నిరసిస్తూ కూకట్‌పల్లి అల్లోపతిక్ డాక్టర్స్ అసోసియేషన్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం బ్లాక్ డే పాటించారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 వరకు సాధారణ వైద్య సేవలు నిలిపివేశారు. ఈ సందర్భంగా కేపీహెచ్‌బీకాలనీ రోడ్ నంబర్ 4లోని పల్స్ హార్ట్ క్లినిక్‌లో సమావేశం నిర్వహించారు.

ఈ బిల్లు ద్వారా ఆయుష్ వైద్యులకు బ్రిడ్జ్ కోర్సు ద్వారా అల్లోపతి వైద్యం ప్రాక్టీసు చేయడానికి అనుమతి మంజూరు చేయడాన్ని, ఎంబీబీఎస్ తరువాత ప్రాక్టీసు చేయడానికి, పీజీ చేయడానికి అర్హత పరీక్షను నిర్వహించడాన్ని సభ్యులందరు తీవ్రంగా ఖండించారు. సమావేశంలో ఐఎంఏ కూకట్‌పల్లి అధ్యక్షుడు డాక్టర్ ముఖర్జీ, కార్యదర్శి డాక్టర్ ఎం.సత్యనారాయణ, కోశాధికారి డాక్టర్ వి.చంద్రమోహన్, తెలంగాణ రాష్ట్ర ఐఎంఏ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎం.సంపత్‌రావు తదితరులు పాల్గొన్నారు.



బ్లాక్ డే పాటిస్తున్న కూకట్‌పల్లి అల్లోపతిక్ వైద్యులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు

సారీ.. మా పరిధి కాదు

- సమస్యల పరిష్కారంపై దాటవేస్తున్న అధికారులు
- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న మూసాపేట, అల్లాపూర్ డివిజన్ల వాసులు

విశ్వనగరం కోసం పాలకులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నా.. కింది స్థాయి సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా అల్లాపూర్, మూసాపేట డివిజన్లలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. సమస్యల పరిష్కారానికి అధికారుల దగ్గరకు వెళ్లిన స్థానికులకు 'సారీ.. ఇది మా పరిధి కాదంటూ..' దాటవేస్తున్నారు. పట్టించుకోవాల్సిన ప్రజాప్రతినిధులు తూతూ మంత్రంగా పర్యటించి వెళుతున్నారే తప్పా.. ఏనాడూ తమ సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదని వారు మండిపడుతున్నారు.



పర్వత్‌నగర్ ఫేజ్ 2లో పొంగి పొర్లుతున్న మురుగునీరు

మోతీనగర్: అధికారుల నిర్లక్ష్యం.. ప్రజాప్రతినిధుల అలసత్వంతో ఆయా డివిజన్ల వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా అల్లాపూర్, మూసాపేట డివిజన్లలో మౌలిక వసతుల్లేక స్థానికుల దుస్థితి వర్ణనాతీతంగా మారింది. పర్వత్‌నగర్ నుంచి హైటెక్‌సిటీకి వెళ్లే దారిలో నోళ్లు తెరుచుకున్న మ్యాన్‌హోల్స్, పొంగి పొర్లుతున్న డ్రైనేజీ రోడ్డు పక్కన దుర్వాసనలతో చెత్తా చెదారాలు దర్శనమిస్తున్నాయి. రోడ్లు కూడా పూర్తిగా గుంతలమయంగా మారిపోయాయి. మోతీనగర్ మీ సేవ నుంచి అవంతినగర్ వరకు ఆధునీకరమైన వాటర్ పైపులైను నిర్మాణం పనులు కూడా నత్త నడకన జరుగుతున్నాయి. కొన్ని రోజుల నుంచి రోడ్డు మధ్యలో రెండుచోట్ల తాగునీరు లీకవుతున్నాయి. ఒకపోట మాత్రం ఎమ్మెల్యే మాధవరం ఒక ప్రైవేటు కార్యక్రమానికి హాజరవుతూ సమస్యను గమనించడంతో.. సంబంధిత అధికారులతో పరిష్కారింపజేయించారు.

ప్రారంభోత్సవాలు.. శంకుస్థాపనలకే పరిమితమా..?

నిత్యం ప్రజాప్రతినిధులు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలతోనే సమయాన్ని గడిపేస్తున్నారు. అధికారుల దగ్గరకెళ్తే ఇది తమ పరిధిలోకి రాదంటూ దాటవేస్తున్నారు. ఇటీవల కాలంలో ఎత్తులు గుంతలు ఉన్న రోడ్లతో రెండు డివిజన్లలో ఇద్దరు యువకులు మృత్యువాత పడ్డా అధికారులు హడావుడి చేశారే తప్పా సమస్యకు పరిష్కారం చూపలేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయా డివిజన్ల వాసులు కోరుతున్నారు.



పర్వత్‌నగర్ నుంచి హైటెక్ సిటీకి వెళ్లే రహదారిలో ప్రమాదకరంగా మ్యాన్‌హోల్



పర్వత్‌నగర్ ఫేజ్ 2లో పేరుకు పోయిన చెత్తచెదారం

చిన్న చిన్న సమస్యలు కూడా పరిష్కరించరా..?



విశ్వనగరంగా తీర్చిదిద్దుతామని పాలకులు ఇచ్చిన మాటలు పక్కన పెడితే.. మా డివిజన్లలో నెలకొన్న కనీస సమస్యలు పరిష్కరించలేకపోవడం బాధాకరం. అధికారులను అడిగితే.. ఇది తమ పరిధిలోకి రాదంటున్నారు. మా సమస్యలు ఎవరికి చెప్పుకోవాలి..? ఇప్పటికైనా స్పందించండి..! – మధుసూదన్ రెడ్డి, గాయత్రినగర్

విన్నవించినా ఫలితం లేదు..



తాగునీటి పైపులైను నిర్మాణం కోసం గత కొన్ని రోజులు క్రితం రోడ్డును తవ్వి అసంపూర్తిగా చేపట్టారు. అంతే కాకుండా రోడ్డు మధ్యలో తాగునీరు వృథాగా పోతుందని సంబంధిత అధికారులకు విన్నవించినా ఫలితం లేదు. పైపులైను నిర్మాణం కోసం మట్టిని తీసి రోడ్డు పక్కనే పడవేశారు. – రాంబాబు గౌడ్ (విక్కీ) కబీర్‌నగర్

న్యూస్ బాక్స్

కేపీహెచ్‌బీ రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీకాలనీ: టమాటా 13, వంకాయ 19, బెండకాయ 35, పచ్చిమిరపకాయ 31, బజ్జీమిర్చి 28, కాకరకాయ 31, బీరకాయ 31, క్యాబేజీ 14, ఫ్రెంచిబీన్స్ 28, క్యారెట్ 50, క్యాలీఫ్లవర్ 31, దొండకాయ 30, ఎఫ్.బీన్స్ 38, సీ.బీన్స్ 38, బీట్‌రూట్ 20, క్యాప్సికమ్ 38, బంగాళదుంప 14, కీరా 11, దోస 20, సొరకాయ 15, పొట్లకాయ 11, కందగడ్డ 28, ఉల్లిపొరక 40, ఉల్లిగడ్డ 40, చింతపండు 15, అరటి 8–9, చామ 38, ర్యాడిష్ 3–4, ఎస్.పొటాటో 20, గుమ్మడికాయ 9, నిమ్మ 12–16, మునగ 12–14, జీ.పీస్ 40.

శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు

జగద్గిరిగుట్ట: జగద్గిరిగుట్ట శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయ హుండీని మంగళవారం లెక్కించారు. రూ. 2.34 లక్షలుగా ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో అంజనేయులు తెలిపారు. ఇన్‌స్పెక్టర్ అరుణ కుమారి సమక్షంలో లెక్కింపు జరిగింది. నాయకులు సుధాకర్‌రావు, రాములు గౌడ్, అంజిరెడ్డి, కైలాసం గుప్త పాల్గొన్నారు.

జెక్‌కాలనీ భద్ర రెసిడెన్సీలో మెడిటేషన్ తరగతులు

సనత్‌నగర్: హార్ట్ ఫుల్‌నెస్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో మూడురోజుల పాటు జరిగే మెడిటేషన్ తరగతులు జెక్‌కాలనీలోని భద్ర రెసిడెన్సీలో మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్థానికులకు ధ్యానం ప్రాముఖ్యతను వివరించారు. దైనందిన జీవితంలో ప్రశాంతంగా ఎలా జీవించాలి, క్లిష్ట సమస్యలు ఉత్పన్నమైనప్పుడు ఆందోళన చెందకుండా ప్రశాంతంగా ఎలా పరిష్కరించుకోవాలి, మానసిక ఒత్తిడిని ఎలా తగ్గించుకోవాలి, భగవంతుని దివ్య చైతన్యాన్ని ఎలా పొందాలి.. తదితర అంశాలపై బోధించారు. నారాయణప్ప, రవికుమార్, భాగ్యలక్ష్మిల సౌజన్యంతో ఈ తరగతులు కొనసాగాయి. బుధ, గురు వారాల్లో సైతం ఈ తరగతుల నిర్వహణ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

5న బీజేపీ మహిళా మోర్చా సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న సులోచన

భాగ్యనగర్‌కాలనీ: కూకట్‌పల్లి నియోజకవర్గంలో మేడ్చల్ జిల్లా బీజేపీ మహిళా మోర్చా సమావేశం ఈ నెల 5న హోటల్ వన్‌ప్లస్‌లో నిర్వహించనున్నట్లు మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు వడ్లమూడి సులోచన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు మాధవరం కాంతారావు, మహిళా మోర్చా జాతీయ అధ్యక్షురాలు విజయ రహత్కర్, రాష్ట్ర అధ్యక్షురాలు ఆకుల విజయ ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారని చెప్పారు.

బంగారు తెలంగాణ కాదు.. బాధల తెలంగాణ

మోతీనగర్: రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మారుస్తామని చెప్పి బాధల తెలంగాణగా మారుస్తున్నారని లోక్‌సత్తా పార్టీ కూకట్‌పల్లి అధ్యక్షుడు సీహెచ్ వంశీ ప్రసాద్ గౌడ్ విమర్శించారు. పర్వత్‌నగర్ పార్టీ కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 'నగరంలో ఏ రోడ్డు చూసిన ఏమున్నది గర్వకారణం.. సమస్త రోడ్లన్నీ గుంతలమయం' అన్నారు. గత వారం రోజుల్లో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్ల కారణంగా ఇద్దరు యువకులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గాలికి వదిలేసి వీవీఐపీలు తిరిగే ప్రాంతాల్లోనే అభివృద్ధి చేపటడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రభుత్వం కేవలం శంకుస్థాపనలకు, ప్రారంభోత్సవాలకే పరిమితమయిందని విమర్శించారు. వెంటనే స్పందించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు సామ కొండల్‌రెడ్డి, శ్రీనివాస్, తిరుపతిరావు, రాము, ఆనంద్‌రావు, యోగి, రాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వంశీప్రసాద్ గౌడ్

'సేవాభారతి' సేవలు అమోఘం

డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్


కేక్ కట్ చేస్తున్న డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్, కార్పొరేటర్ శ్రావణ్‌కుమార్


అక్రమ ఫుట్‌పాత్‌లను పరిశీలిస్తున్న డిప్యూటీ మేయర్, కార్పొరేటర్, అధికారులు

మోతీనగర్: విద్య, వైద్యం, ఉపాధి కోసం సేవాభారతి చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న కృషి అమోఘమని నగర డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ కొనియాడారు. సేవా భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టు శిక్షణ కేంద్రం 4వ వార్షికోత్సవ వేడుకల్లో మంగళవారం కేక్ కట్ చేసి నిర్వహించారు. ఈ సందర్భంగా బాబా మాట్లాడుతూ.. మహిళలు స్వయం ఉపాధితో మరింత ముందుకు సాగాలని సూచించారు. సేవా భారతి రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలకు తనవంతు సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్, ట్రస్టీలు ఎస్.ఎన్.బైరెడ్డి, బి.సీతారామయ్య, యోగా గురూజీ షేక్ సైదుమిరా గురూజీ తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తే కఠిన చర్యలు

పాదాచారుల కోసం రోడ్డు ఏర్పాటు చేసిన ఫుట్‌పాత్‌లపై చిరు వ్యాపారాలు నిర్వహించి ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ హెచ్చరించారు. స్థానిక కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, డీసీ దశరథ్, వివిధ శాఖల అధికారులు మోతీనగర్‌లోని ప్రధాన వీధుల గుండా పాదయాత్ర చేపట్టి ఎక్కడెక్కడ ఫుట్‌పాత్‌లు అక్రమణలకు గురయ్యాయో వాటిని గుర్తించి వాటిని తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

వారి వెంట బాలానర్సయ్య, ఏసీపీ మల్లికార్జున్, డీఈ నాగేశ్వర రావు, ట్రాఫిక్ ఎస్సై మహేందర్ తదితరులు ఉన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కు అందజేత


కల్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న కార్పొరేటర్ సతీష్ గౌడ్

బాలానగర్: ప్రభుత్వం నుంచి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కును ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ మంగళవారం లబ్ధిదారులకు అందజేశారు. ఫతేనగర్‌కు చెందిన అశోక్, స్వప్న దంపతుల కుమార్తెకు రూ. 51,000 వేల చెక్కును పంపిణీ చేశారు. అదేవిధంగా డివిజన్ పరిధిలోని భగత్‌సింగ్ పార్కులో అయ్యప్పస్వామి మహాపడి పూజకు ముఖ్య అతిథిగా హజరయ్యారు. కాలనీ అసోషియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రమణ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రకాశ్, జవహర్, నగేష్‌గుప్తా, సురేందర్ నాయుడు, విజయ్, భక్తులు పాల్గొన్నారు.

పాఠ్య పుస్తకాల పంపిణీ



మోతీనగర్: శ్రీ వివేకానంద నగర్‌లోని సాయి చైతన్య టెక్నో హైస్కూలులో పదో తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పాఠ్య పుస్తకాలను అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహా బేగం మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎం.శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు వీరారెడ్డి, నాయకులు ఇస్మాయిల్, లక్ష్మీ పాల్గొన్నారు.

శుభాకాంక్షలు


వీసీ వేణుగోపాల్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాన్‌టీచింగ్ స్టాఫ్ అసోసియేషన్


సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ నరేంద్రాచార్య దంపతులు

కేపీహెచ్‌బీకాలనీ: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జేఎన్‌టీయూ నాన్‌టీచింగ్ స్టాఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వీసీ ప్రొ.వేణుగోపాల్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి మంగళవారం శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు బాలరాజు, ఉపాధ్యక్షుడు నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి జి.దామోదర్‌రెడ్డి, సహాయ కార్యదర్శి వెంకటేష్, కార్యనిర్వాహక కార్యదర్శి తిరుమలేష్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు..

బాలానగర్: నూతన సంవత్సర సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ కాండూరి నరేంద్రాచార్య దంపతులు సీఎం కేసీఆర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

నాలాలపై అక్రమ నిర్మాణాలు తొలగిస్తాం..


అంబీర్ చెరువు నుంచి ఎల్లమ్మ చెరువు వరకు ఉన్న నాలాను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్

భాగ్యనగర్‌కాలనీ: ప్రభుత్వ భూములు, నాలాలపై అక్రమ నిర్మాణాలు చేపట్టిన వాటిని తొలగించటంతో పాటు వారికి ఎటువంటి నష్టపరిహారం చెల్లించేది లేదని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ స్పష్టం చేశారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని అంబీర్ చెరువు నుంచి ఎల్లమ్మ చెరువు వరకు ఉన్న నాలాను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌తో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. నగరంలోని నాలాల విస్తరణకు ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులు వెచ్చించిందని, అందులో భాగంగానే శేరిలింగంపల్లి నియోజకరవ్గ పరిధిలోని దీప్తిశ్రీ నగర్ నాలా, హఫీజ్‌పేట్, ధరణినగర్, అంబీర్ చెరువు నాలాల విస్తరణ పనులు ప్రారంభించామన్నారు. నాలాలపై ఎన్ని అడ్డంకులు ఉన్నా వాటిని తొలగిస్తూ.. సమస్యలు పరిష్కరిస్తూ నాలాల విస్తరణ చేపడుతున్నామన్నారు.

వారికి నష్ట పరిహారం చెల్లిస్తాం.. నాలాలపై అడ్డుగా ఉన్న నిర్మాణాలు తొలగించి ఆస్తులు కోల్పోయిన వారికి నష్ట పరిహారం చెల్లిస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురి కాకుండా నాలాల విస్తరణకు సహకరించాలని కోరారు. ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా ప్రజా సంక్షేమం కోసమే తప్ప ఎటువంటి నష్టం వాటిల్లకుండా చూస్తుందన్నారు. ఎన్నో ఏళ్లుగా ఉన్న నాలా సమస్య పరిష్కారానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రతి ఒక్కరూ ఆహ్వానించాలన్నారు. ఇంద్రాహిల్స్ కాలనీ వాసుల ఇబ్బందులను పరిగణనలోనికి తీసుకుని సానుకూలంగా సమస్యను పరిష్కరించి నాలా విస్తరణ పనులు చేపడుతామన్నారు. ప్రాజెక్ట్ డీఈ రామచంద్రం, నాయకులు శివరాజుగౌడ్, లక్ష్మీ, స్థానికులు ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



కూకట్‌పల్లి: ప్రగతినగర్‌లోని హనుమాన్ దేవాలయం వద్ద ప్రగతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు భూమండ్ల అశోక్ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్, డైరీని బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాలకావ్యరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో వార్డు కమిటీ సభ్యుడు ప్రభాకర్, నేతలు అశోక్, శ్రీనివాస్, కృష్ణ, మల్లారెడ్డి తదతరులు పాల్గొన్నారు.



Complete Community

కలుషిత నీటికి చెక్



కలుషిత నీటిని అరికట్టటానికి పనులు చేపడుతున్న జలమండలి సిబ్బంది

గాయత్రినగర్‌లో తాగునీరు కలుషితం అవుతోందని అల్లాపూర్ డివిజన్ వాట్సప్ గ్రూప్‌లో పోస్ట్ చేశారు. దాంతో జలమండలి సూపర్‌వైజర్ శ్రీనివాస్ స్పందించి కార్పొరేటర్ సబిహా బేగంతో కలిసి పరిశీలించారు. వెంటనే మరమ్మతులు మొదలు పెట్టించారు.

– ఎం.సుదర్శన్‌రావు గుప్తా (అల్లాపూర్ డివిజన్ వాట్సప్ గ్రూప్)

సీఎంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రగతి భవన్‌లో సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును పాపిరెడ్డినగర్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి చిట్టిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, జీహెచ్‌ఎంసీ అవుట్ సోర్సింగ్ అధ్యక్షుడు మొలుగు కిరణ్ కుమార్, వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

– చిట్టిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, పాపిరెడ్డినగర్ (కూకట్‌పల్లి డివిజన్ వాట్సప్ గ్రూప్)

ఎస్సీ వర్గీకరణపై జేఏసీ సమావేశం



తెలంగాణ రాష్ట్ర మాదిగ జేఏసీ, విద్యార్థి జేఏసీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవితో కలిసి గ్రేటర్ హైదరాబాద్ మాదిగ యూత్ జేఏసీ అధ్యక్షుడు చిరుమర్తి రాజుమాదిగ ఎస్సీ వర్గీకరణపై చర్చించారు. 6వ తేదీన జిల్లా కేంద్రాల్లో దీక్ష శిబిరాలతో నిరసన చేయాలని తీర్మానించారు.

– చిరుమర్తి రాజు మాదిగ, రామకృష్ణనగర్ (వివేకానందనగర్ డివిజన్ వాట్సప్ గ్రూప్)

పాన్‌షాప్ ప్రారంభం



సఫ్దార్‌నగర్‌లో స్థానిక యువకుడు ఏర్పాటు చేసిన పాన్‌షాప్‌ను సంక్షేమ సంఘం అధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్ హమీద్ ప్రారంభించారు.

– అబ్దుల్ హమీద్, సఫ్దార్‌నగర్ (అల్లాపూర్ డివిజన్ వాట్సప్ గ్రూప్)

మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు



మంత్రి మహేందర్‌రెడ్డికి మంగళవారం మూసాపేట డివిజన్ వార్డు కమిటీ సభ్యులు, స్నేహపురి కాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వరరెడ్డి ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. సుధాకర్‌రెడ్డి ఉన్నారు.

– ఎం.వెంకటేశ్వరరెడ్డి, స్నేహపురి కాలనీ (మూసాపేట డివిజన్ వాట్సప్ గ్రూప్)

క్రికెట్ టోర్నమెంట్



రాజీవ్‌గాంధీ నగర్ సఫ్దార్‌నగర్‌లో సద్దాం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు సంక్షేమ సంఘం అధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్ హమీద్ సద్దాం టోర్నమెంట్ షీల్డును అందజేశారు. ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సలీమ్, నాయకులు సయ్యద్ సద్దాం, ఎండీ షేర్‌అలీ, ఎండీ అష్రఫ్, సయ్యద్ మోయిన్ పటేల్, ఎస్.కె.సుల్తాన్, ఎస్.కె.రఫీ పాల్గొన్నారు.

(అల్లాపూర్ డివిజన్ వాట్సప్ గ్రూప్)

దుప్పట్ల పంపిణీ



సామాజిక కార్యకర్త మున్నా భగత్‌సింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి, ఎస్ఆర్‌నగర్, అమీర్‌పేట, ఎర్రగడ్డ, మోతీనగర్, బోరబండ, అల్లాపూర్ ప్రాంతాల్లో రాత్రివేళలో రోడ్లపై చలికి వణికిపోతున్న అభాగ్యులకు దుప్పట్లను కప్పి మానవత్వాన్ని చాటుకున్నారు.

– మున్నా, అల్లాపూర్ (అల్లాపూర్ డివిజన్ వాట్సప్ గ్రూప్)

గతుకుల రోడ్డు.. ఎవరూ పట్టించుకోరు..




కూకట్‌పల్లి వివేకానందనగర్ కాలనీ హర్ష ఆస్పత్రి సమీపంలోని రోడ్డు రాళ్లుతేలి గుంతలతో ప్రమాదకరంగా మారింది. వాహనదారులు ప్రయాణించడానికి సర్కస్ ఫీట్లు చేయాల్సి వస్తోంది. నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. స్థానికులు సైతం ఈ రహదారి కారణంగా పడుతున్న బాధలు వర్ణణాతీతం. రహదారికి మరమ్మతులు చేయాలి.

– బాషిపాక యాదగిరి, స్థానికుడు (వివేకానందనగర్ డివిజన్ వాట్సప్ గ్రూప్)

పార్కు ఎండుతున్నా.. బోరు పనిచేయదు




కూకట్‌పల్లి డివిజన్ ఆస్‌బెస్టాస్ కాలనీ హుడా పార్కులో విద్యుత్ బోరు కాలిపోయి సుమారు నెల కావస్తున్నా బోర్‌కు మరమ్మతులు చేయక పార్కులోని మొక్కలు నీరు లేక వాడిపోతున్నాయి. ఎండిపోతున్న మొక్కలను చూసి వాకర్స్, పర్యావరణ ప్రేమికులు బాధపడుతున్నారు. సంక్షేమ సంఘం వారు, అధికారులు కానీ స్పందించి బోరుకు మరమ్మతులు చేసి పార్కులోని మొక్కలకు నీటిని అందించాలి.

– వెలగ రామారావు, స్థానికుడు (కూకట్‌పల్లి డివిజన్ వాట్సప్ గ్రూప్)

మరమ్మతులు లేవు.. దుమ్మెత్తిపోస్తున్న రోడ్డు




నర్సాపూర్ చౌరస్తాలోని సీఐటీడీ వద్ద రహదారి అస్తవ్యస్తంగా మారింది. వాహనదారులు, పాదచారుల కళ్లలో దుమ్ము పడి ప్రమాదాలకు ఆవాసంగా మారింది. డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణం కోసం తవ్వి తిరిగి రోడ్డు వేయకుండా వదిలేశారు. బస్ షెల్టర్ కూడా అక్కడే ఉండటంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు.

– అశోక్‌రెడ్డి, ఫతేనగర్ (ఫతేనగర్ డివిజన్ వాట్సప్ గ్రూప్)

ఇంట్లో ఈగలు.. బయట చెత్త గుట్టలు



కూకట్‌పల్లి ప్రకాష్‌నగర్‌లో కొన్ని రోజులుగా పారిశుధ్య పనివారు చెత్తను సేకరించటం లేదు. ఇళ్లలో చెత్తా చెదారం డబ్బాల్లో నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లుతోంది. దాంతోపాటు రోడ్డుపై ఉన్న చెత్తను కూడా తరలించక పోవడంతో కుప్పలుగా ఏర్పడి అటువైపు వెళ్లలేని దుస్థితి నెలకొంది. అధికారులు స్పందించాలి.

– జ్యోత్స్న, ప్రకాష్‌నగర్ (కూకట్‌పల్లి డివిజన్ వాట్సప్ గ్రూప్)

చిన్నగల్లీపై.. చిన్నచూపేల..?



శ్రీవివేకానందనగర్ తిరుమల స్కూల్ సమీపంలో కొన్నేళ్లుగా రోడ్డు వేయకపోవటంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డును వేయాలని కోరుతున్నాను.

– ప్రవీణ్ (అల్లాపూర్ డివిజన్ వాట్సప్ గ్రూప్)

సాక్షి
హైదరాబాద్
బుధవారం | జనవరి | 3 | 2018
6
మల్కాజిగిరి



అవగాహనతో ముందుకు సాగాలి: ‘షీ’టీమ్

మౌలాలి: మౌలాలి డివిజన్‌లోని తెలంగాణ గురుకుల పాఠశాలలో విద్యార్థుల ఎదుగుదలపై మంగళవారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రామ్మూర్తి మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మస్థైర్యంతో, అవగాహనతో మానసిక ఒత్తిడి జయించాలన్నారు. అనంతరం షీ టీం సభ్యులు మాట్లాడుతూ విద్యార్థులు ధైర్యంతో ముందుకు సాగాలని సూచించారు. విద్యతోనే అజ్ఞానం పోతుందని కష్టపడి చదవాలని చెప్పారు.పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, షీ టీం సభ్యులు పాల్గొన్నారు.



సదస్సులో పాల్గొన్న పాఠశాల ప్రిన్సిపల్ రామూర్తి, షీ టీం సభ్యులు

చెక్కులు సిద్ధం..

పంపిణీలో జాప్యం

- కల్యాణలక్ష్మి లబ్ధిదారుల నిరీక్షణ..
- రెవెన్యూ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు



నేరేడ్‌మెట్: పేదింటి ఆడపిల్ల పెళ్లికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద అందజేసే ఆర్థిక సహాయం అందజేతలో జాప్యం జరుగుతోంది. దీంతో లబ్ధిదారుల కుటుంబాలకు నిరీక్షణ తప్పడం లేదు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ఆర్థికసాయం చెక్‌లను త్వరగా లబ్ధిదారులకు అందజేయాలని పదేపదే చెబుతున్నా అధికారులు ఉదాసీనత ప్రదర్శిస్తున్నారని ఆరోపణలు వెలువడుతున్నాయి. ఈసారి మల్కాజిగిరి రెవెన్యూ పరిధిలో ఈ విషయంలో కొంత ఆలస్యం జరుగుతుండటంతో లబ్ధిదారులు చెక్కుల కోసం కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. మల్కాజిగిరి మండల పరిధిలో సుమారు 96మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం కింద మంజూరైన ఆర్థిక సాయం చెక్కులు తహసీల్దార్ కార్యాలయంలో సిద్ధంగా ఉన్నాయి. ఐతే ఎందుకు పంపిణీ చేయడం లేదో అధికారులకే తెలియాల్సి ఉంది. ఏప్రిల్ నెలకు ముందు వివాహాలు చేసుకున్న 29మందికి రూ.50వేల చొప్పున, ఏప్రిల్ తరువాత పెళ్లి చేసుకున్న 67మంది లబ్ధిదారులకు రూ.75,116 చొప్పున చెక్కులు సిద్ధంగా ఉన్నా ఇంకా పంపిణీ చేయక పోవడం గమనార్హం. ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని లబ్ధిదారులు అంటున్నారు. తమకు చెక్కులు త్వరగా అందితే కుటుంబ అవసరాలకు కొంత వెసులుబాటు కలుగుతుందని వారు అంటున్నారు.

ఇంకా 50మందికి..

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ ఆర్థికసాయం కోసం మండలంలోని వివిధ ప్రాంతాలకు చెందిన దరఖాస్తు చేసుకున్న 50మందికి చెక్‌లు సిద్ధం చేయాల్సి ఉంది. కాగా వీరి దరఖాస్తులు అప్రూవల్ పొందినప్పటికీ ఈ మేరకు బడ్జెట్ కేటాయింపు చేయాల్సి ఉంది. ఈ కారణంతోనే ఇంకా చెక్కులు సిద్ధం కాలేదని సమాచారం.

త్వరలోనే పంపిణీ చేస్తాం



కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్‌ల పంపిణీలో ఎలాంటి జాప్యం జరగటం లేదు. ఇటీవలనే ఈ పథకం కింద 96 చెక్‌లు వచ్చాయి. త్వరలోనే తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించనున్న కార్యక్రమంలో లబ్ధిదారులకు ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా చెక్‌లను పంపిణీ చేస్తాం. ఇందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. త్వరలోనే చెక్‌ల పంపిణీ తేదీని ప్రకటిస్తాం.

– అష్ఫాక్ అహ్మద్, మల్కాజిగిరి తహసీల్దార్

న్యూస్ బాక్స్

వైద్యసేవలు

అల్వాల్, మల్కాజిగిరి, మౌలాలి ప్రభుత్వ ఆస్పత్రుల్లో బుధవారం గర్భిణుల నమోదు, చికిత్సలు, జనరల్ చికిత్సలు హోమియో వైద్యం నిర్వహిస్తారు.

తైబజార్

అల్వాల్ సర్కిల్ పరిధిలోని అల్వాల్ గ్రంథాలయం వద్ద బుధవారం తైబజార్ (వారాంతపు సంత) జరుగుతుంది.

ఉపేందర్‌రావుకు సీఐగా పదోన్నతి



నేరేడ్‌మెట్: నేరేడ్‌మెట్ పోలీసుస్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ బాషం ఉపేందర్‌రావుకు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి లభించింది. ఇటీవల పదోన్నతులు కల్పించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా రాచకొండ కమిషనరేట్ పరిధిలో సీఐలుగా పదోన్నతి పొందిన 38మంది ఎస్‌ఐలలో నేరేడ్‌మెట్ ఎస్ఐ ఉపేందర్ రావు కూడా ఉన్నారు. 3 నెలల క్రితం ఆయన ఇక్కడ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. కాగా ఆయనకు అధికారులు పోస్టింగ్ కేటాయించాల్సి ఉంది.

గీతాభవన్‌లో ఘనంగా పడిపూజ



భక్తిగీతాలు ఆలపిస్తున్న శ్రీనివాస్ బృందం, నృత్యం చేస్తున్న చిన్నారులు

మల్కాజిగిరి: మల్కాజిగిరి గీతాభవన్‌లో సోమవారం రాత్రి అయ్యప్ప పడిపూజ ఘనంగా జరిగింది. ఆలయం, పడునెట్టాంబడిని పూలతో అలంకరించారు. శ్రీనివాస్ భజన బృందం ఆలపించిన భక్తిగీతాలు ఆకట్టుకున్నాయి. ప్రతిఏటా నూతన సంవత్సరం సందర్భంగా అయ్యప్ప పడిపూజ నిర్వహిస్తామని నిర్వాహకులు రంగా విజయ్ కుమార్, సూర్యం, రాజ్‌కుమార్, ప్రభుగుప్తలు తెలిపారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది.

ఓటరు జాబితాను సవరించాలి

బీజేపీ నాయకులు



సర్కిల్ ఉప కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

మల్కాజిగిరి:మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో సర్వేలో తొలగించిన ఓటర్లను జాబితాలో చేర్చాలని బీజేపీ డిమాండ్ చేసింది. డివిజన్ అధ్యక్షుడు సదానందగౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం సర్కిల్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం ఉప కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు ఆర్.కె.శ్రీనివాస్, రవియాదవ్, శేఖర్‌యాదవ్, నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాస్ ముదిరాజ్‌లు మాట్లాడుతూ సర్కిల్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఆన్‌లైన్ సర్వే అస్తవ్యస్తంగా జరిగిందన్నారు. జాబితాలో మృతి చెందిన వారి పేర్లు కూడా ఉన్నాయంటే సర్వే ఏరీతిన జరిగిందో అర్థమవుతోందన్నారు. ఒకే ఇంట్లో ఒకరిపేరు ఉంటే ఇతర కుటుంబ సభ్యుల పేర్లు లేవన్నారు. ఇప్పటికైనా అధికారులు తొలగించిన వారి పేర్లు జాబితాలో చేర్చాలని లేకపోతే ఆందోళన ఉద్యుతం చేస్తామన్నారు. నాయకులు రాజ్యలక్ష్మి, రామక్రిష్ణ, నర్సింహాగౌడ్, సునీల్‌యాదవ్, భానుప్రకాష్, రమేష్‌గౌడ్, గణ, చందు, సత్యనారాయణ, శివ, లక్ష్మణ్, ఠాకూర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా పరికరాల పంపిణీ

నేరేడ్‌మెట్: డివిజన్‌లోని రామకృష్ణపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు క్రీడా పరికరాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సైనికోద్యోగుల విభాగం బీజేపీ రాష్ట్ర కోకన్వీనర్ గోపు రమణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం లింగయ్య, ఉపాధ్యాయులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.



క్రీడా పరికరాలను పంపిణీ చేస్తున్న రమణారెడ్డి

క్యాలెండర్ ఆవిష్కరణ



నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ బద్దం పుష్పలత

నేరేడ్‌మెట్: దీన్‌దయాళ్‌నగర్ మహిళ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2018 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను మంగళవారం స్థానిక కమ్యూనిటీహాల్‌లో కార్పొరేటర్ బద్దం పుష్పలతారెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సత్యవతి, సారిక, జగన్‌మోహన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు



ఎమ్మెల్యే కనకారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న సీఐ శ్రీకాంత్‌గౌడ్, ఎస్‌ఐలు

అల్వాల్: మల్కాజిగిరి ఎమ్మెల్యే చింతల కనకారెడ్డిని అల్వాల్ సీఐ శ్రీకాంత్‌గౌడ్, సర్కిల్ ఉప కమిషనర్ నళిని పద్మావతి, మచ్చ బొల్లా రానికి చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు మంగళవారం ఎమ్మెల్యే నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఎటు చూసినా గుంతలు.. మురుగు..

- మౌలాలి డివిజన్‌లో అధ్వాన రోడ్లతో ప్రజల ఇక్కట్లు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు
- మరమ్మతులు చేపట్టాలని స్థానికుల డిమాండ్


గుంతలు పడ్డ భరత్‌నగర్ రోడ్డు


చందాబాగ్ రోడ్డు దుస్థితి

మౌలాలి: డివిజన్‌లోని రోడ్లు గుంతలు, మురుగుతో దర్శనమిస్తున్నాయని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓల్డ్ సఫిల్‌గూడ, భరత్‌నగర్, షఫినగర్, వెంకటేశ్వరనగర్, చందాబాగ్, మారుతీనగర్, మౌలాలితోపాటు పలు ప్రాంతాల్లో అధ్వాన రోడ్లతో నరకం అనుభవిస్తున్నామని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఎపుడు ఏ ప్రమాదం జరుగుతుందోననే భయంతో ప్రయాణించాల్సి వస్తోందని ప్రజలు వాపోతున్నారు. ఈ దుస్థితిపై పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్ల మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

సాకారం కానున్న పాతికేళ్ల కల

- తుదిదశలో టీఆర్‌టీ ఫంక్షన్‌హాల్ నిర్మాణం
- మార్చిలో అందుబాటులోకి
- సీతాఫల్‌మండి ప్రజలకు వరం

ఫంక్షన్‌హాలు స్వరూపం..

విస్తీర్ణం: 5000 చదరపు అడుగులు
వ్యయం: రూ.2.80 కోట్లు
సీటింగ్ కెపాసిటీ: 1500 సీట్లు
అంతస్తులు: గ్రౌండ్ ప్లస్ వన్

సికింద్రాబాద్: సీతాఫల్‌మండిలో మల్టీ ఫంక్షన్‌హాలు నిర్మాణం పనులు తుది దశకు చేరుకున్నాయి. ప్రీ ఫాబ్రికేటెడ్ పద్ధతుల్లో నిర్మిస్తున్న ఈ ఫంక్షన్‌హాలును మార్చిలో ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. టీఆర్‌టీ క్వార్టర్స్‌లోని వెల్ఫేర్ సెంటర్‌కు చెందిన విశాలమైన స్థలంలో ఫంక్షన్‌హాలు, ఆడిటోరియం నిర్మించడం కోసం ఏడాదిన్నర క్రితం పనులు ప్రారంభించారు. ప్రతిపాదనల మార్పు, నిధుల హెచ్చింపు కారణాలతో నిర్మాణం పనులు ఆలస్యంగా ప్రారంభం అయినా ఆ తరువాత వేగం పుంజుకున్నాయి.

అధునాతన పద్ధతిలో నిర్మాణం..

టీఆర్‌టీ క్వార్టర్స్‌లో నిర్మిస్తున్న ఫంక్షన్‌హాలును పూర్తిగా అధునాతనమైన ప్రీ ఫ్యాబ్రికేటెడ్ తరహాలో పూర్తి చేస్తున్నారు. స్టీలుతో అవసరమైన పిల్లర్లు, పైకప్పులు బయటే సిద్ధం చేసి అమర్చుతున్నారు. ఇప్పటికి గ్రౌండ్, మొదటి అంతస్తు పైకప్పు పనులు పూర్తయ్యాయి. సైడ్ వాల్స్ అమర్చి, సీటింగ్ ఏర్పాటు చేయాల్సి ఉంది.

పద్మారావు కృషి ఫలితం...

పాతికేళ్ల క్రితం ఇక్కడ స్థానికుల కోసం వెల్ఫేర్ సెంటర్ ఉండేది. అది శిథిలావస్థకు చేరడంతో కొత్త ఆడిటోరియం నిర్మాణానికి ప్రతిపాదనలను సిద్ధం చేసి నిధులు కేటాయించారు. కొన్ని సమస్యల కారణంగా నిలిచిపోయిన ఆడిటోరియం నిర్మాణం పనులు తిరిగి ప్రారంభం కాలేదు. తెలంగాణ ఏర్పాటయ్యాక మంత్రి పద్మారావు కృషి ఫలితంగా కళ సాకారం అవుతుంది.

సీతాఫల్‌మండి పాలిట వరం..

సీతాఫల్‌మండిలో నిర్మించనున్న మల్టీలెవల్ ఫంక్షన్ హాలు ఈ ప్రాంత ప్రజలకు బహుళ ప్రయోజనకారిగా మారనుంది. 22 బస్తీలకు, 16 కాలనీలకు మధ్యలో టీఆర్‌టీ ఫంక్షన్‌హాలు అందుబాటులోకి వస్తుంది. స్థానికులు వివాహది శుభకార్యాలు నిర్వహించుకునేందుకు వీలుగా హాలు రూపుదిద్దుకుంటోంది.

ప్రజల అభీష్టం మేరకు నడుచుకోవాలి

లాలాపేట: ప్రజాప్రతినిధులైనా, అధికారులైనా ప్రజల అభీష్టం మేరకు నడుచుకోవాలని లోక్ జనశక్తి పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు పసుమాల శ్రీనివాస్ అన్నారు. ఆయన మంగళవారం లాలాపేటలో విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల లాలాపేట ఫ్లై ఓవర్ కింద జీహెచ్‌ఎంసీ అధికారులు నిర్మించ తలపెట్టిన గోదాం నిర్మాణ ప్రయత్నాలను న్యూ ఆర్యనగర్ వాసులు వ్యతిరేకించిన విషయాన్ని ప్రస్తావించారు. గతంలో పని చేసిన ప్రభుత్వాలు ఫ్లైఓవర్ కింద పచ్చదనం ఏర్పాటు చేస్తామని నిధులు కేటాయించి దానికి సంబంధించిన శిలాఫలకం సైతం ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. కానీ ఇటీవల స్థానిక ప్రజా ప్రతినిధులు, కింది స్థాయి అధికారులు కుమ్మక్కై అవసరం లేకున్నా నిధులను దండుకోవాలనే ఆలోచనతో గోదాం నిర్మాణాన్ని చేపడుతున్నారని ఆరోపించారు. అధికారులు దీనిపై స్పందించాలని డిమాండ్ చేశారు.

దళితులపై దాడికి నిరసన


ఎస్ఎస్ కార్యకర్తల దాడికి నిరసనగా దిష్టిబొమ్మను దహనం చేసినట్లు విద్యార్థి నాయకులు తెలిపారు.

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూలో దళితులపై దాడికి నిరసనగా వామపక్ష, దళిత, బహుజన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఆర్ట్స్ కళాశాల ఎదుట ఆర్‌ఎస్‌ఎస్ దిష్టిబొమ్మను దహనం చేశారు. స్వతంత్ర సంగ్రామంలో పీష్వాలను మహర్ సైన్యం ఓడించిన రోజును స్మరించుకుంటు భీమా కోరెగావ్‌లోని మహర్ల స్థూపం వద్ద నివాళ్లు అర్పిస్తున్న దళితులపై ఆర్

సాయినగర్‌లో మహా పడిపూజ



గౌతంనగర్: సాయినగర్‌లోని సాయిసమాజ్ చారిటబుల్ ట్రస్ట్ మాజీ చైర్మన్ హన్మంతరావు నివాసంలో మంగళవారం అయ్యప్ప మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో భాష్యం విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపకులు

గౌతంనగర్: మల్కాజిగిరి భాష్యం చాంప్స్ విద్యార్థులు కరాటే పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ఇటీవల బీహెచ్‌ఇఎల్‌లో నిర్వహించిన కుంగ్‌ఫూ పోటీల లో 5వ తరగతి విద్యార్థి వెంకట్ బంగారు పతకం, రుష్యంత్ వెండి పతకం, నిఖిల్, జస్వంత్, ద్రోణలు కాంస్య పతకాలను గెలుచుకున్నారు. వీరిని పాఠశాల డైరెక్టర్ రామకృష్ణ, సీఈఓ చైతన్య, జోనల్ ఇంచార్జి అంకమ్మరావు, ప్రిన్సిపల్‌లు రవిచంద్ర, లక్ష్మిలు మంగళవారం అభినందించారు.

సాంబశివగౌడ్‌కు డాక్టరేట్

ఉస్మానియా యూనివర్సిటీ: ఆర్ట్స్ కళాశాల పబ్లిక్ అడ్మిస్ట్రేషన్ విభాగం సీనియర్ అధ్యాపకులు ప్రొ.భూపతిరావు సహకారంతో అధ్యాపకులు డా. బాలబ్రహ్మాచారి, డా. శ్రీధర్ పర్యవేక్షణలో దేశగాని సాంబశివగౌడ్ పీహెచ్‌డీ పూర్తి చేశారు. ''ఎంపవర్‌మెంట్ ఆఫ్ బ్యాక్ వర్డ్ క్లాసెస్ ఎ స్టడీ ఆఫ్ 73 కానుస్టూషనల్ ఎమండ్‌మెంట్ యాక్ట్ ఇన్ నల్గొండ డిస్ట్రిక్ట్'' అనే అంశం పై పరిశోధనకు గాను నల్గొండకు చెందిన సాంబశివగౌడ్‌కు ఉస్మానియా యూనివర్సిటీ పీహెచ్‌డీని అందించింది. ఆయన ప్రస్తుతం జస్టిస్ చంద్రకుమార్ నేతృత్వంలో కొనసాగుతున్న తెలంగాణ సామాజిక న్యాయం జేఏసీలో పని చేస్తున్నారు.

వెబ్‌సైట్, క్యాలెండర్ ఆవిష్కరణ

సికింద్రాబాద్: సీతాఫల్‌మండి కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. స్థానిక శ్రీరామాంజనేయస్వామి దేవాలయంలో క్యాలెండర్‌తోపాటు సంస్థకు సంబంధించిన వెబ్‌సైట్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. ఒకవైపు ఉద్యోగం చేస్తూనే మరోవైపు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కారుణ్య సొసైటీ అధ్యక్షురాలు తోటుల వీణాసరస్వతిని అభినందించారు.

సభ్యత్వం తీసుకోవాలి


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న అసోసియేషన్ నాయకులు

మల్కాజిగిరి: టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ మల్కాజిగిరి ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ మంగళవారం మల్కాజిగిరిలో జరిగింది. సంఘం నాయకులు కామరాజు, విక్కీ మాట్లాడుతూ సభ్యత్వం లేని మెకానిక్‌లు సంఘంలో సభ్యత్వం తీసుకోవాలన్నారు. కుమార్‌యాదవ్, రాజేష్,బ్రహ్మాచారి, బాలక్రిష్ణ ,ప్రసాద్, చందు తదితరులు పాల్గొన్నారు.

శంకరమఠంలో ప్రత్యేక పూజలు

యాప్రాల్: శృంగేరి జగద్గురు మహాసంస్థానం వారి సైనిక్‌పురి శృంగేరి శంకర మఠంలో కొలువుదీరిన శ్రీ శారదాంబ అమ్మవారికి పుష్య పౌర్ణమి సందర్భంగా మంగళవారం ఉదయం మరకత శ్రీచక్రానికి కుంకుమార్చన, మహిళలతో విశేష కుంకుమార్చన, ప్రత్యేక పూజలు, చండీ హోమం అత్యంత వైభవంగా నిర్వహించారు. జయజయ శంకర టీవీ వారి ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులందరికి పూజా సామగ్రి ఉచితంగా అందజేశారు.

ఉరేసుకుని వృద్ధుడి ఆత్మహత్య

నేరేడ్‌మెట్: ఓ వృద్ధుడు ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడని నేరేడ్‌మెట్ ఎస్ఐ నాగరాజు పేర్కొన్నారు. ఎస్ఐ తెలిపిన వివరాలు... ఠాణా పరిధిలోని పాత నేరేడ్‌మెట్‌లో నివాసం ఉంటున్న ఏ.ఎస్.దొరైరాజ్(86) కాలుకు కొంత కాలం క్రితం గాయమైంది. తగ్గకపోతుండడంతో బాటు విపరీతమైన నొప్పి పెడుతోంది. నొప్పి తట్టుకోలేక మంగళవారం ఉదయం ఇంటి డాబాపైకి వెళ్లి తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

'టీఎస్ సెట్‌పై వీసీ నిర్లక్ష్యం'

ఉస్మానియా యూనివర్సిటీ: టీఎస్‌పట్ల వీసీ ప్రొ.రాంచంద్రం నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని అభ్యర్థులు మండిపడ్డారు. సెట్ ఫలితాలు విడుదలై 2 నెలలు కావస్తున్నా ఇంత వరకు సర్టిఫికెట్లను జారీ చేయకుండా జాప్యం చేస్తున్నారని పేర్కొన్నారు. సెట్‌లో అర్హత సాధించిన అభ్యర్థులు అధ్యాపక ఉద్యోగాలకు, పదోన్నతులు, పీహెచ్‌డీలో ప్రవేశానికి అర్హులని ఇంత వరకు సర్టిఫికెట్లు జారీ చేయకపోవడం తగదన్నారు.



కలెక్టర్‌ను కలిసిన జేసీ, జిల్లా అధికారులు

సాక్షి,మేడ్చల్ జిల్లా: నూతన సంవత్సరం సంబరాల్లో భాగంగా మంగళవారం మేడ్చల్ కలెక్టరేట్లో కలెక్టర్ ఎంవీరెడ్డిని జిల్లా జాయింట్ కలెక్టర్ ధర్మారెడ్డి, జిల్లా అధికారుల సంఘం అధ్యక్షుడు,డీపీఓ సురేష్‌మోహన్,జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డాక్టరు దాస్యనాయక్, రెవెన్యూ అధికారులు తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. డీపీఓ సురేష్ మోహన్ తమ శాఖకు చెందిన ఈవోపీఆర్డీలు,గ్రామ కార్యదర్శులతో కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా టీజీఓ జిల్లా అధ్యక్షుడు వినయ్‌కుమార్, జిల్లా పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వై వెంకటేశ్వర్లు తదితరులు కలెక్టర్ ఎంవీరెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న జేసీ ధర్మారెడ్డి, జిల్లా అధికారులు

కలెక్టర్‌ను కలిసిన ప్రజాప్రతినిధులు

జిల్లా కలెక్టర్ ఎంవీరెడ్డిని స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో కీసర ఎంపీపీ సుజాత, పలువురు ఎంపీపీలు,జెడ్పీటీసీలు,ఎంపీటీసీలు, సర్పంచులు ఉన్నారు.

కలెక్టర్‌కు లక్ష్మీనృసింహస్వామి ఆశీర్వచనం

కీసర: కొత్త ఏడాదిని పురస్కరించుకొని మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఎంవీరెడ్డికి చీర్యాల శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవస్థాన వేదపండితులు మంగళవారం స్వామివారి ఆశీర్వచనంతోపాటు, మహాప్రసాదాన్ని అందజేశారు.కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ, ధర్మకర్త శ్రీహరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బ్యూటీఫుల్

- ఫ్యాషన్‌కు పెద్దపీట వేస్తున్న పట్టణ, గ్రామీణ యువతులు
- బ్యూటీపార్లర్‌లు, మెహందీ షాపులకు భలే గిరాకీ

మేడ్చల్: మేడ్చల్ పట్టణ వాసులు రోజురోజుకు నగర సంస్కృతి వైపు ఆకర్షితులవుతున్నారు. ముఖ్యంగా మహిళలు ఈ విషయంలో ముందున్నారు. శుభకార్యాలు, వేడుకల్లో ఆకర్షణీయంగా కనిపించాలనే ఉద్దేశ్యంతో యువతులు, మహిళలు ఉద్యోగినులు పట్టణంలో వెలసిన బ్యూటీపార్లర్లను ఆశ్రయిస్తున్నారు. ఇటీవలి కాలంలో పట్టణం చుట్టుప్రక్కల ఇంజనీరింగ్ , మెడికల్, పీజీ కళాశాలలు వెలువడంతో అనేక మంది నగర విద్యార్థినులు స్థానికంగా నివాసముంటున్నారు. వారు తమ సంస్కృతిలో భాగంగా బ్యూటీపార్లర్లకు వెళ్లడం... ఆకర్షణీయంగా తయారవ్వడం చూసి స్థానిక యువతులు ఆ వైపు ఆకర్షితులవుతున్నారు. దీంతో బ్యూటీపార్లర్లకు గిరాకీ పెరిగింది. పనిలో పనిగా స్థానిక మహిళలు బ్యూటీషియన్ శిక్షణ పొంది స్థానికంగా పార్లర్లను ఏర్పాటు చేస్తున్నారు. రెండు మూడేళ్ల క్రితం మేడ్చల్ పట్టణంలో అక్కడక్కడ ఒకటి రెండు బ్యూటీపార్లర్లు మాత్రమే ఉండేవి. అలాంటిది ప్రస్తుతం గల్లీకొకటి చొప్పున వెలిశాయి. పట్టణంలో సుమారుగా 30 వరకు బ్యూటీపార్లర్లు ఉన్నాయంటే వాటి వైపు పట్టణ మహిళలు ఎలా పరుగులు పెడుతున్నారో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.



గోరింటాకు డిజైన్లను చూస్తున్న యువతి

మహిళలకు ఉపాధి...

ఇటీవల కొందరు ఔత్సాహికులు కొంత పెట్టుబడితో పార్లర్లను ప్రారంభించి ఉపాధి పొందుతున్నారు. బ్యూటీ పార్లర్లను నడుపుతున్న మహిళా యజమానులు రోజువారి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. శుభకార్యాలు ఉన్న సమయంలో రోజుకు రూ.500 నుంచి 800 వరకు ఆదాయం ఉంటుంది. ఆన్ సీజన్‌లో కూడ రోజుకు రూ.300లకు దగ్గరకుండా ఉపాధి దొరుకుతుందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



మేడ్చల్‌లో బ్యూటీపార్లర్లు



సొగసైన గోరింటాకు డిజైన్లకు డిమాండ్..

మహిళలకు అందాలు తెచ్చే ఫ్యాషన్‌లో మరొకటైన గోరింటాకు నూతన డిజైన్లను అలంకరించేందుకు పట్టణ యువతుల మాదిరిగా గ్రామీణ ప్రాంత యువతులు ఉత్సాహం కనబరుస్తున్నారు. ఎంత చిన్న శుభకార్యమైన సరే ఇదివరకటి రోజుల్లో ఆడపిల్లలు తమ పెరట్లోని గోరింటాకులు కోసి చక్కగా మెత్తగా వెన్న రుబ్బుకుని పెట్టుకుని ఎర్రగా పండిన చేతులను..చేతికే అందాన్ని తెచ్చిపెట్టిన గోరింటాకును చూసి మురిసిపోయేవారు. ప్రస్తుతం గోరింటాకు డిజైన్లలో నగర ప్రాంతాలలో వినూత్న మార్పులు రావడంతో గ్రామీణ యువతులు సైతం అదేబాటలో నడవడానికి ఉత్సాహం చూపుతున్నారు. డిజైన్లలో అరబిక్, మార్వాడి, పూల్, పత్తి, దుల్హన్, మోర్(నెమలి) లాంటి డిజైన్లు ప్రస్తుతం మార్కెట్‌లో అగ్రగామిలుగా ఉన్నాయి. సాధారణ సమయాల్లో చేతి వేళ్లకు, పెళ్లిళ్ల సమయాల్లో కాళ్లకు గోరింటాకు పెట్టుకునే యువతులు నూతన డిజైన్లు రావడంతో అన్ని సీజన్లలో అరచేతికి అందాన్ని తెచ్చే సింధూరానికే ప్రాధాన్యతనిస్తున్నారు.

నేర్చుకునేందుకు యువతుల ఉత్సాహం

బ్యూటీషియన్ శిక్షణ పొందేందుకు యువతులు ఉత్సాహం చూపుతున్నారు. తాను చదువుకునే రోజుల్లో బ్యూటీషియన్ కోర్సులో శిక్షణ పొందాను. భర్తపై ఆధారపడకుండా స్వంతంగా ఆర్థిక పరిస్థితి మెరుగుపరచుకునే స్థాయికి వచ్చా. నా దగ్గరకు వచ్చిన వారికి శిక్షణ ఇచ్చి ప్రోత్సహిస్తున్నా.



– రాగ జ్యోతి, మునీరాబాద్

అన్ని డిజైన్లకు మంచి డిమాండ్

మొదట్లో మేడ్చల్‌లో నూతన గోరింటాకు డిజైన్లకు పెద్దగా క్రేజ్ ఉండేది కాదు. దీంతో భర్త సహాయంతో మేడ్చల్ మార్కెట్‌లో గిఫ్ట్ గ్యాలరీ దుకాణం ఏర్పాటు చేసి వచ్చే మహిళలకు గోరింటాకులో నూతన డిజైన్లను వివరించేదాన్ని. ప్రస్తుతం మహిళలు నూతన డిజైన్లు కావాలంటూ వస్తున్నారు. గోరింటాకు డిజైన్లతో నిరుద్యోగ యువతులు సులువుగా ఉపాధి పొందవచ్చు.



– సంధ్యా, డిజైనర్, మేడ్చల్

న్యూస్ బాక్స్

నేడు 104 వైద్యసేవలు

ఘట్‌కేసర్‌టౌన్: ఘట్‌కేసర్ క్లస్టర్ కీసర మండలంలోని రాంపల్లి, కరీంగూడ, ఆర్ఎల్‌నగర్‌లో బుధవారం 104 వైద్యసేవలు అందించనున్నట్లు జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి నారాయణ్‌రావ్ తెలిపారు. వైద్య పరీక్షలతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేస్తామన్నారు.

విద్యార్థులకు క్రీడాసామగ్రి అందజేత



క్రీడా సామగ్రి అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్

మేడ్చల్: మేడ్చల్‌లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి రూ.20 వేల విలువ గల క్రీడా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు తాను ఎల్లప్పుడు అండగా ఉంటానన్నారు. కార్యక్రమంలో పీడీ శంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బిల్‌కలెక్టర్లపై చర్యలు తీసుకోవాలని వినతి

ఘట్‌కేసర్‌టౌన్: ఘట్‌కేసర్ పంచాయతీలో పన్నుల పెంపుపై అసత్య ప్రచారం చేస్తున్న బిల్‌కలెక్టర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సర్పంచ్ యాదగిరియాదవ్ కలెక్టర్‌కు మంగళవారం ఫిర్యాదు చేశారు. గ్రామంలో సర్పంచ్ పన్నుల పెంపు చేశారని విషపు ప్రచారం చేస్తున్నారని లేఖలో పేర్కొన్నారు.

అక్రమ జన్మదిన పత్రాల జారీపై...

అక్రమంగా జన్మదిన ధ్రువీకరణ పత్రాలను జారీచేస్తున్న ఘట్‌కేసర్ కార్యదర్శి, సహకరిస్తున్న బిల్ కలెక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సర్పంచ్ యాదగిరియాదవ్ కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.

కార్యదర్శులతో ఎంపీడీఓ సమావేశం



మాట్లాడుతున్న ఎంపీడీఓ అరుణారెడ్డి

ఘట్‌కేసర్‌టౌన్: ఘట్‌కేసర్ ఎంపీడీఓగా నూతనంగా బాధ్యతలను స్వీకరించిన అరుణారెడ్డి మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ విధులో నిర్లక్ష్యం చేయకూడదని, ప్రజలను భాగస్వామ్యం చేయాలన్నారు. ప్రభుత్వ పనుల నిర్వాహణలో పాలు పంచుకోవాలని కార్యదర్శులకు సూచించారు. సమావేశంలో మండల విస్తరణ అధికారిని సునంద, కార్యదర్శులు ఉన్నారు.

ఆనవాయితీ ప్రకారమే గట్టుమైసమ్మ జాతర

ఘట్‌కేసర్ టౌన్: అనాదిగా వస్తున్న ఆనవాయితీ ప్రకారమే గట్టుమైసమ్మ జాతర సంక్రాంతి పండుగ తర్వాత వచ్చే మొదటి ఆదివారం రోజున నిర్వహిస్తామని తహసీల్దార్ రాజేశ్వర్‌రెడ్డి, దేవాదాయ శాఖ అధికారిని భాగ్యలక్ష్మి, సీఐ ప్రకాష్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో యాదవ సంఘం సభ్యులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ 543/8 సర్వేనంబర్‌లో ఉన్న అమ్మవారి ఆలయం ప్రభుత్వ భూమిలో లేదని, ముమ్మాటికి అది పట్టా భూమేనన్నారు. జాతర నగదు లావాదేవీలన్ని అమ్మవారి బ్యాంకు ఖాతాద్వారానే జరుగుతాయని, చందాలు వసూలు చేసిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆలయం ఆవరణలో శాశ్వత నిర్మాణాలు చేపట్టే అధికారం ఎవరికీ లేదని, అభివృద్ధి పనులన్నీ అమ్మవారి పేరుమీదనే జరుగుతుందన్నారు. జాతరకు సహకరిస్తామని యాదవులు ఈ సందర్భంగా అధికారులకు హామీ ఇచ్చారు. సమావేశంలో సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్, చిత్తారి, రాజబోయిన యాదగిరియాదవ్, సత్యనారాయణ, పొన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ రాజేశ్వర్‌రెడ్డి, ఈఓ భాగ్యలక్ష్మి

సమస్యలపై గళమెత్తిన ప్రజలు


రాంపల్లి గ్రామసభ


చీర్యాల గ్రామసభ


అహ్మద్‌గూడ గ్రామసభ

కీసర: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మంగళవారం నిర్వహించిన గ్రామసభల్లో ప్రజలు గళమెత్తారు. మండలంలోని చీర్యాల, రాంపల్లి, అహ్మద్‌గూడ గ్రామాల్లో ఆయా గ్రామాల పంచాయతీ పాలకులు, అధికారులు గ్రామసభలను నిర్వహించారు. చీర్యాల గ్రామంలో సర్పంచ్ లావణ్య అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభల్లో గ్రామస్తులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామానికి చెంతనే ఉన్న జవహార్ నగర్ చెత్త డంపింగ్‌యార్డు వల్ల కలుగుతున్న ఇబ్బందులను సభ దృష్టికి తీసుకువచ్చారు. డంపింగ్‌యార్డును ఎత్తివేసే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామసభలో తీర్మాణించారు. అహ్మద్‌గూడ గ్రామంలో జరిగిన గ్రామసభలో గ్రామంలో ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి పనులు, చేపట్టాల్సిన పనులపై చర్చించారు. ఆర్‌జీకే కాలనీలో 15 లక్షల వ్యయంతో మురికికాలువ నిర్మాణ పనులు చేపట్టామని సర్పంచ్ నానునాయక్ తెలిపారు. ఇక ఎంపీటీసీ కోటా కింద 6 లక్షలు, జెడ్పీటీసీ కోటా కింద 5 లక్షల నిధులు మంజూరయ్యాయని అధికారులు సభలో తెలిపారు. రాంపల్లి గ్రామంలో సర్పంచ్ మునిగంటి జ్యోతి అధ్యక్షతన జరిగిన గ్రామసభకు గ్రామస్తుల నుండి స్పందన కరువైంది. గ్రామసభలో చర్చించిన అంశాలను అమలు చేయడంలో అధికారులు పూర్తి విఫలమవుతున్నారన్న కారణంగా గ్రామస్తులు హజరుకాలేదు. గ్రామంలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలపై ఉపసర్పంచ్ మహిపాల్‌రెడ్డి సభ దృష్టికి తీసుకువచ్చారు. అక్రమ నిర్మాణాలను వెంటనే నిలుపుదల చేయాలని గ్రామకార్యదర్శికి విన్నవించారు. అనంతరం గ్రామంలో వివిధ సమస్యలపై చర్చించారు. సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు సర్పంచ్ జ్యోతి తెలిపారు. ఎంపీటీసీలు శ్రీనివాస్‌గౌడ్, వనితారెడ్డి, సత్తిరెడ్డి, ఆయా గ్రామాల కార్యదర్శులు, రెవెన్యూ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వరి పంటను చలి నుంచి కాపాడుకోవాలి


అవగాహన కల్పిస్తున్న రమేష్

శామీర్‌పేట్: వరి పంటను చలి నుంచి కాపాడుకోవాలని శామీర్‌పేట మండల వ్యవసాయ అధికారి రమేష్ అన్నారు. శామీర్‌పేట మండల రైతులు వరి నాటు పనులు మొదలు పెట్టినందుకు గాను రైతులకు అవగాహన కల్పించారు. చలి తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల రాత్రి సమయాల్లో తుకంపై ఎండు గడ్డి కప్పి కాపాడుకోవాలని, దోమ పోటు రాకుండా ముందు జాగ్రతలు తీసుకోవాలని రైతులకు సూచించారు. వరి నాటు వేసిన 25 రోజుల్లో కలుపు తీయాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ శ్రీలేఖ, రైతులు పాల్గొన్నారు.

గ్రామాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తా


సమావేశంలో పాల్గొన్న సర్పంచ్ తదితరులు

ఘట్‌కేసర్: గ్రామాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తానని కొండాపూర్ సర్పంచ్ ఉట్కూరి శ్రీహరి అన్నారు. కొండాపూర్‌లో మంగళవారం నిర్వహించిన గ్రామపంచాయతీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో అవసరమైన చోట సీసీరోడ్లు నిర్మించనున్నట్లు వివరించారు. గ్రామంలో ఉన్న నీటి ట్యాంకులకు మరమ్మతులు చేసి పెయింటింగ్ వేయనున్నట్లు వివరించారు. గతంలో చేసిన తీర్మాణాలకు చెందిన పనులను వేగవంతం చేయనున్నట్లు వివరించారు. గ్రామకార్యదర్శి నరసింహారావు, ఉపసర్పంచ్ మశ్చేందర్‌రెడ్డి, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



శామీర్‌పేట్: రైతుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలకు రైతులు రుణపడి ఉంటారని మేడ్చల్ జిల్లా రైతు సమన్వయ కమిటీ సభ్యులు కమటం క్రిష్ణారెడ్డి, శామీర్‌పేట మండల టీఆర్‌ఎస్‌పార్టీ అధ్యక్షులు అనిల్ రెడ్డి అన్నారు. నూతన సంవత్సరంలో 24 గంటల నిరంతర వ్యవసాయ విధ్యుత్ అందిస్తున్నందుకు గాను మంగళవారం జగన్‌గూడ గ్రామంలో అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగరాజు గుప్త, రైతులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామకంఠ సమస్యపై రగడ

- రీ సర్వే చేయాలని డిమాండ్
- గ్రామసభలో 'సాక్షి'కథనంపై ప్రత్యేక చర్చ


జవహర్‌నగర్ గ్రామసభలో పాల్గొన్న ప్రజలు

జవహర్‌నగర్: జవహర్‌నగర్ గ్రామకంఠ విషయంలో రెవెన్యూ అధికారుల యజమాయిషిని తగ్గించాలని పాలవర్గ సభ్యులు డిమాండ్ చేశారు. మంగళవారం జవహర్ నగర్ సర్పంచ్ లీడర్ మల్లేష్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి మల్లారెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలను సభ ముందుంచారు. ఈ సందర్భంగా పీడీఎం జంటనగరాల అధ్యక్షుడు చంద్రమౌళి, సీపీఐ జిల్లా నాయకుడు రొయ్యల క్రిష్ణమూర్తిలు మాట్లాడుతూ గత నెల 19న సాక్షిలో ప్రచూరితమైన 'పేదలకో న్యాయం.. పెద్దలకో న్యాయం'కథనంపై ప్రత్యేక చర్చను లేవదీశారు. గతంలో నిర్వహించిన సర్వేలో అవకతవకలు జరిగాయని అంతేకాకుండా రెడ్‌మార్క్‌లు పెట్టి పేదలను భయభ్రాంతులకు గురిచేయడంపై మండిపడ్డారు. 1998లో జవహర్‌నగర్‌ను 334 ఎకరాల గ్రామకంఠంగా గుర్తిస్తే దానిని కుదించి ప్రస్తుతం 318 ఎకరాలను మాత్రమే గ్రామకంఠంగా ఏర్పాటు చేశారన్నారు. మిగిలిన 600 ఎకరాలలో జీవిస్తున్న ప్రజల పరిస్థితుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. పనికిరాని యూజర్‌టాక్స్‌లు ఇస్తూ అధికడబ్బులు వసూలు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు వారి ఇండ్లముందే సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు వేసుకోవడాన్ని విమర్శించారు. ఎంపీటీసీ సతీష్ మాట్లాడుతూ ప్రధాన రహదారిపై మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం రెవిన్యూ అధికారులు ఏర్పాటు చేసిన రెడ్‌మార్క్‌ను గ్రామపంచాయతీకి అప్పగించడంతో పాటు పలుఅంశాలపై పాలకవర్గ సభ్యులు తీర్మాణాలు చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఓ వెంకటేష్, ఉపసర్పంచ్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, ఎంపీటీసీలు రంగుల సతీష్, తోటపల్లి శంకర్, కటికల శ్యామల, బొబ్బిలి మంజుల, కారింగుల శోభ, బోరెడ్డి రాధ, యాదమ్మయాదవ్, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

అండర్‌పాస్ వద్ద రోడ్డు కోసం సర్వే


స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ఘట్‌కేసర్: మండలంలోని అవుశాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న రైల్వే అండర్‌పాస్ వద్ద వాహనాలు రాకపోకలు సాగించడానికి దారికోసం మంగళవారం సర్వే నిర్వహించారు. అండర్‌పాస్ బ్రిడ్జి పూర్తయిన వాహనాలు వెళ్లడానికి దారి లేకపోవడంతో ఆ మార్గంలో రాకపోకలు సాగడం లేదు. దీంతో గ్రామస్తులు, పలువురు ప్రజా ప్రతినిధులు స్థానిక తహసీల్దార్ పీ రాజేశ్వర్‌రెడ్డిని సర్వేచేయించి దారిని ఏర్పాటు చేయవలసిందిగా కోరడంతో సర్వే నిర్వహించారు. వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా దారిని ఏర్పాటుచేస్తామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పెద్ధొల్ల రమేష్, ఉపసర్పంచ్ ఏనుగుసుదర్శన్‌రెడ్డి, ఎంపీటీసీ కొట్టి గోపాల్‌రెడ్డి, సర్వేయర్ శ్రీనివాస్, వీఆర్‌ఓ గంగధర్ తదితరులు పాల్గొన్నారు.

కీసర తహసీల్దార్‌గా సురేందర్


బాధ్యతలు చేపట్టిన సురేందర్

కీసర: కీసర తహసీల్దార్‌గా సురేందర్ మంగళవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఆయన కలెక్టరేట్‌లోని ఈ సెక్షన్‌లో పనిచేసి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన వెంకట ఉపేందర్‌రెడ్డి ప్రమోషన్‌పై డిప్యూటి కలెక్టర్‌గా వెళ్లారు.

ఎస్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

ఘట్‌కేసర్‌టౌన్: రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్‌టీయూ)–2018 క్యాలెండర్‌ను ఘట్‌కేసర్ మండల ఎంపీపీ బండారు శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ మంద సంజీవరెడ్డి ఆవిష్కరించారు. ఈ మేరకు మంగళవారం ఎస్‌టీయూ సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలను మెరుగుపర్చాల్సిన బాధ్యత ఉపాధ్యాయులేదనన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బి.వెంకటేశ్వర్లు, ఘట్‌కేసర్,మేడిపల్లి ఎస్‌టీయూ అధ్యక్షులు ఆర్.శ్రీరాములు,ఆర్.నాగార్జునగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పార్కుల అభివృద్ధికి కృషి



కీసర: నాగారం గ్రామంలో పార్కు ల అభివృద్ధికి కృషి చేయనున్నట్లు సర్పంచ్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. గ్రామంలోని ఎస్వీనగర్ కాలనీలో పార్కు స్థలం కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని వివిధ లే ఔట్లలో గల పార్కు స్థలాలను గుర్తించి వాటిని పరిరక్షించి కాలనీవాసులకు ఉపయోగకరంగా ఉండే విధంగా అభివృద్ధి పరచనున్నట్లు తెలిపారు. కాగా ఎస్వీనగర్ పార్కులోని ఆట వస్తువులకు, సామాగ్రికి 40 వేల ఆర్థికసాయాన్ని అందజేసిన స్థానిక వార్డు సభ్యుడు గూడూరు ఆంజనేయులుగౌడ్‌ను ఆయన అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి


శ్రీనివాస్ (ఫైల్)

జవహర్‌నగర్: రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న ఓ వ్యక్తిని గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌పరిధిలోని అంబేద్కర్‌నగర్ ప్రధాన రహదారిలో మంగళవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. ఎస్‌ఐ నాగరాజు, బాధితుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం చిన్నవడిశాల గ్రామానికి చెందిన కన్నెబోయిన శ్రీనివాస్(36) జవహర్‌నగర్‌లోని మల్లికార్జుననగర్‌లో జీవిస్తున్నారు. ప్రతిరోజు మాదిరిగానే తెల్లవారుజామున 5.30 నిమిషాల సమయంలో బస్సు ఎక్కడానికి కేఎన్ఆర్‌కాలనీ వద్దకు నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్‌ఐ నాగరాజు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ప్రధాన రహదారిలో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు.

కుత్బుల్లాపూర్

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

కుత్బుల్లాపూర్: 97053 47192
జగద్గిరిగుట్ట: 95530 22224
సుభాష్‌నగర్: 79893 83158
దుండిగల్: 93908 40390
సూరారం: 98493 50144
గాజులరామారం: 99516 16081
చింతల్: 98666 59286
జీడిమెట్ల: 99085 05819
రంగారెడ్డినగర్: 98666 59286
నిజాంపేట్: 97053 48167



రిజర్వాయర్లు శుభ్రం చేసిన కార్మికులు





పేరుకుపోయిన మట్టిని శుభ్రం చేస్తున్న కార్మికులు

చింతల్: కుత్బుల్లాపూర్ పరిధిలో ఉన్న రిజర్వాయర్లను శుభ్రపరిచే కార్యక్రమాన్ని చేపట్టారు జలమండలి అధికారులు, జంట సర్కిళ్ల పరిధిలో జగద్గిరిగుట్ట, షాపూర్‌నగర్, జీడిమెట్ల, జీడిమెట్ల పారిశ్రామిక వాడలలో ఉన్న నాలుగు రిజర్వాయర్లను మంగళవారం శుభ్రం చేసే పనిలో పడ్డారు. ఒక్కో రిజర్వాయర్ వద్ద పదుల సంఖ్యలో కార్మికులు రోజు మెత్తం కష్టపడి రిజర్వాయర్లో పేర్కొన్న మట్టిని తోడి, గోడలతో సహ మెత్తం రిజర్వాయర్‌ను క్లీన్‌గా మార్చేశారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గ పరిధిలో మంగళవారం, బుధవారం నీటి సరఫరాలో అంతరాయం ఉంటుందని జలమండలి అధికారులు తెలిపారు.


దర్జాగా అక్రమ నిర్మాణాలు



వివాదస్పద స్థల లే అవుట్



అక్రమంగా వెలుస్తున్న నిర్మాణం



హెచ్‌ఎంటీ స్థలంగా సూచిస్తూ పెట్టిన బోర్డు

- హెచ్‌ఎంటీ, రెవిన్యూ విభాగాల మధ్య స్థల పంచాయితీ
- వివాదాస్పద స్థలంలో పుట్టుకొస్తున్న నిర్మాణాలు
- 17 ఏళ్ల తరువాత వెలిసిన నిర్మాణాలపై పలు అనుమానాలు

కుత్బుల్లాపూర్: అసలే అది వివాదాస్పద స్థలం. హెచ్‌ఎంటీ యాజమాన్యం,మండల రెవెన్యూ అధికారులకు ఈవిషయంలో ఇరు విభాగాల మధ్య పంచాయితీ తేలకముందే సందట్లో సడేమియాగా దర్జాగా నిర్మాణాలు చోటు చేసుకున్నాయి. వివాదస్పద స్థలాల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను అటు రెవెన్యూ.. ఇటు సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు చోద్యం చూస్తుండడంతో అందివచ్చిన అవకాశాన్ని అక్రమార్కులు చక్కగా ఉపయోగించుకుంటున్నారు ఇక్కడి ఆక్రమణదారులు. 17 ఏళ్ల క్రితం ప్రభుత్వ అసైన్డ్ భూమిలో లే అవుట్ చేశారన్న ఆరోపణతో నిలిచిపోయిన స్థలంలోనే ఇటీవల నిర్మాణాలు జోరందుకున్నాయి. అప్పట్లో ఆగిపోయిన స్థలాలకు ఇప్పుడు రెక్కలు రావడం వెనుక ఆంతర్యమేమిటన్నదే ప్రశ్నార్థకంగా మారింది. అధికారుల అండదండలా.. స్థానిక నాయకుల ప్రోత్భలమా.. తెలియదు గానీ ఏకంగా సుమారు 200 గజాల చొప్పున 4 నిర్మాణాలు రాత్రికి రాత్రే వెలిశాయి.

మున్సిపాలిటీగా ఉన్నప్పుడే వివాదం..

కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయానికి కూతవేటు దూరంలోని అసైన్డ్ స్థలం (38 గుంటలు) విషయం 2000 సంవత్సరంలో అప్పటి మున్సిపల్ కౌన్సిల్‌లో వివాదం రేగగా అక్కడ అనుమతులు ఇవ్వకూడదని అధికారులు నిర్ణయించారు. హెచ్‌ఎంటీ స్థలంతో పాటు అసైన్డ్ స్థలం ఉండగా ఇక్కడ తాజాగా జరుగుతున్న నిర్మాణాలు అధికారుల కనుసన్నల్లోనే జరుగుతున్నాయన్నదే ప్రధాన ఆరోపణ. సదరు స్థలంలో నిర్మాణాలు జరుగుతున్న సమయంలో సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, ప్రస్తుతం నాలుగు నిర్మాణాలు ప్రహరీ, ఒక్కో గదిని నిర్మించారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

పథకం ప్రకారం నిర్మాణాలు..

ముందస్తు పథకం ప్రకారమే నిర్మాణదారులు ప్రహరీ, ఒక్కో గదిని నిర్మించి ఇంటి నంబర్లు వేసుకునే దిశగా పావులు కదుపుతున్నట్లు తెలిసింది. ఈ నిర్మాణాలకు అనుమతులు లేవు. కానీ కొన్నేళ్ల క్రితం రిజిస్టర్ చేసుకున్న డాక్యుమెంట్ల ఆధారంగా బిల్ కలెక్టర్లకు పెద్ద మొత్తంలో డబ్బులు ముట్టజెప్పి ఈ పథక వ్యూహ రచన చేసినట్లు వినికిడి. నిర్మాణాలకు ఆపకుండా టౌన్ ప్లానింగ్ అధికారులకు సైతం పెద్ద మొత్తంలో చేతులు మారినట్లు తెలిసింది. ఏది ఏమైనా కోట్లాది రూపాయలు విలువ చేసే వివాదస్పద స్థలంలో నిర్మించిన నిర్మాణాలపై అధికారులు ఏలా స్పందిస్తారన్నదే వేచి చూడాలి.

కలెక్టర్, గ్రేటర్ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తాం..



ప్రభుత్వ స్థలాలను కాపాడాలన్న ఉద్దేశం అధికారులకు ఉండాలి. ప్రస్తుతం నిర్మించిన నిర్మాణాలను గతంలో మున్సిపాలిటీగా ఉన్నప్పుడు మేమే ఈ లే అవుట్‌ను వ్యతిరేకించాం. అప్పట్లో ఈ స్థలం అసైన్డ్ స్థలంగా గుర్తించారు. అదే స్థలంలో ఇప్పుడు నిర్మాణాలు జరుగుతుంటే అధికారులు ఎందుకు అడ్డుకోవడం లేదో అర్థం కావడం లేదు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, గ్రేటర్ కమిషనర్‌లకు ఫిర్యాదు చేస్తా.

–కె.ఎం. గౌరీష్, మాజీ కార్పొరేటర్

న్యూస్ బాక్స్

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఐలయ్య

జగద్గిరిగుట్ట: ప్రభుత్వ పాఠశాలలను మెరుగు పర్చాలని సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఐలయ్య అన్నారు. మంగళవారం జగద్గిరిగుట్టలో ఎస్టీయూ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఐలయ్య చేతుల మీదుగా విడుదల చేశారు. ఐలయ్య మాట్లాడుతూ ప్రభుత్వ కేజీ టు పీజీ విద్యకై ఉద్యమించాలని కోరారు. తెలంగాణ ఏర్పడిన అనంతరం చాలా పాఠశాలను మూసివేశారని ఆవేదనవ్యక్తం చేశారు. ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం నాయకులు పాల్గొన్నారు.

మురుగు వదిలితే కఠిన చర్యలు



పాఠశాల ప్రతినిధులతో మాట్లాడుతున్న సర్పంచ్ మంగమ్మ

దుండిగల్: బౌరంపేటలోని శ్రీచైతన్య ఐఏఎస్ అకాడమీ, కేకేఆర్ గౌతమ్ స్కూల్ నుంచి వస్తున్న మురుగు మరకమ్మకుంట చెరువులోకి చేరడం వల్ల చేపలు చనిపోవడంతో పాటు దుర్వాసన వ్యాపిస్తుందని, రైతుల పొలాల్లోకి వెళ్లడంతో పంట నష్టపోతున్నామని గ్రామస్థులు సర్పంచ్ మంగమ్మ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఆమె మంగళవారం ఆయా విద్యా సంస్థల యాజమాన్యాలతో మాట్లాడారు. పది రోజుల్లోపు మురుగుపై శాశ్వత పరిష్కారం తీసుకోవాలనీ లేని పక్షంలో కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. గ్రామ కార్యదర్శి పర్వతాలు, గ్రామస్తులు ఉన్నారు.

ప్రాణాలకు ఏదీ భరోసా



రక్షణ కవచాలు ధరించకుండానే పనులు చేస్తున్న సిబ్బంది

సూరారం: విద్యుత్తు కార్మికుల ప్రాణాలకు భద్రత కరువైంది. మంగళవారం సూరారం డివిజన్ సంజయ్‌గాంధీనగర్‌లో కొత్తగా ఏర్పాటు చేస్తున్న విద్యుత్ స్తంభాలకు వైర్లను అమర్చే పనులు చేపట్టారు. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ కార్మికులకు ఎటువంటి రక్షణ చర్యలు చేపట్టకుండానే పనులను ప్రారంభించారు. పక్కనే హైటెన్షన్ విద్యుత్తు లైన్‌లు వెళ్తున్నా పట్టించుకోని కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. ప్రాణాలు దృష్టిలో ఉంచుకుని రక్షణ కవచాలు ఏర్పాటు చేయాలని సిబ్బంది కోరుతున్నారు.

డీపోచంపల్లిలో పీహెచ్‌సీ ఏర్పాటు



ఎమ్మెల్యే వివేకానంద్‌ను కలిసిన యువకులు

జీడిమెట్ల: డీపోచంపల్లిలో ప్రాంతీయ ఆరోగ్య కేంద్రం రానున్నట్లు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. మంగళవారం వివేకానంద్ విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పటాన్ చెరువులోని ప్రాంతీయ ఆరోగ్య కేంద్రాన్ని ఘట్‌కేసర్‌కు బదిలీ అవుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే సదరు కేంద్రం డీ పోచంపల్లికి బదిలీ అయ్యేలా చర్యలు తీసుకున్నారు.

సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిసిన యువకులు..

సుభాష్‌నగర్ డివిజన్ రాంరెడ్డినగర్‌కు చెందిన యువ నాయకుడు సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో పలువురు యువకులు మంగళవారం ఎమ్మెల్యే వివేకానంద్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నవీన్, రుకేష్‌రెడ్డి, సాయికుమార్, విజయ్‌కుమార్ ఉన్నారు.

స్వచ్ఛత ఎక్కడ..?


రుక్మిణి ఎస్టేట్స్‌లో..

కుత్బుల్లాపూర్: స్వచ్ఛ భారత్.. స్వచ్ఛ సర్వేక్షణ్.. స్వచ్ఛ రన్.. స్వచ్ఛ కుత్బుల్లాపూర్ అంటూ ప్రసంగాలతో, అవగాహన సభలలో పారిశుధ్యం నుంచి ఊదరగొడుతున్న జీహెచ్ఎంసీ అధికారులు ఆ దిశగా తీసుకుంటున్న చర్యలలో నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల పరిధిలో 8 డివిజన్లకు గాను మొత్తం 870 మంది పారిశుద్ధ్య విభాగం సిబ్బంది ఉన్నారు. వీరిలో 48 మంది ఎస్ఎఫ్ఏలు, 3 జవాన్లు, ఇద్దరు ఎస్.ఎస్.లు, ఒక ఏఎమ్ఓహెచ్, ఇద్దరు డీసీలు ఉండగా మిగిలిన వారు పారిశుద్ధ్య కార్మికులు. వీరికి తోడుగా ఇంటింటికీ తిరిగి చెత్తను సేకరించే సిబ్బంది అదనం. ఇంత మంది సిబ్బంది ఉన్న సర్కిళ్ల పరిధిలో ఎక్కడపడితే అక్కడ చెత్త కుప్పలు కుప్పలుగా కనిపిస్తుంది. ఇంత మంది సిబ్బంది ఉన్న బస్తీలలో, కాలనీలలో ఎప్పటికప్పుడు చెత్తను తరలించలేకపోతున్నారు. పారిశుధ్య సిబ్బంది. ఇక ఎక్కడ పడితే అక్కడ చెత్తను తగులబెట్టడం మరింత ఇబ్బంది కలిగించే అంశం.


సుచిత్రా వెన్నెలగడ్డ రోడ్డులో..



రంగారెడ్డినగర్ ఇండస్ట్రీ గేటు వద్ద ..


బ్యాంక్ కాలనీలో చెత్తను తగులబెడుతున్న దృశ్యం

ఓటర్ల తొలగింపుపై నేడు కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన

సూరారం: నియోజకవర్గంలో సగం ఓట్లను అక్రమంగా తొలగించిన నేపథ్యంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ తెలిపారు. ఉదయం 10 గంటలకు కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయాల వద్ద జరిగే కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు. ఓట్లు కోల్పోయిన వారు తమ ఓటర్ కార్డులను తీసుకురావాలని సూచించారు.

ఉచిత ఆరోగ్య పరీక్షలు


వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

కుత్బుల్లాపూర్: శ్రీ న్యూట్రిషన్ సెంటర్ ఆధ్వర్యంలో మంగళవారం సుచిత్ర సెంటర్ వద్ద వెల్‌నెస్ ప్రొఫైల్ పరీక్షలను చేశారు. వాకర్స్, పాదచారులు తమ బరువు, వయస్సుకు తగ్గట్టుగా కొవ్వు, కండ శాతం, చర్మం కింద కొవ్వు, బీఎంఆర్ వంటి విషయాలపై అక్కడికక్కడే అనుమానాలు నివృత్తి చేశారు. సుమారు 120 మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించారు.

4న శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల వేలంపాట

జగద్గిరిగుట్ట: ఈ నెల 4న జగద్గిరిగుట్ట శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఈవో ఆంజనేయులు తెలిపారు. జనవరి 21, 22, 23లలో జగద్గిరిగుట్ట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలకు సంబంధించి స్వామి ప్రసాదం, కొబ్బరి కాయలు, పులిహోర తదితర వాటి వేలం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల వారు ఈ నెల 4న ఉదయం 9 గంటల వరకు శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు హాజరై వేలంలో పాల్గొనాలని అధికారులు కోరారు.

అభినందనలు


సర్పంచ్‌ని అభినందిస్తున్న ఉద్యోగులు

కుత్బుల్లాపూర్: ఇటీవల కేంద్ర ప్రభుత్వం జరిపిన సర్వేలో దేశంలోనే 19వ ఉత్తమ గ్రామ పంచాయతీగా కొంపల్లిఎంపికైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం ఈవో శ్రీనివాస్ నేతృత్వంలో గ్రామ పంచాయతీ సిబ్బంది నాగమణిని పలువురు సత్కరించారు.

ఆర్థికసాయం


ఆర్థికసాయం అందజేస్తున్న శంభీపూర్‌రాజు

దుండిగల్: నిరుపేదలను ఆదుకునేందుకు తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని, ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ శంభీపూ ర్‌రాజు అన్నారు. సూరారం డివిజన్ విశ్వకర్మ కాలనీకి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన షరీఫ్, కుర్బానా దంపతుల కుమార్తె రహానా బేగం వివాహం ఈ నెల 5న జరగనుంది. పెళ్లి ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును మంగళవారం ఆశ్రయించారు. స్పందించిన ఆయన రూ.10 వేల చెక్కును అందజేశారు. షాదీ ముబారక్ ద్వారా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశంగౌడ్ ఉన్నారు.

అసైన్డ్ భూములను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

దుండిగల్: రైతులకు కేటాయించిన అసైన్డ్ స్థలాలను కబ్జా చేసి రెవిన్యూ రికార్డుల్లో పేర్లు నమోదు చేయించుకున్న వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు గ్రామసభలో ఆగ్రహం వ్యక్తం చేశారు. దుండిగల్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో మంగళవారం సర్పంచ్ కావలి గణేష్ అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ఇటీవల భూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా వెలుగు చూసిన అక్రమాలపై గ్రామస్తులు అధికారులను నిలదీశారు. సర్వే నం. 453, 454లలో గతంలో ప్రభుత్వం రైతులకు అసైన్డ్ భూముల్లో గ్రామానికి చెందిన 14 మంది వ్యక్తులు రెవిన్యూ రికార్డుల్లో పేర్లు పొందు పర్చుకోవడంపై దుమారం రేగింది. దీనిపై వీఆర్వో శ్రీను బదులిస్తూ ఈ విషయంపై ఉన్నతాధికారులు విచారణ చేపడుతున్నారని పేర్కొన్నారు. ఎంపీ మల్లారెడ్డి సంసద్ ఆదర్శ్ గ్రామ యోజన పథకంలో భాగంగా దుండిగల్ గ్రామాన్ని దత్తత తీసుకోగా వారి కుటుంబ సభ్యులకు చెందిన ఎంఎల్ఆర్ఐటీఎం కళాశాల యాజమాన్యం 8ఎకరాల ఎఫ్‌టీఎల్, అసైన్డ్ స్థలాలను పూడ్చి వేసి నిర్మాణాలు చేపడుతున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన సర్పంచ్ కావలి గణేష్ స్థలాల ఆక్రమణల విషయాలు రెవిన్యూ పరిధిలో ఉంటాయని, సదరు స్థలంలో నిర్మాణాలు చేపడితే గ్రామ పంచాయతీ నుంచి నోటీసులు ఇస్తామని బదులిచ్చారు. అసైన్డ్ స్థలాల విషయంపై మాజీ సర్పంచ్ పిట్ల నర్సింహ, ప్రస్తుత సర్పంచ్ కావలి గణేష్‌ల మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వివాదం జరిగింది. బౌరంపేట సింగిల్ విండో చైర్మన్ రవీందర్ యాదవ్, ఇంచార్జి గ్రామ కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

బౌరంపేటలో..

గ్రామ పంచాయతి కార్యాలయంలో సర్పంచ్ కొమ్ము మంగమ్మ అధ్యక్షతన గ్రామసభ జరిగింది. గ్రామంలో సీసీ రోడ్ల ఏర్పాటు, వెంచర్లల్లో పార్కు స్థలాల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు, ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతల నిర్మాణం, ప్రభుత్వ పాఠశాలల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, మల్టీ పర్పస్ భవన నిర్మాణంతో పాటు పలు సమస్యలపై తీర్మానించారు.కార్యదర్శిపర్వతాలు, గ్రామస్తులు ఉన్నారు.

దుప్పట్ల పంపిణీ..


దుప్పట్లు అందజేస్తున్న శ్రీనివాస్

సూరారం: రంగు రాజమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో నగరంలోని పలు ప్రధాన కూడళ్ల వద్ద యాచకులకు దుప్పట్లు అందజేశారు. సోమవారం రాత్రి బల్కంపేట, అమీర్‌పేట్, ఖైరతాబాద్, నాంపల్లి, కోఠి, ఆబిడ్స్, ఎర్రగడ్డ తదితర ప్రాంతాల్లో సుమారు 30 మంది యాచకులు రోడ్ల పక్కన పడుకున్న వారిని గుర్తించి సంస్థ అధ్యక్షుడు ఆర్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో షానూర్, విక్రమ్, రాజు ఉన్నారు.

108 వాహనంలోనే ప్రసవం


బాబుకు జన్మనిచ్చిన లీలాప ర్వన్

జీడిమెట్ల: పురుటి నొప్పులతో బాధపడుతున్న ఓ మహిళను ఆస్పత్రికి తరలించే లోపే 108 వాహనంలో ప్రసవించింది. గండిమైసమ్మ దుండిగల్ మండ లం దుండిగల్ తాండా–2 చెందిన అమిత్ భార్య లీలా పర్వన్ సోమ వారం రాత్రి 11 గంటలకు పురుటి నొప్పులు వచ్చాయి. దీంతో కుటుంబ సభ్యులు జీడిమెట్ల 108కు ఫోన్ చేశారు. మహిళను గుమ్మడిదల ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో అన్నారం వద్ద పండంటి బాబుకు జన్మనిచ్చింది.108 సిబ్బంది తల్లి బిడ్డలను గుమ్మడిదల ఆస్పత్రిలో చేర్చారు. ఇరువురు క్షేమంగా ఉన్నట్లు సిబ్బంది తెలిపారు.

పేదలకు సేవ చేయండి

సుభాష్‌నగర్: ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలు పేదలకు సేవలు అందించాలని ఎంపీ మల్లారెడ్డి అన్నారు. సూరారంలోని మల్లారెడ్డి–నారాయణ ఆస్పత్రిలో అధునాతన జీఈ కంపెనీకి చెందిన ఐజీ 320 క్యాథ్‌ల్యాబ్ పరికరాన్ని మంగళవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. గుండెకు సంబంధించిన అన్ని పరీక్షలతో పాటు నడుము కింది భాగం, మూత్ర పిండాలు, మెదడుకు రక్తం సరఫరా చేసే నాళాలో అడ్డంకులను ఈ పరికరం ద్వారా గుర్తించవచ్చని వైద్యులు తెలిపారు.

నియామకం

చింతల్: టీజేఏసీ చింతల్ డివిజన్ కన్వీనర్‌గా సాయికుమార్ నియమితులయ్యారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ విద్యార్థి జేఏసీ కన్వీనర్ రాజేష్ నాయక్ జారీ చేసిన నియామక పత్రాన్ని కుత్బుల్లాపూర్ జేఏసీ కన్వీనర్ రవీందర్‌గుప్తకు అందజేశారు. రాబిన్, హితేష్, సురేష్ ఉన్నారు.

సాక్షి
హైదరాబాద్
బుధవారం | జనవరి | 3 | 2018

ఉప్పల్



మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

ఉప్పల్:	97053 48172	నాచారం:	97054 44097
ఏఎస్‌రావునగర్:	99511 36595	కుషాయిగూడ:	98482 67088
కాప్రా:	99487 88266	మల్లాపూర్:	90100 15503
బోడుప్పల్:	97053 47203	హబ్సిగూడ:	9849460939
రామంతాపూర్:	90102 00203	మేడిపల్లి:	90100 15963

చిరు వ్యాపారులను ప్రభుత్వమే ఆదుకోవాలి

ఎమ్మెల్యే ప్రభాకర్

ఉప్పల్: ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చయినా చిరు వ్యాపారులను ఆదుకుంటామని ఉప్పల్ శాసన సభ్యులు ప్రభాకర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వెండింగ్ జోన్స్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు స్పష్టంగా ఉన్నాయని ఆ మేరకు చిరు వ్యాపారులకు ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వమే తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. అనంతరం నేషనల్ హాకర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు ఇనాయాత్–అలి బాకరీ మాట్లాడుతూ..నాగోల్ నుంచి మియాపూర్ వరకు మెట్రో రైలు ఫుట్‌పాత్‌ల నిర్మాణంతో దాదాపుగా 8000 చిరువ్యాపారుల కుటుంబాలు వీధిన పడనున్నాయని ఆవేద వ్యక్తం చేశారు. వీరికి ప్రత్యామ్నాయ మార్గాలు ప్రభుత్వమే చూపించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతకుముందు చిరు వ్యాపారులు నూతన సంవత్సర సందర్భంగా ఏర్పాటుచేసిన కేక్‌ను ఎమ్మెల్యే ప్ర భాకర్ కట్ చేశారు. కార్యక్రమంలో ఉప్పల్ కార్పొరేటర్ మేకల అనలారెడ్డి, ఉప్పల్ డీసీ యాదగిరా వు, ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు రెహనా, కార్యదర్శి నస్రీన్, సిటీ అధ్యక్షుడు అక్రమ్, ప్రకాష్, పద్మ, శివారెడ్డి, రాజు, చందూ, విజయ్‌కుమార్, సోమయ్య పాల్గొన్నారు.



కేకు కట్ చేస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్

సమాజ సేవలో స్వచ్ఛంద సంస్థలు



మధురా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో..



కమలాకర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో..



అనాథ శవాలకు దహన సంస్కారాలు నిర్వహిస్తున్న దృశ్యం

రామంతాపూర్: సమాజంలోని పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు విద్యా, వైద్యం, ఉపాధి తదితర రంగాల్లో సహాయపడుతూ నిస్వార్థంగా కొన్ని స్వచ్ఛంద సంస్థలు పనిచేస్తున్నాయి. అందులో రామంతాపూర్, హబ్సిగూడ తదితర ప్రాంతాల్లో పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు ఉన్నాయి. ఈ సంస్థలు తమ సొంత నిధులతోనే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి.

2007 నుంచి మధురా చారిటబ్ ట్రస్టు సేవలు..

మధురా చారిటబుల్ ట్రస్ట్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో తన మాతృమూర్తి పేరిట 2007లో మధురా చారిటబుల్ ట్రస్ట్‌ను హబ్సిగూడలో ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఉప్పల్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లోని నిరుపేదలు, బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రజలకు ఉచిత కంటి ఆపరేషన్లు, మందులు, కళ్ల జోళ్లతో పాటు అన్ని రకాల వ్యాధులకు కార్పొరేట్ ఆస్పత్రుల సహకారంతో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. వికలాంగులకు, వృద్ధులకు, అనాథలకు ఆర్థిక చేయూతనందించడం, పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలతో పాటు పదవ తరగతిలో ప్రతిభ చూపిన వారికి స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నారు. క్రీడాకారులకు ప్రోత్సహించడంతో పాటు పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు స్టడీ మేటీరియల్ అందజేయడం, మహిళలకు కుట్టు శిక్షణ, పేయింటింగ్, అల్లికలు తదతర కోర్సులలో ఉచితంగా శిక్షణ ఇచ్చి కుట్టు మిషన్లు అందజేయడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

మధురా చారిటబుల్ ట్రస్ట్ నుంచి సహాయం పొందాలనుకునే వారు ఫోన్ – 9951333682 లో సంప్రదించవచ్చు.

మహిళలకు స్వయం ఉపాధి..

1996లో తన భర్త పేరిట కమలాకర్ మేమోరియల్ ట్రస్ట్‌ను రామంతాపూర్ గోకులేనగర్‌కు చెందిన భారతిదేవి ప్రారంభించారు. సొంత డబ్బుతో ట్రస్ట్ పేరుతో ఎన్నో కార్యక్రమాలు చేపడుతూ సమాజ సేవ చేస్తున్నారు. మహిళలకు స్వయం ఉపాధి కలిప్ంచగల అంశాలలో శిక్షణ సంస్థలు ఏర్పాటుచేసి ఉపాధి కల్పిస్తున్నారు. నాగోల్ ప్రాంతంలోని మురికివాడలోని పిల్లలకు విద్యాదానం చేసే నిమిత్తం శ్రీ వికాస భారతి పాఠశాలను ప్రారంభించి 1 నుండి పదవ తరగతి వరకు ఉచితంగా విద్యతో పాటు యూనీఫాం, పుస్తకాలు ఉచితంగా అందిస్తున్నారు. అదేవిధంగా రామంతాపూర్ రామ్‌శంకర్‌నగర్‌లో 25 మంది వృద్ధులకు ఉచితంగా వసతి, భోజన సౌకర్యాలతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించి వృద్ధాశ్రమాన్ని నిర్వహిస్తున్నారు. సొంత డబ్బుతో ఇవన్నీ చేస్తున్న భారతి ప్రభుత్వం నుండి ఏ కాస్త సహాయం అందినా తన కార్యక్రమాలు విస్తృతం చేస్తానంటున్నారు.

సహాయంకావాల్సిన వారు–7675955208లో సంప్రదించవచ్చు.

రామంతాపూర్ సీనియర్ సిటీజన్ అసోసియేషన్..

రామంతాపూర్ గోకులేనగర్‌లో 2010లో స్థానికంగా ఉన్న సీనియర్ సిటిజన్లు అంతా కలిసి రామంతాపూర్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఏర్పాటుచేసుకున్నారు. ప్రస్తుతం ఈ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులైన దుబ్బుడు హన్మంత్‌రెడ్డి, కపిర్తేశ్వర్‌రావుల ఆధ్వర్యంలో కొనసాగుతుంది. ఈ సంస్థ తరపున వయో వృద్ధులకు జీహెచ్‌ఎంసీ నుంచి ఆసరా, గుర్తింపు కార్డులు అందజేస్తూ వృద్ధులకు సామాజిక పింఛన్లు ఇప్పిస్తూ ఉచిత వైద్య శిబిరాలతో పాటు ప్రతి ఏటా వయో వృద్ధులకు సన్మానం చేయడం వారికి ఆటల పోటీలు నిర్వహించడం వంటి కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇటీవల స్థానిక గుప్తా గార్డెన్ కాలనీలో జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో సీనియర్ సిటీజన్ భవన నిర్మాణ ఏర్పాటుకు ఈ అసోసియేషన్ ఎంతో కృషి చేసింది.

సహకారం కావాలనుకునే వృద్ధులు–9849772 921లో సంప్రదించాలన్నారు.

ప్రేరణ స్వచ్ఛంద సంస్థ..

రామంతాపూర్ గణేష్‌నగర్‌కు చెందిన గిరి విద్యుత్ శాఖలో డివిజనల్ ఇంజనీరుగా పనిచేస్తూ 2003లో పదవీ విరమణ పొందారు. పేదలకు సహాయం చేయాలనే కోరికతో 2010లో ప్రేరణ స్వచ్ఛంద సంస్థను స్థాపించారు. ఈ సంస్థ ద్వారా ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ, విద్యార్థులకు పుస్తకాలు, దుస్తుల పంపిణీ, సమరయోధులకు సత్కారాలు, కార్మిక, అంతర్జాతీయ మహిళా దినోత్సవాలలో పలువురిని సన్మానిస్తూ ఈ సంస్థ స్ఫూర్తి నింపుతుంది. సహకారాలు కావాలనుకునే వారు–86399684 69 లో సంప్రదించవచ్చు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి

కుషాయిగూడ: తెలంగాణ ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమన్య మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా సంఘం రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం హెచ్‌బీకాలనీలో మంత్రి మహేందర్‌రెడ్డి, గ్రేటర్ మేయర్ బొంతు రాంమోహన్, ఎమ్మెల్యే ప్రభాకర్, రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, కార్పొరేటర్ గొల్లూరి అంజయ్యలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సత్యారెడ్డి, ప్రధాన కార్యదర్శి రామేశ్వర్‌రెడ్డి, కోశాధికారి స్వామిదాస్ పాల్గొన్నారు.

బోడుప్పల్ మున్సిపాలిటీ సందర్శన

బోడుప్పల్: బోడుప్పల్ పురపాలక సంఘాన్ని మంగళవారం మెదక్ మున్సిపల్ బృందం ఎక్స్‌ప్లోజర్ విజిట్‌లో భాగంగా సందర్శించారు. మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, వాల్ ప్రాజెక్ట్‌లో భాగంగా గోడలపై వేసిన బొమ్మలు, చెత్త డంపింగ్ యార్డులోని తడి, పొడి చెత్త విభజించే ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ..స్వచ్ఛ సర్వేక్షణ్ 2018 పోటీల్లో బోడుప్పల్ మున్సిపాలిటీ పోటీకి సిద్ధంగా ఉందన్నారు. మున్సిపల్ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో బోడుప్పల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ బండ జనార్ధన్‌రెడ్డి, మేనేజర్ మోహినుద్దీన్, మెదక్ పురపాలక సంఘం బృందం సభ్యులు లావణ్య, సునీత, సాజీద్ సీహెచ్ శ్రీను, వెంకట్, కిరణ్ పాల్గొన్నారు.



పార్కును సందర్శించిన మెదక్ పురపాలక సంఘం బృందం

న్యూస్ బాక్స్

విద్యార్థులు శాస్త్రీయంగా వ్యవహరించాలి



మాట్లాడుతున్న రమేష్

ఏఎస్‌రావునగర్: విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా నిజజీవితంలో శాస్త్రీయంగా వ్యవహరించాలని ఆల్ ఇండియా పీపుల్ సైన్స్ నెట్‌వర్కు ప్రధాన కార్యదర్శి రమేష్ సూచించారు. మహేష్‌నగర్‌లోని ఓమోగా డిగ్రీ కళాశాలలో మంగళవారం పద్మ భూషన్ డాక్టర్ ఏఎస్‌రావు విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 'నిజ జీవితంలో వైజ్ఞానిక దృక్పథం' అనే అంశపై సదస్సు జరిగింది. కార్యక్రమంలో వేదిక అధ్యక్షుడు యాదగిరిరావు, ప్రధానకార్యదర్శి పీబీ. చారి, కళాశాల ప్రిన్సిపాల్ శేషాద్రి, సామాజిక కార్యకర్త ఎన్. బాబురావు తదితరులు పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణ



మేడిపల్లి: ఏవీ ఎన్‌ఫో ప్రైడ్ అపార్ట్‌మెంట్ డైరీని ఎండీ ఏవీ కన్‌స్ట్రక్షన్ వెంకటరెడ్డి చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మధ్యతరగతి ఉద్యోగస్తులకు, మధ్యతరగతి ప్రజలకు అపార్ట్‌మెంట్‌లో ధరలు అందుబాటులో ఉంటాయని, వివిధ అంశాలపై సూచించారు. కార్యక్రమంలో ఏవీ ఎన్‌ఫో ప్రైడ్ అపార్ట్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు అమర్, కార్యదర్శి సురేందర్‌రెడ్డి, కోశాధికారి సుదర్శన్‌రెడ్డి, మంచన్‌రెడ్డి పాల్గొన్నారు.

సెలవుపై వెళ్లిన కాప్రా డీసీ

ఏఎస్‌రావునగర్: కాప్రా డిప్యూటీ కమిషనర్ పంకజ మంగళవారం నుంచి నెల రోజుల పాటు సెలవులపై వెళ్లారు. ఉప్పల్ డీసీ యాదగిరిరావు మంగళవారం కాప్రా ఇన్‌చార్జి డీసీగా బాధ్యతలు చేపట్టారు.

నూతన సంవత్సర వేడుకలు



వేడుకల్లో ఇంజనీరు గిరి తదితరులు

ఉప్పల్: ప్రేరణ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉప్పల్ ఆర్టీఏ కార్యాలయం ఎదుట చిరు వ్యాపారులతో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రేరణ సంస్థ అధ్యక్షుడు ఇంజనీరు గిరి, సభ్యులు రఘురామ్‌రెడ్డి, రాజేందర్, శివారెడ్డి, రాణి, రాజు, శ్రీశైలం పాల్గొన్నారు.

ఉప్పల్ వార్డు కార్యాలయంలో..

ఉప్పల్ వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ మేకల అనలా హన్మంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ హాజరై కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మేకల హన్మంత్‌రెడ్డి, విక్రమ్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

బీజేవైఎం ప్రధాన కార్యదర్శిగా రాహుల్



నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం

మల్లాపూర్: డివిజన్ భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) ప్రధాన కార్యదర్శిగా రాహుల్ నియమితులైయారు. ఈ మేరకు మంగళవారం బీజేవైఎం అధ్యక్షుడు సోమ శేఖర్‌గౌడ్, డివిజన్ బీజేపీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డిలు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ..మల్లాపూర్‌లో బీజేవైఎం బలోపేతానికి తనవంతుగా కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి నల్లా రాంచందర్, తునికి గణేష్, దొడ్డి యాదగిరి, ఎస్‌వీ.కిట్టు, నిర్మల, నాని, రవి పాల్గొన్నారు.

ఆత్మీయ సత్కారం



జోనల్ కమిషనర్‌ను సన్మానిస్తున్న కార్పొరేటర్ శాంతి

మల్లాపూర్: నాచారం డివిజన్ అభివృద్ధికి అన్ని విధాలుగా ఈస్ట్ జోనల్ కమిషనర్ జీవీ. గంగాధర్‌రెడ్డి సహకరించారని కార్పొరేటర్ శాంతి సాయిజెన్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయనను ఘనంగా సన్మానించారు. డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ లోతట్టు ప్రాంతానికి రూ.2 కోట్ల 54 లక్షల నిధులు మంజూరు చేసినందుకు కమిషనర్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రేటర్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాయిజెన్ శేఖర్ తదితరులు ఉన్నారు.

పరామర్శ



ఏఎస్‌రావునగర్: బార్‌లో దాడికి గురైన బీజేఆర్ కాలనీకి చెందిన చిన్నారావును మంగళవారం పలువురు నేతలు పరామర్శించారు. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్పొరేటర్ పావనిరెడ్డి, టీఆర్ఎస్ ఉప్పల్ ఇన్‌చార్జి భేతి సుభాష్‌రెడ్డి, పీసీసీ కార్యదర్శి బండారి లక్ష్మారెడ్డి బాధితుడు చిన్నారావు ఇంటికి వెళ్లి పరామర్శించారు.

అన్ని వర్గాల అభివృద్ధే ధ్యేయం



మోడల్ మార్కెట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి, గ్రేటర్ మేయర్

కుషాయిగూడ: మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్‌లో మంత్రి మహేందర్‌రెడ్డి గ్రేటర్ మేయర్ బొంతు రామ్మోహన్, ఎమ్మెల్యే ప్రభాకర్, ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, కార్పొరేటర్ గొల్లూరి అంజయ్యతో కలిసి పలు అభివృద్ధి పనులను మంగళవారం ప్రారంభించారు. రూ. 50 లక్షలతో నిర్మించిన మోడల్ మార్కెట్‌తో పాటుగా రూ.10 లక్షలతో నిర్మించిన ధర్మకోల్ భవనాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా సంక్షేమ కార్యక్రమాలను రూపొందిస్తూ అమలు చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. గ్రేటర్ మేయర్ మాట్లాడుతూ..హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరం చేసే దిశగా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భేతి సుభాష్‌రెడ్డి, ఇంజనీరింగ్ డీఈ కోటేశ్వరరావు, ఏఈ తిరుమలయ్య, ప్రవీణ్, శ్రావణ్‌కుమార్‌గౌడ్, బోదాస్ రవి, రాంప్రదీప్, రమేశ్, అంజయ్య, బ్రహ్మచారి, కృష్ణవేణి, సూర్యప్రకాశ్, రాజు , సురేశ్ పాల్గొన్నారు.

చర్లపల్లి పారిశ్రామికవాడలో అగ్నిప్రమాదం



మంటలు అదుపు చేస్తున్న ఫైర్ సిబ్బంది

కుషాయిగూడ: చర్లపల్లి పారిశ్రామికవాడలోని ఓ మూతపడిన కెమికల్ ఫ్యాక్టరీలో మంగళవారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. కొంత కాలంగా మూతపడిన పరిశ్రమను స్క్రాప్‌కు అప్పగించారు. ఫ్యాక్టరీలోని సిలిండర్లను తరలించే క్రమంలో వెల్డింగ్ చేస్తుండగా అందులోని కెమికల్ అంటుకొని ఒక్కసారిగా దట్టమైన పొగలు వ్యాపించాయి. గమనించిన స్థానికులు ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు. దీంతో ఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఈ ఘటనలో సుమారు రూ.25 వేల వరకు నష్టం జరిగి ఉంటుందని ఫైర్ ఆఫీసర్ శేఖర్‌రెడ్డి తెలిపారు.

ఇంగ్లిష్ క్లబ్‌తో అద్భుత విజయాలు



విజేతలకు ప్రశంస పత్రాలు అందజేస్తున్న దృశ్యం



విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేసిన దృశ్యం

ఏఎస్‌రావునగర్: ఈసీఐఎల్ టీఎస్ఐఐసీ కాలనీలోని రవీంద్రభారతి పాఠశాలలో నిర్వహిస్తున్న ఇంగ్లిష్ క్లబ్ విజేతలకు మంగళవారం తల్లిదండ్రుల చేతుల మీదిగా ప్రశంస పత్రాలు అందజేశారు. ఇంగ్లిషు భాషపై పట్టు సాధించేందుకు పాఠశాలలో ఇంగ్లిష్ క్లబ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ గీతాపద్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.., ఇంగ్లిష్ భాషలో విద్యార్థులు అద్భుత విజయాలు సాధిస్తున్నారని అన్నారు.

రవీంద్రభారతి పాఠశాలలో ఇంగ్లిష్‌క్లబ్

మేడిపల్లి: బుద్ధానగర్‌లోని రవీంద్రభారతి పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో ఇంగ్లిష్ క్లబ్ జరిగింది. నెల రోజులుగా పాఠశాల చిన్నారులు వివిధ అంశాలపై ఆంగ్లంలో అద్భుతంగా ఉపన్యసించారు. వారిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు వారి తల్లిదండ్రుల చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు నాగపద్మ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



మల్లాపూర్: డివిజన్ పరిధిలోని బాబానగర్ కాలనీలో సీసీ రోడ్డు పనులను మంగళవారం జిల్లా మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మేయర్ బొంతు రామ్మోహన్, ఎమ్మెల్యే ప్రభాకర్, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్‌చార్జి భేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి, గొల్లూరి అంజయ్య, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



సీఎంను కలిసిన మారుతీరావు

మల్లాపూర్: కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర సమితి కార్మిక విభాగం రాష్ట్ర కార్యదర్శి బురుగు మారుతీరావు సీఎంను కోరారు. మంగళవారం ఆయన సీఎం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు, నారాయణ, భారతి, శారద పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

మల్లాపూర్: ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మల్లాపూర్ న్యూభవానీనగర్‌లో నివసించే కొలను వెంకట్‌రెడ్డి (35) శోభ భార్యభర్తలు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. వెంకట్‌రెడ్డి ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. వారం రోజులుగా విధులకు వెళ్లడం లేదు. దానికి తోడు ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్నాయి. ఈ క్రమంలో భువనగిరి ఆర్టీఏ కార్యాలయానికి వెళ్లి తన లైసెన్సును రిన్యూవల్ చేసుకోవాలనుకున్నాడు. పిల్లలు స్కూల్‌లకు, భార్య విధులకు వెళ్లగా ఇంట్లో ఫ్యాన్‌కు లూంగీతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు నాచారం పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని గాంధీకి తరలించారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు



పోలీసులకు పట్టుబడ్డ పేకాటరాయుళ్లు

కుషాయిగూడ: గుట్టు చప్పుడు కాకుండా పేకాడుతున్న ఐదుగురిని అరెస్టు చేసిన సంఘటన కుషాయిగూడలో మంగళవారం చోటు చేసుకుంది. ఈసీఐఎల్ గ్రౌండ్‌లోని ఓ గదిలో పేకాటాడుతున్నారన్న సమాచారం అందుకున్న మల్కాజిగిరి ఎస్‌ఓటీ పోలీసులు ఆకస్మిక దాడులు జరిగి ఐదుగురిని అరెస్టు చేసి కుషాయిగూడ పోలీసులకు అప్పగించారు. వారి వద్ద నుంచి 5 సెల్‌ఫోన్లు, రూ. 8,640 నగదు స్వాధీనం చేసుకున్నారు.



Complete Community

ఉప్పల్

హైదరాబాద్ | బుధవారం | జనవరి | 3 | 2018

ఘనంగా అయ్యప్ప పడిపూజ



చెంగిచర్ల బృందావన్ కాలనీలోని శేఖర్‌గుప్త సన్నిదానంలో మంగళవారం అయ్యప్ప పడిపూజ నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. (బోడుప్పల్ మున్సిపల్ వాట్సప్ గ్రూప్)



చర్లపల్లి శ్రీనివాస్ గురుస్వామి సన్నిధానంలో మంగళవారం అయ్యప్ప మహా పడిపూజ నిర్వహించారు. రుద్రగోని రాంచందర్‌గౌడ్, యాదయ్యగౌడ్, వెంకట్, మల్లేశ్, నందు, శివతేజ, మల్లికార్జున్ హాజరయ్యారు.

– రుద్రగోని నర్సింగ్‌గౌడ్

(చర్లపల్లి డివిజన్ వాట్సప్ గ్రూప్)

బుచ్చిరెడ్డి స్వామి ఇంట్లో పడిపూజ



చర్లపల్లి డివిజన్ రెడ్డికాలనీకి చెందిన బుచ్చిరెడ్డి ఇంట్లో అయ్యప్ప పడిపూజను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ హాజరయ్యారు.

(మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ గ్రూప్)



మాజీ కార్పొరేటర్ నెమలి సురేష్ నివాసంలో మంగళవారం అయ్యప్ప పడి పూజ నిర్వహించారు. అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. అనంతరం స్వాములను సన్మానించారు. నెమలి శ్రావణ్, అనిల్, చింటూ పాల్గొన్నారు. (మల్లాపూర్ వాట్సప్ గ్రూప్)

ప్రత్యేక ప్రార్థనలు



పీర్జాదిగూడ మున్సిపల్ పరిధిలోని మారుతీనగర్ కాలనీలోని జీసస్ ప్రేయర్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కేక్ కట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పప్పుల అంజిరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు కుర్ర శివకుమార్ గౌడ్, శ్రీవెంకటసాయినగర్ కాలనీ అధ్యక్షుడు కొప్పుల ప్రభాకర్‌రావు, చర్చి నిర్వాహకులు బ్రదర్ ఎలియా పాల్గొన్నారు. (బోడుప్పల్ మున్సిపల్ వాట్సప్ గ్రూప్)

స్వామి వివేకానంద జయంతికి పోటీలు

స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని కమలాకర లలిత కళాభారతి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఈ నెల 10న గోకులేనగర్‌లోని బాల భారతి పాఠశాలలో వివేకానంద స్వామి జీవితం, సందేశంపై వ్యాసరచన పోటీలు, క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు ఫోన్: **7675955208**లో సంప్రదించవచ్చు.

(కాచిగూడ వాట్సప్ గ్రూప్)

వారం రోజులుగా తాగునీరు వృథా



ఉప్పల్ డివిజన్ పరిధిలోని విజయపురి కాలనీలో రామస్వామి ఫంక్షన్ హాల్ సమీపంలో వారం రోజులుగా పైప్‌లైన్ పగలి తాగునీరు వృథా అవుతోంది. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా జలమండలి అధికారులు స్పందించాలి.

– రాజిరెడ్డి, ఉప్పల్ (ఉప్పల్ వాట్సప్ గ్రూప్)

స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన



బోడుప్పల్ మున్సిపల్ పరిధిలోని ఈస్ట్ హనుమాన్ నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన స్వచ్ఛ సర్వేక్షణ్ అవగాహన కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి హాజరయ్యారు. టీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పులకండ్ల జంగారెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బండ జనార్దన్‌రెడ్డి, వాటర్ వర్క్స్ ఏఈ రాయుడు, మాజీ సంచాలకులు మసన చెన్నప్ప, సీనియర్ సిటిజన్ అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి యాదయ్య, వంశీకృష్ణ పాల్గొన్నారు.

(బోడుప్పల్ మున్సిపల్ వాట్సప్ గ్రూప్)

కంచి కామాక్షి ఆలయంలో..



మల్లాపూర్ భవానీనగర్‌కు చెందిన స్నేహితులు వెంకట్, బాబురావు మంగళవారం కంచి కామాక్షి ఆలయాన్ని సందర్శించారు. (మల్లాపూర్ వాట్సాప్ గ్రూప్)

క్యాలెండర్ ఆవిష్కరణ



మల్లాపూర్ జనప్రియ టౌన్‌షిప్‌లో గణేష్ టెంట్‌హౌస్ నూతన సంవత్సర 2018 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో లంబూ శ్రీనివాస్‌గౌడ్, టౌన్‌షిప్ అధ్యక్షులు ప్రసాద్, గణేష్, శశి, చాంద్‌పాషా, దయాకర్, శ్రీను, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

(మల్లాపూర్ వాట్సప్ గ్రూప్)

శుభాకాంక్షలు



హెచ్‌బీకాలనీకి చెందిన తెలంగాణ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకన్నగౌడ్ శాసనమండలి స్పీకర్ స్వామిగౌడ్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. – వెంకన్నగౌడ్, హెచ్‌బీకాలనీ

(మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ గ్రూప్)

సన్మానం



గచ్చిబౌలిలో జరుగుతున్న 65వ జాతీయ కబడ్డీ చాంపియన్‌షిప్ పోటీల సందర్భంగా హెచ్‌బీకాలనీకి చెందిన అంతర్జాతీయ కబడ్డీ క్రీడాకారుడు శ్రావణ్ కుమార్‌గౌడ్‌ను స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి సత్కరించారు.

– శ్రావణ్‌కుమార్‌గౌడ్, హెచ్‌బీకాలనీ

(మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ గ్రూప్)

బీచ్ వాలీబాల్‌కు పుష్పలత



తమిళనాడు నాగపట్నంలో జరిగే జాతీయ బీచ్ వాలీబాల్ పోటీలకు తెలంగాణ రాష్ట్రం తరపున ఎంపికైన కుషాయిగూడ ఉన్నత పాఠశాల విద్యార్థిని బి.పుష్పలతను పాఠశాల సిబ్బంది అభినందించారు. మంగళవారం పోటీలకు బయలుదేరిన ఆమెకు పాఠశాలలో వీడ్కోలు పలికి ఆల్ ద బెస్ట్ తెలిపారు. ప్రధాన ఆచార్య రాంరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ రమేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

(మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ గ్రూప్)

మేయర్‌తో టీ పార్టీ



మల్లాపూర్‌లో అభివృద్ధి పనులు ప్రారంభించి తిరిగి వెళ్తూ సూర్యానగర్‌లోని టీఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి గూడూరు శైలేష్‌రెడ్డి కార్యాలయంలో నగర మేయర్ బొంతు రామ్మోహన్ టీని తాగారు. ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, గొల్లూరి అంజయ్య, నియోజకవర్గ ఇన్‌చార్జి బేతి సుభాష్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, కాసం మహిపాల్‌రెడ్డి, శ్రావణ్‌గౌడ్, రాపోలు సతీష్ ఉన్నారు. – గూడూరు శైలేష్‌రెడ్డి (మల్లాపూర్ వాట్సప్ గ్రూప్)